RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 11.04.2026 | సంపుటి :12 సంచిక : 262 | పేజీలు :12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698






## ఇంటర్ ఫలితాలు రేపే..

- ప్రకటించిన ఇంటర్ బోర్డు అధికారులు
- ఫలితాలపై వీడిన ఉత్కంఠ

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న ఇంటర్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ప్రథమ, ద్వితీయ ఇంటర్ ఫలితాలను ఎల్లుండి (ఏప్రిల్ 12న) విడుదల చేయాలని ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. జవాబుపత్రాల మూల్యాంకన ప్రక్రియ ముగియడంతో ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు ఇంటర్ ఫలితాలను ప్రకటించనున్నట్లు సమాచారం. మిగతా 2లో..



## సమ్మక్క-సారలమ్మ వర్సిటీ, ఐఐటీ హైదరాబాద్ మధ్య ఒప్పందం

- ఈ ఏడాది ప్రధాని గిరిజన వర్సిటీ నిర్మాణానికి భూమిపూజ :కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): సమ్మక్క-సారలమ్మ గిరిజన వర్సిటీ- ఐఐటీ హైదరాబాద్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర గిరిజన వర్సిటీని తొలుత మహబూబ్‌నగర్‌లో పెట్టాలనుకున్నా మని, కానీ, కేంద్రం ములుగులోనే గిరిజన వర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు."ఈ ఏడాది ప్రధాని మోదీ గిరిజన వర్సిటీ నిర్మాణానికి భూమిపూజ చేస్తారు. రెండు మిగతా 2లో..

## మహిళా బిల్లు అమలు నియోజకవర్గాల పునర్విభజనపై కుట్ర



### విపక్షాలు ప్రజల్లోకి వెళ్లి పోరాడాలని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపు

- ఎన్నికల వేళ ప్రధాని మోదీ గిమ్మిక్కులు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్
- తెలంగాణలో డీ లిమిటేషన్‌పై నివేదిక సమర్పించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ(జనంసాక్షి):మహిళా రిజర్వేషన్ల అమలు విషయంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం తీవ్రంగా ఖండించారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేసేందుకు మోదీ సర్కాం ప్రతిపాదించిన నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. అంశంపై విపక్ష పార్టీలన్నింటితో కలిసి ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందిస్తామని, అందరం కలిసి ఐక్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.కేవలం రాజకీయ ప్రయోజనం కోసమే మోదీ ప్రభుత్వం ఏప్రిల్ 16 నుంచి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తోందని ఖర్గే ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును అత్యంత వేగంగా ఆమోదించేందుకు మోదీ సర్కార్ ఆసక్తి చూపుతోందని, ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు. దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు, ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలు దేశ ఎన్నికల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూసే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం 'ఇందిరా భవన్'లో మిగతా 2లో..

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

- 2.1% డీఏ పెంపు
- ప్రకటించిన మంత్రి పొన్నం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ క్యాలెండర్ సంవత్సరం (2026) నుంచి 2.1% డీఏను పెంచుతున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఇంతకు ముందు 50.7% డీఏ ఉండగా.. మిగతా 2లో..



## డీజీపీ ముందు లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు

- ఆయుధాలు అప్పగించిన సభ్యులు
- వారిలో అగ్రనేత బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు
- తెలంగాణలో మిగిలింది ఇక 5 మందే..
- జనజీవన స్రవంతిలోకి రావాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు.అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య మిగతా 2లో..

## మహిళల కోసం బిల్లు తీసుకొచ్చిందే కాంగ్రెస్

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పూర్తి మద్దతు
- స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ అనాడే అమలు చేశారు.
- ఈ బిల్లును సోనియా గతంలోనే పార్లమెంట్‌లో పెట్టారు
- ఉత్తర-దక్షిణాది మధ్య అంతరాన్ని పెంచేందుకు భాజపా కుట్ర
- దీనిని డీలిమిటేషన్‌తో ఎందుకు లింక్ పెడుతున్నారు?
- మీడియాతో ఇష్టాగోష్టిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



వార్త 2 లో

### నేడు ఇస్లామాబాద్ వేదికగా అమెరికా -ఇరాన్

## శాంతి చర్చలు




- నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటన
- భారీగా బందోబస్తు ఏర్పాటు
- మాతో ఆడుకోవాలని చూస్తే ఊరుకునేది లేదు
- ఇరాన్‌కు అమెరికా హెచ్చరిక

ఇస్లామాబాద్(జనంసాక్షి):అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించినా.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మాత్రం తొలగిపోలేదు. సీజ్‌ఫైర్ వేళ.. శాంతి చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఏప్రిల్ 11న శనివారం రాజధాని ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హై అలర్ట్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ భవనాలు, కీలక రహదారి మార్గాల వద్ద భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. రాజధానిలోని రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతోంది. అక్కడ పరిమిత సంఖ్యలోనే జనసంచారం కనిపిస్తోంది. ఇస్లామాబాద్‌లో దేశ పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హోటళ్లు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలున్న ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా పిలుస్తారు. ఈ చర్చల నేపథ్యంలో గురువారం, శుక్రవారం ఇస్లామాబాద్‌లో సెలవు ప్రకటించారు. దుకాణాలు మూతపడ్డాయి.తమ మధ్యవర్తిత్వంతోనే రెండు వారాల పాటు కాల్పుల విరమణ జరిగిందని చెప్పిన పాకిస్థాన్ ఇప్పుడు ఇరుదేశాల మధ్య శాంతిచర్చలకు ఆతిథ్యం ఇస్తోంది. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ నేతృత్వంలోని బృందం అమెరికా తరఫున చర్చల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇక ఇరాన్ వైపు నుంచి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ బయల్దేరారంటూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ వార్తలను మిగతా 9లో..

## ట్రంప్ చెప్పినా.. తగ్గేదేలే..

- లెబనాన్‌పై కొనసాగుతున్న ఇజ్రాయెల్ దాడులు
- బీరూట్‌పై దాడుల్లో పౌరుల మృతిపై భారత్ ఆందోళన
- దేశ ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం
- గల్ఫ్ దేశాలతో చర్చలకు కేంద్రమంత్రులు
- విదేశాంగ శృఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడి
- రోజుకు 13 లక్షల బ్యారెళ్ల చమురు ఉత్పత్తికి కోత: సౌదీ అరేబియా



9లో..

## ప్రజాప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

### వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం(జనంసాక్షి):ప్రతిపక్షానికి చెందిన కొంత మంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వంని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూభారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మీతో కలిసి పనిచేయుమని దేవుడే పంపిండు..

- ఎర్రవెల్లిలో కేసీఆర్‌తో జీవన్ రెడ్డి భేటి
- 20న జగిత్యాలలో భారీ బహిరంగ సభ
- కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్న జీవన్



సిద్ధపేట బ్యూరో (జనంసాక్షి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీ తో కలిసి పని చేయమని' అం టూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో మిగతా 2లో..

## బెంగాల్ అధికారమిస్తే నిరుద్యోగులకు రూ. 3 వేలు

- ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు
- మహిళలకు రూ.3వేలు, ఆరు నెలల్లో యూసీసీ అమలు
- బెంగాల్‌లో భాజపా మ్యానిఫెస్టో



కోల్‌కతా(జనంసాక్షి):పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా తన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. 'సంకల్ప్ పత్ర' పేరుతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం దీన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై అమిత్‌షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ ప్రభుత్వ 15 ఏళ్ల పాలన పశ్చిమబెంగాల్‌కు ఒక పీడకల అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం భయంతో జీవిస్తున్నారని.. వారు మార్పు కోరుకుంటున్నారని అమిత్‌షా అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక బెంగాల్‌లోని అన్నివర్గాలను నిరాశ నుంచి బయటపడేస్తామన్నారు. పంట నష్టాల కారణంగా సతమతమవుతున్న రైతులు, నిరుద్యోగ యువత, భయంతో జీవిస్తున్న మహిళలకు కొత్త దారి చూపిస్తామన్నారు. కాగా.. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

**మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు..**

గోవుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు. బెంగాల్‌లో చొరబాటుదారులపై జీరో టోలరెన్స్.ఆరు నెలల్లో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలు.ఉద్యోగులకు 7వ వేతన సంఘం అమలు.ఐదేళ్లలో కోటి కొత్త ఉద్యోగాలు.స్వయంఉపాధి అవకాశాలు.నిరుద్యోగ యువతకు నెలకు మిగతా 2లో..

### కాలిన నోట్ల కట్టల వ్యవహారం

### పదవికి జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా

### హెచ్ఐవీ రక్తం ఎక్కించిన ఘటన

### అవమానం భరించలేక యువతి ఆత్మహత్య

### రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

హరివంశ్ నారాయణ సింగ్ కు మరో ఛాన్స్

రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేసిన కేంద్రం

### వ్యాజ్యాలు వేయడం మాని మీ వృత్తిపై శ్రద్ధ పెట్టండి

న్యాయవాదిపై సుప్రీంకోర్టు అసహనం

వివరాలు 2వ పేజీలో..



## యమునా నదిలో పడవ బోల్తా

ఘటనలో 10 మంది మృతి.. పలువురు గల్లంతు

కొనసాగుతున్న సహాయక చర్యలు • ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

లక్నో(జనంసాక్షి):ఉత్తర్‌ప్రదేశ్‌లోని మథురలో పెను విషాదం చోటుచేసుకుంది. బృందావన్‌లోని యమునా నదిలో పడవ బోల్తా పడి పదుల సంఖ్యలో పర్యాటకులు గల్లంతయ్యారు. రంగంలోకి దిగిన పోలీసులు స్థానికుల సహాయంతో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు ఆరు మృతదేహాలను వెలికి తీయగా.. 17 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చి ఆస్పత్రికి తరలించినట్లు జిల్లా మెజిస్ట్రేట్ మిగతా 2లో..

# డీజీపీ ముందు లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు

స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు.గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందివారు కాగా.. ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. 'లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద రూ.1.93 కోట్లు అందజేస్తున్నాం. సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్యకార్డులు అందజేస్తాం. తెలంగాణకు చెందిన వాళ్లు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరున్నారు. స్టేట్ కమిటీలో తెలంగాణ వాళ్లు 24 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరే ఉన్నారు. వాళ్లు కూడా లొంగిపోవాలని పిలుపునిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు.



# మహిళబిల్లు అమలు, నియోజకవర్గాల పునర్విభజనపై కుట్ర

మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహు ల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ విధంగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ముందు కాంగ్రెస్ సీడబ్ల్యూసీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**అంత హడావుడి ఎందుకు?**

మోదీ సర్కార్ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతోంది. అందులో 2029 పార్లమెం ట్ ఎన్నికలకు ముందే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడంతోపాటు, లోకసభ స్థానాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 543 నుంచి 816కు పెంచి, అందులో 273 స్థానాలను మహిళలకు కేటాయించేలా బిల్లులు పెట్టనున్నారు. కాగా, 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేసేందుకు, లోక్?సభ స్థానాలకు పెంచేందుకు సంబంధించిన ముసాయిదా బిల్లులకు కేంద్ర మంత్రివర్గం బుధవారమే ఆమోదం తెలిపినట్లు



సమాచారం. అయితే ఇదంతా ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుత తమిళనాడు, బంగాల్? అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయంగా లబ్ది పొందడం కోసమే చేస్తున్నారని కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ విమర్శిస్తున్నాయి.

**ప్రమాదకర పరిణామాలకు దారితీయెచ్చు!**

కాగా, ప్రభుత్వం హడావుడిగా చేపడుతున్న డీలిమిటేషన్ ప్రక్రియ ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుందని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ఇన్?ఛార్జ్? జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ హెచ్చరించారు. ప్రస్తుతమున్న నియోజకవర్గాల సంఖ్య విషయంలో తాము ఎలాంటి అస్థిరత కలగకూడదని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన విషయంలో రాజ్యాంగాన్ని సవరించడానికి ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కాంగ్రెస్ కేంద్రాన్ని హెచ్చరించింది. ఇది చాలా సున్నితమైన అంశమని, ఈ ప్రక్రియ వల్ల తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది.వీటితోపాటు పశ్చిమాసియా ఉద్రిక్తతలు గురించి, అమెరికా, ఇజ్రాయెల్?, ఇరాన్? మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం గురించి కూడా సీడబ్ల్యూసీలో కాంగ్రెస్ సమీక్షించింది. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడింది. కాల్పుల విరమణ విషయంలో పాకిస్థాన్ కీలక పాత్ర పోషించిందని, తద్వారా విదేశాంగ విధానంలో మన దేశం వెనుకబడేలా మోదీ సర్కార్ చేసిందని దుయ్యబట్టింది. కాల్పుల విరమణ చర్చల విషయంలో ప్రధాని మోదీ ఎక్కడా ఎందుకు కనిపించలేదని ప్రశ్నించింది.

# మహిళల కోసం బిల్లు తీసుకొచ్చిందే కాంగ్రెస్

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పూర్తి మద్దతు
- స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ అనాడే అమలు చేశారు.
- ఈ బిల్లును సోనియాగాంధీ గతంలోనే పార్లమెంట్‌లో పెట్టారు
- ఉత్తర-దక్షిణాది మధ్య అంతరం పెంచేందుకు కుట్ర
- దీనిని డీలిమిటేషన్‌తో ఎందుకు లింక్ పెడుతున్నారు?
- మీడియాతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి

న్యూఢిల్లీ(జనంసాక్షి):మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల కోసం బిల్లు తీసుకొచ్చిందే కాంగ్రెస్ అని ఆయన అన్నారు. సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొనేందుకు దిల్లీ వెళ్లిన రేవంత్‌రెడ్డి.. భేటీ అనంతరం ఇష్టాగోష్టిగా మీడియాతో మాట్లాడారు. " స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ అమలు చేశారు. మహిళా బిల్లును సోనియాగాంధీ గతంలోనే పార్లమెంట్‌లో పెట్టారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ కూడా అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ఎందుకు లింక్ పెడుతున్నారు? ప్రస్తుతమున్న 543లో కూడా మహిళా రిజర్వేషన్ అమలు చేయొచ్చు. ప్రస్తుత సీట్లతోనే మహిళా రిజర్వేషన్ అమలు చేస్తే ఎవరూ అడ్డుపడరు.ఉత్తర-దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరాన్ని పెంచాలని భాజపా చూస్తోంది. ఆర్థిక అంతరాలతో ఇప్పుడు రాజకీయ అంతరాలు తీసుకొస్తున్నారు. ప్రస్తుతం ఉత్తర, దక్షిణాది మధ్య నియోజకవర్గాల్లో అంతరం ఉంది. కొత్త అంతరం ప్రస్తుతం మోతాదులోనే ఉంటే ఎవరికీ అభ్యంతరం ఉండదు. ఎన్డీయే చెబుతున్న లెక్కలు ఉత్తర-దక్షిణాది మధ్య పెద్ద అంతరం పెంచనున్నాయి. ఐదు రాష్ట్రాలతోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నది భాజపా ఆలోచన" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# కాలిన నోట్ల కట్ట ల వ్యవహారం

న్యూఢిల్లీ(జనంసాక్షి):అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఢిల్లీలోనితన నివాసంలో కాలిన నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆయనను తొలగించేందుకు అభిశంసన ప్రక్రియకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. గతేడాది మార్చి 14న ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న సమయంలో జస్టిస్ వర్మ నివాసంలో భారీగా నోట్ల కట్టలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీని ఫలితంగా 2025 జులైలో లోక్‌సభలో 145 మంది, రాజ్యసభలో 63 మంది ఎంపీలు ఆయనపై అభిశంసన తీర్మానానికి నోటీసులు ఇచ్చారు. దీంతో లోక్‌సభ స్పీకర్ ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటును జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, ఆయన పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది.

# బెంగాల్ అధికారమిస్తే నిరుద్యోగులకు రూ. 3 వేలు

రూ.3వేలు.మహిళలకు ప్రతినెలా రూ.3వేలు ఆర్థిక సాయం. మహిళల కోసం ప్రత్యేక పోలీస్ బెటాలియన్లు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అందిస్తామన్నారు.

# రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

న్యూఢిల్లీ(జనంసాక్షి): బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభ నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్‌డిఎ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది. బహుశా ఏప్రిల్ 14న కొత్త ముఖ్యమంత్రిని ఎన్‌డిఎ ఎన్నుకునే అవకాశం ఉంది.

హరివంశ్ నారాయణ సింగ్ కు మరో ఛాన్స్

రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ కొనసాగే అవకాశముంది. అనుభవజ్ఞుడైన నాయకుడిగా, నిష్పక్షపాతంగా సభను నడిపించే సమర్థత కలిగిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. భారత పార్లమెంట్ ఎగువసభలో అత్యంత హుందాతనం గల నేతగా పేరుగాంచిన హరివంశ్.. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగబోతున్నారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80 ప్రకారం.. సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేసిన 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు. హరివంశ్ తనకున్న సుదీర్ఘ జర్నలిజం అనుభవం, సామాజిక స్పృహతో ఈ కోటాలో ఎంపికయ్యారు. బిహార్ నుంచి జేడీయూ తరఫున ఎన్నికైన ఆయన సభ్యత్వ కాలం ఏప్రిల్ 9వ తేదీన ముగిసింది. సాధారణంగా పార్టీ కోటాలో సభ్యత్వం ముగిసిన తర్వాత తిరిగి పార్టీ టికెట్‌పైనే వస్తుంటారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్రపతి కోటా ద్వారా నేరుగా సభకు పంపడం గమనార్హం. రాజ్యసభ 13వ డిప్యూటీ ఛైర్మన్‌గా ఆయన పనిచేసిన తీరు అమోఘం. క్లిష్టమైన బిల్లుల చర్చ సమయంలో సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, ఆయన చూపిన ప్రతిభ, నిష్పక్షపాత నిర్ణయాలు అధికార, ప్రతిపక్షాల మన్ననలు పొందాయి. హరివంశ్ నారాయణ్ సింగ్‌ను మళ్లీ సభకు పంపడం వెనుక కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక వ్యూహాలను రచించిన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.


తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం-VI
(చట్టం 30/2013 లోని సెక్షన్ 11 (1) మరియు
నియమము 19 లోని ఉపనియమము (1) ప్రకారం)
(ప్రాథమిక నోటిఫికేషన్)

జిల్లా కలెక్టర్, జగిత్యాల గారి ఫైల్ నెం. G1/787/2025 తేది: 08.04.2026
రెవెన్యూ డివిజనల్ అధికారి జగిత్యాల ఫైల్ నెం. E/335/2026 తేది: 08.04.2026

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, జగిత్యాల గారు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని రాంసాగర్ గ్రామ పరిధిలో గల ఈ దిగువ షెడ్యూలు నందు చూపబడిన **భూమి మొత్తం విస్తీర్ణం 10.35 1/2** ఎకరముల భూమి ప్రజా ప్రయోజనార్థమై ఈ దిగువ నిర్దిష్టపరిచిన ప్రజా ప్రయోగ నిమిత్తము, అనగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్యాకేజీ -III క్రింద **(1) పోతారం ప్రధాన ఎడమ కాలువ మైనర్-7L కి. మీ. (0.000-0.450) విస్తీర్ణం ఎ 4.01 గు. (2) పోతారం ప్రధాన ఎడమ కాలువ మైనర్ -8TE కి.మీ. (0.000-0.825) విస్తీర్ణం ఎ.2.01½ గు. (3) పోతారం ప్రధాన ఎడమ కాలువ మైనర్-6R కి. మీ.(0.000-.600) విస్తీర్ణం ఎ.2.24 గు. (4) పోతారం ప్రధాన ఎడమ కాలువ మైనర్-5R కి.మీ.(0.250-0.450) విస్తీర్ణం ఎ. 2.09 గు.** భూమి నిర్మాణ పనులకు గాను రాంసాగర్ గ్రామం యందు భూసేకరణ అవసరమున్నదని భావిస్తున్నారు.

సదరు భూసేకరణ చట్టంలోని సెక్షన్ 10A(b) క్రింద ఇవ్వబడిన అధికారాల అమలులో తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వు నెం. యం.యస్.47 ఐ & సి ఎ.డి (ఎల్‌ఏఆర్ & ఆర్/ఎ2) శాఖ తేది 25.07.2017 ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్యాకేజీ -III ను భూసేకరణ చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013)లోని చాప్టర్-II & III లలోని నిబంధనల నుండి మినహాయింపు ఇవ్వబడింది. అందువల్ల ఈ భూసేకరణ కూడా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు క్రింద వస్తోంది, కాబట్టి ప్రస్తుత భూసేకరణకు భూసేకరణ-చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013)లోని చాప్టర్ -II & III లలోని నిబంధనల విధానాన్ని అనుసరించవలసిన అవసరంలేదు.

షెడ్యూలు

గ్రామం: రాంసాగర్ మండలం: కొడిమ్యాల జిల్లా: జగిత్యాల

1. పోతారం ప్రధాన ఎడమ కాలువ మైనర్-7L కి. మీ (0.000-0.450)

| క్రమ సంఖ్య | సర్వే నెం. | భూమి వివరణ (పట్టా/ ప్రభుత్వము | భూమి స్వభావము | భూసేకరణ చేయు విస్తీర్ణము | పేరు చిరునామా, భూమికి సంబంధించిన వారి వివరములు/ పట్టాదారు | దిశలు తూ. | ప. | ఉ. | ద. | కట్టడాలు/ చెట్లు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 568C | పట్టా | మెట్ట | 0.04 | ఎగ్గేడ మొండయ్య తండ్రి లస్మయ్య | 574 | 566 | 575 | 569 | లేవు |
| 2 | 578E | పట్టా | మెట్ట | 0.12 | బల్మం మల్లయ్య తండ్రి సర్వయ్య | 586 | 588 | 595 | 568 | 3 వేప చెట్లు, 1 టేకు చెట్టు, 1 బాదం చెట్టు, 14 SCREW చెట్లు |
| 3 | 587F | పట్టా | మెట్ట | 0.09 | బైరి లక్ష్మి భర్త హన్మంతు | 586 | 588 | 595 | 568 | 2 మామిడి చెట్లు, 2 ఈత చెట్లు |
| 4 | 587D | పట్టా | మెట్ట | 0.14 | బల్మం లచ్చయ్య తండ్రి ఆదిరెడ్డి | 586 | 588 | 595 | 568 | 1 సీతాఫలం చెట్టు |
| 5 | 587G /1 | పట్టా | మెట్ట | 0.14 | బల్మం మల్లేశం తండ్రి కొమురయ్య | 586 | 588 | 595 | 568 | లేవు |
| 6 | 592/2 | పట్టా | మెట్ట | 1.06 | పొనుగోటి ప్రశాంతి భర్త కృష్ణారావు | 596 | 591 | LMC | 593 | 20 మామిడి చెట్లు |
| 7 | 593/2 | పట్టా | మెట్ట | 0.34 | బల్మం రాజు తండ్రి కొమురయ్య | 594 | 589 | 592 | 589 | 12 వేప చెట్లు, 1 తుమ్మ చెట్టు 3 సీతాఫలం చెట్లు |
| 8 | 595/ ఇ/1 | పట్టా | మెట్ట | 0.02 | అత్తిని పెద్దిరాజులు తండ్రి లింగయ్య | 586 | 589 | 594 | 587 | లేవు |
| 9 | 595/ ఇ/2 | పట్టా | మెట్ట | 0.10 | అత్తిని మల్లయ్య తండ్రి చిన్న సర్వయ్య | 586 | 589 | 594 | 587 | లేవు |
| 10 | 595/ ఆ | పట్టా | మెట్ట | 0.12 | అత్తిని మల్లయ్య తండ్రి పెద్ద సర్వయ్య | 586 | 589 | 594 | 587 | లేవు |
| 11 | 595/ అ/1 | పట్టా | మెట్ట | 0.02½ | బలుకం దేవయ్య తండ్రి మల్లయ్య | 586 | 589 | 594 | 587 | లేవు |
| 12 | 595/ అ/1 | పట్టా | మెట్ట | 0.01½ | బలుకం లచ్చయ్య తండ్రి మల్లయ్య | 586 | 589 | 594 | 587 | లేవు |
| మొత్తం విస్తీర్ణం | | | | 4.01 | | | | | | |

2. పోతారం ప్రధాన ఎడమ కాలువ మైనర్-8TE (0.000-0.825)

| క్రమ సంఖ్య | సర్వే నెం. | భూమి వివరణ (పట్టా/ ప్రభుత్వము | భూమి స్వభావము | భూసేకరణ చేయు విస్తీర్ణము | పేరు చిరునామా, భూమికి సంబంధించిన వారి వివరములు/ పట్టాదారు | దిశలు తూ. | ప. | ఉ. | ద. | కట్టడాలు/ చెట్లు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 57B | పట్టా | మెట్ట | 0.05 | నీలగిరి ఉమాపతి రావు తండ్రి ముత్యం రావు | 37 | 58 | 56 | 42 | 8 మామిడి చెట్లు, 2 కొబ్బరి చెట్లు 2 వేప చెట్లు |
| | 57A | పట్టా | మెట్ట | 0.02½ | నీలగిరి స్వప్న భర్త దిలీప్ | 37 | 58 | 56 | 42 | |
| 2 | 58H | పట్టా | మెట్ట | 0.03¾ | పూంద్ర స్వామి రెడ్డి తండ్రి నర్సింగు | 59 | 115 | 37 | 56 | లేవు |
| 3 | 58A/1 /1 | పట్టా | మెట్ట | 0.15 | దయ్య లింగయ్య తండ్రి నరసయ్య | 59 | 115 | 37 | 56 | లేవు |
| 4 | 58C | పట్టా | మెట్ట | 0.06¼ | నేరెళ్ల రాజిరెడ్డి తండ్రి నర్సారెడ్డి | 59 | 115 | 37 | 56 | 1 టేకు చెట్టు 1 మామిడి చెట్టు |
| 5 | 116F | పట్టా | మెట్ట | 0.05½ | బద్దం సత్యం రెడ్డి తండ్రి గంగారెడ్డి | 115 | - | 58 | 117 | పైపల్ లైన్ |
| 6 | 116A | పట్టా | మెట్ట | 0.07 | పూంద్ర స్వామి రెడ్డి తండ్రి నర్సింగు | 115 | - | 58 | 117 | 5 తాడి |
| 8 | 117A | పట్టా | మెట్ట | 0.08 | బద్దం లక్ష్మి భర్త సత్యం రెడ్డి | 116 | 118 | 54 | 122 | 2 తాడి |
| 9 | 118A | పట్టా | మెట్ట | 0.08 | బద్దం లక్ష్మి భర్త సత్యం రెడ్డి | 116 | 119 | 117 | 120 | లేవు |
| 10 | 118F | పట్టా | మెట్ట | 0.08 | బద్దం రాధమ్మ భర్త గంగారెడ్డి | 116 | 119 | 117 | 120 | 10 మామిడి చెట్లు పైప్ లైన్ |
| 11 | 118D | పట్టా | మెట్ట | 0.04 | గాజుల దేవయ్య తండ్రి రాజయ్య | 116 | 119 | 117 | 120 | లేవు |
| 12 | 120B | పట్టా | మెట్ట | 0.06¼ | అధరవేని కాశీరాం తండ్రి రాజయ్య | 118 | నాచుపల్లి శివారు | 122 | 121 | లేవు |
| 13 | 120A/ 1 | పట్టా | మెట్ట | 0.05 | యాదరవేని మణెమ్మ భర్త రాజయ్య | 118 | నాచుపల్లి శివారు | 122 | 121 | లేవు |
| 14 | 120A/ 2 | పట్టా | మెట్ట | 0.00¼ | ఆదరవేని ఆదిరెడ్డి తండ్రి రాజయ్య | 118 | నాచుపల్లి శివారు | 122 | 121 | లేవు |
| మొత్తం విస్తీర్ణం | | | | 2.01½ | | | | | | |

3. పోతారం ప్రధాన ఎడమ కాలువ మైనర్-6R (0.000-0.600)

| క్రమ సంఖ్య | సర్వే నెం. | భూమి వివరణ (పట్టా/ ప్రభుత్వము | భూమి స్వభావము | భూసేకరణ చేయు విస్తీర్ణము | పేరు చిరునామా, భూమికి సంబంధించిన వారి వివరములు/ పట్టాదారు | దిశలు తూ. | ప. | ఉ. | ద. | కట్టడాలు/ చెట్లు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 292 | పట్టా | మెట్ట | 0.28 | సరిదేవ ఆనంద్ రావు తండ్రి మురళీధర్ రావు | 615 | 301 | 300 | 613 | 3 మామిడి చెట్లు |
| 2 | 306A | పట్టా | మెట్ట | 0.06 | అత్తిని మల్లమ్మ భర్త హన్మంతు | 295 | 314 | 305 | 307 | లేవు |
| 3 | 307A | పట్టా | మెట్ట | 0.08 | అత్తిని మల్లమ్మ భర్త హన్మంతు | 294 | 313 | 306 | 308 | లేవు |
| 4 | 308A | పట్టా | మెట్ట | 0.06 | అత్తిని మల్లయ్య తండ్రి లింగయ్య | 614 | 311 | 307 | 309 | లేవు |
| 6 | 308B | పట్టా | మెట్ట | 0.04½ | అత్తిని హన్మంతు తండ్రి లింగయ్య | 614 | 311 | 307 | 309 | లేవు |
| 7 | 308E | పట్టా | మెట్ట | 0.02½ | మోతుకు దేవవ్వ భర్త హన్మంతు | 614 | 311 | 307 | 309 | లేవు |
| 8 | 592/1 /1/1 | పట్టా | మెట్ట | 0.22 | పునుగోటి కృష్ణారావు తండ్రి నారాయణరావు | 596 | 591 | 613 | 593 | 36 మామిడి చెట్లు, 2 వేప చెట్లు, 1 సీతాఫలం చెట్టు |
| 9 | 613 | పట్టా | మెట్ట | 0.27 | చెన్నాడి ప్రదీప్ కుమార్ తండ్రి ఆనంద్ రావు | 612 | 508 | 615 | 592 | లేవు |
| మొత్తం విస్తీర్ణం | | | | 2.24 | | | | | | |

4. పోతారం ప్రధాన ఎడమ కాలువ మైనర్-5R కి. మీ (0.250-0.450)

| క్రమ సంఖ్య | సర్వే నెం. | భూమి వివరణ (పట్టా/ ప్రభుత్వము | భూమి స్వభావము | భూసేకరణ చేయు విస్తీర్ణము | పేరు చిరునామా, భూమికి సంబంధించిన వారి వివరములు/ పట్టాదారు | దిశలు తూ. | ప. | ఉ. | ద. | కట్టడాలు/ చెట్లు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 424k | | ఖుష్కి | 0.01 | రాచమల్ల అంజయ్య తండ్రి రాజయ్య | 426 | 431 | 398 | 446 | లేవు |
| 2 | 424L | | ఖుష్కి | 0.03 | రాచమల్ల శంకరయ్య తండ్రి రాజయ్య | 426 | 431 | 398 | 446 | లేవు |
| 3 | 424G | | ఖుష్కి | 0.30 | కముటం మహేష్ తండ్రి చంద్రయ్య | 426 | 431 | 398 | 446 | ఈత 2, టేకు 2, వేప 1 |
| 4 | 424C /1 | పట్టా | ఖుష్కి | 0.20 | అరె మల్లేశం తండ్రి లచ్చయ్య | 426 | 431 | 398 | 446 | లేవు |
| 5 | 424C /1 | | ఖుష్కి | 0.05 | అరె మల్లేశం తండ్రి లచ్చయ్య | 426 | 431 | 398 | 446 | లేవు |
| 6 | 424C /1 | | ఖుష్కి | 0.16 | నందూరి ఎల్లయ్య తండ్రి నర్సయ్య | 426 | 431 | 398 | 446 | లేవు |
| 7 | 424J | | ఖుష్కి | 0.14 | కెందే ఓదెలు తండ్రి మల్లయ్య | 426 | 431 | 398 | 446 | లేవు |
| మొత్తం విస్తీర్ణం | | | | 2.09 | | | | | | |
| సంపూర్ణ మొత్తం విస్తీర్ణం | | | | 10.35½ | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, కేంద్ర చట్టం (30/2013) యొక్క సెక్షన్ 11 (1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు తెలియజేయుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది. భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, జగిత్యాల మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల వారి కార్యాలయంలో అందుబాటులో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ పనివేళలో తనిఖీ చేసుకోవచ్చును.

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, జగిత్యాల గారు రెవెన్యూ డిజిటల్ అధికారి జగిత్యాల గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధిత సెక్షన్-12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదేని ప్రదేశంలో ప్రవేశించి సర్వే జరిపి భూకమతాన్ని కొలిచే అధికారం భూమిని తవ్వడానికి లేదా భూ స్వరూపం తెలుసుకునుటకు బోర్ వేయడానికి మరియు అవసరమైన చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సదర్ సెక్షన్ 11(14) ప్రకారం భూ సేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, జగిత్యాల గారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఆ నోటిఫికేషన్ లో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/ తాకట్టుకు సంబంధించిన చర్యలు లేదా ఏ విధమైన లావాదేవులు జరపరాదని తెలియజేయడమైనది.

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణ పై సెక్షన్-15(1) ప్రకారం అభ్యంతరాలు ఉన్నచో, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో జిల్లా కలెక్టర్, జగిత్యాల మరియు భూసేకరణ అధికారి/రెవెన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల గారి ముందు వారి అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, జగిత్యాల
సం/- అదనపు కలెక్టర్, జగిత్యాల
సం/- జిల్లా కలెక్టర్, జగిత్యాల

DIPR RO.NO: 41/LA/PP/Advt/Pub/2026-27


# సమ్మక్క-సారలమ్మ వర్సిటీ, ఐఐటీ హైదరాబాద్ మధ్య ఒప్పందం

కేంద్ర సంస్థలు ఈ వర్సిటీకి సహకారం అందిస్తాయి. సమ్మక్క-సారలమ్మ యూనివర్సిటీ భవిష్యత్‌లో గొప్ప అభివృద్ధి సాధిస్తుంది. గిరిజనులకు కావాల్సిన ఆధునిక సాంకేతికతను అందిస్తుంది. అబిడ్స్‌లో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేస్తున్నాం. గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రం ఎంతో కృషి చేస్తోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో కేంద్రం రూ.24వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది" అని కిషన్‌రెడ్డి అన్నారు.

# ఇంటర్ ఫలితాలు రేపే

మరోవైపు, ఈ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయించేందుకు ఇంటర్ బోర్డు ప్రయత్నిస్తోంది.ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు వెబ్‌సైట్‌లలో తమ హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు.

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

ఇప్పుడు అది 52.8%కి పెరిగింది. పెరిగిన డీఏ జనవరి 1, 2026 నుంచి అమల్లోకి రానుంది. పెరిగిన డీఏ ద్వారా ఆర్టీసీపై ప్రతి నెల రూ.2.82 కోట్ల అదనపు భారం పడనుంది. డీఏ పెంపు సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# యమునా నదిలో పడవ బోల్తా..

చంద్ర ప్రకాశ్ సింగ్ తెలిపారు .వీరంతా పంజాబ్‌కు చెందిన వారని తెలుస్తోంది. వేగంగా వీస్తున్న గాలుల కారణంగా నది మధ్యలో పడవ అదుపు తప్పిందని.. అనంతరం సీ ఘాట్ వద్ద ఉన్న పాంటూన్ వంతెనను ఢీకొట్టడంతో బోల్తా పడినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు.

# మీతో కలిసి పనిచేయుమని దేవుడే పంపిండు

ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్లకైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంద్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

20న జగిత్యాలలో భారీ బహిరంగ సభ

కాంగ్రెస్‌ను వీడిన టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం ఖాయమైంది. శుక్రవారం ఎర్రవల్లిలో గులాబీ అధినేత కేసీఆర్ ను కలిసిని జీవన్ రెడ్డి ఏప్రిల్ 20వ తేదీన పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. కేసీఆర్ సమక్షంలో ఆయన గులాబీ కండువా కప్పుకోనున్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతున్నందున జగిత్యాలలో తమ ప్రాబల్యాన్ని చాటేందుకు భారీ బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ భావిస్తోంది. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా రావాల్సిందిగా కేసీఆర్‌ను జీవన్ రెడ్డి ఆహ్వానించారు. కాంగ్రెస్‌తో 20 ఏళ్లకుపైగా అనుబంధాన్ని తెంచుకున్న జీవన్ రెడ్డి శుక్రవారం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. తన బృందంతో కలిసి వచ్చిన జీవన్ రెడ్డికి గులబీ బాస్ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. జీవన్ రెడ్డి బృందంతో కలిసి లంచ్ చేసిన కేసీఆర్ అనంతరం.. పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాలని జీవన్ రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సానుకూలంగా స్పందించారని సమాచారం. బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు టి. జీవన్ రెడ్డికి ముహూర్తం ఖరారు అయింది. ఏప్రిల్ 20వ తేదీన జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ నిర్వహిస్తుందని ఆ పార్టీ నేత కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. ఈ సభలో బీఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి చేరతారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌తో కొప్పుల ఈశ్వర్, ఎల్ రమణ సమావేశమయ్యారు. అనంతరం వీరు విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి చేరతారని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు శనివారం జగిత్యాలలో స్థలాన్ని పరిశీలిస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో రైతు సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై ఈ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు వివరించారు. బీఆర్ఎస్ ప్లీనరీ సభకి ముందే పార్టీలో చేరికలు ఉంటాయన్నారు. కేసీఆర్‌తో కలిసి పని చేయడానికి జీవన్ రెడ్డి ముందుకు వచ్చారని చెప్పారు. పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామని జీవన్ రెడ్డికి కేసీఆర్ హామీ ఇచ్చారని ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ప్రజాక్షేత్రంలోకి రానున్నారని ఆ పార్టీ నేత ఎల్.రమణ వెల్లడించారు. ప్రజా సమస్యలపై ఇకపై నిరంతరంగా పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇకపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడతామని ఎల్ రమణ తెలిపారు.

# వ్యాజ్యాలు వేయడం మాని.. మీ వృత్తిపై శ్రద్ధ పెట్టండి



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశంలోని పలు అంశాలపై 25 ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన ఓ న్యాయవాదిపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. కోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేయడం కంటే తొలుత సంబం ధిత అధికారులను సంప్రదించాలని సర్వోన్నత న్యాయస్థానంపిటిషనర్‌కు సలహా ఇచ్చింది." మీరు మీ వృత్తిపై శ్రద్ధ పెట్టండి. కోర్టులో పిల్ దాఖలు చేయడానికంటే ముందే సంబంధిత అధికారులను సంప్రదించండి. పిల్ వేయదలచుకున్న పిటిషనర్‌కు అవి ఎలా పరిష్కారించాలో అంచనా వేయగలిగే శక్తి కూడా ఉండాలి. ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అప్పుడు కోర్టును ఆశ్రయించాలి" అని పిటిషనర్ సచిన్ గుప్తాకు ధర్మాసనం సూచించింది. విచారణ చేయాల్సి ఉన్న వ్యాజ్యాలను ఉపసంహరించుకొనేందుకు పిటిషనర్‌కు అనుమతినిచ్చింది.స్నానానికి వాడే సబ్బులో బ్యాక్టీరియాను మాత్రమే చంపే రసాయనాలు వాడాలని, శరీరానికి హాని కలిగించేవి వాడొద్దంటూ ఆదేశాలు జారీచేయాలని కోరడంతో పాటు పలు అంశాలపై సచిన్ గుప్తా వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటి విచారణ నేపథ్యంలో సీజేఐ(అఏఎ) జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ "ఇవన్నీ మీరు అర్ధరాత్రి నిద్రలో లేచి రాశా రా?" అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పిటిషనర్ దాఖలు చేసిన మరో ఐదు అనవసర పిల్స్‌ని సైతం కొట్టి వేశారు. నిజంగా ప్రజలకు ఉపయోగపడే అంశాలపై వ్యాజ్యాలు వేసినప్పుడు వాటి పరిష్కారానికి సుప్రీంకోర్టు ముందు ఉంటుందని ఈ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు.

## హెచ్ఐవి రక్తం ఎక్కించిన ఘటన

# అవమానభారంతో యువతి ఆత్మహత్య

హైదరాబాద్(జనంసాక్షి):ప్రేమించిన అమ్మాయికి హెచ్ఐవీ రక్తం ఎక్కించిన ఘటనలో సదరు యువతి రమణి(23) ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మేడ్చల్ జిల్లా అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలోని తమ ఇంట్లో రమణి ఆత్మహత్యకు పాల్పడింది. పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రమణి.. ఎదులాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతోంది. అయితే, సమీప బంధువైన మనోహర్‌తో ఆమెకు నిశ్చితార్థం చేశారు కుటుంబసభ్యులు. పెళ్లికి అంతా సిద్ధమైన తర్వాత వైద్య పరీక్షల్లో అతనికి ఎయిడ్స్ ఉందని తేలింది. దీంతో యువతి కుటుంబసభ్యులు మనోహ ర్‌తో పెళ్లికి నిరాకరించారు. ఇది మనసులో పెట్టుకున్న నిందితుడు తనను వివాహం చేసుకోవాలని రమణిని పలుమార్లు బలవంతం చేశాడు. ఆమె ఒప్పుకోక పోవడంతో ఈ ఏడాది మార్చి 11న ఇంట్లో యువతి ఒంటరిగా ఉన్న సమయంలో వచ్చి బలవంతంగా హెచ్ఐవీ రక్తాన్ని ఎక్కించాడు. అనంతరం మనోహర్ అక్కడ్నుంచి పారిపోయాడు. బాధిత యువతి విషయాన్ని కుటుంబసభ్యులకు చెప్పడంతో ఈ ఘటన సంచలనంగా మారింది. రమణి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు మనోహర్‌ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ ఉదంతం మొత్తాన్ని అవమానకరంగా భావించిన యువతి శుక్రవారం మధ్యాహ్నం ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు తీసుకుంది.

జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY






# రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్10 (జనంసాక్షి) :** తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.

# వైద్య విద్యార్థులకు మెరుగైన వసతులు

- గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం
- నాణ్యమైన వైద్య సేవలు, ఆధునిక విద్య అందించేందుకు కృషి
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 10(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రిటికల్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఆవరణలో రూ. 23.75 కోట్ల వ్యయంతో 50 పడకల సామర్థ్యంతో నిర్మించిన అత్యాధునిక క్రిటికల్ కేర్ బ్లాక్ అత్యవసర సేవల విభాగాన్ని, అలాగే తెలకపల్లి మండల కేంద్రంలో రూ. 1.59 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్. చోంగ్తూ, కమిషనర్ సృజన, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎమ్మెల్యేలు డాక్టర్ రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు, హార్ట్ స్ట్రోక్‌లు, విషజ్వరాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఇకపై హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఈ క్రిటికల్ కేర్ బ్లాక్‌లు ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఇది ప్రభుత్వ ఆరోగ్య సేవల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, ఆధునిక వైద్య పరికరాలు వేగంగా అందుబాటులోకి తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ, దూర ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వైద్యులు, నర్సుల ఖాళీలను భర్తీ చేసేందుకు భారీ నియామకాలు చేపడుతున్నామని వెల్లడించారు. అదేవిధంగా అంబులెన్స్ సేవలను విస్తరించడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 43 వేల పడకలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఆటోకు మంగ్లీ ఎక్స్‌ప్రెస్ పేరు

- అభిమాని ప్రేమకు గాయని ఫిదా

**హైదరాబాద్, ఏప్రిల్10 (జనంసాక్షి) :** తెలంగాణ జానపద గీతాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ప్రముఖ గాయని మంగ్లీ అభిమానుల మనసు గెలుచుకుంది. తాజాగా ఆమె ఓ అభిమానికి ఇచ్చిన సర్ప్రైజ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మంగ్లీకి వీరాభిమాని అయిన ఓ ఆటో డ్రైవర్ తన ఆటోకు 'మంగ్లీ ఎక్స్‌ప్రెస్' అని పేరు పెట్టి తన అభిమానాన్ని ప్రత్యేకంగా చూపించాడు. ఇదే ఆటోను రోడ్డుపై చూసిన మంగ్లీ, అతన్ని సర్ప్రైజ్ చేయాలని నిర్ణయించుకుంది. కొంత దూరం ఆ ఆటోను ఫాలో అయిన ఆమె, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆ ఆటో డ్రైవర్ దగ్గరకు వెళ్లి పలకరించింది. అకస్మాత్తుగా తన అభిమాన గాయని ఎదురుగా రావడంతో ఆ ఆటోవాలా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మంగ్లీ అతనితో కలిసి సెల్ఫీ దిగడం, కాసేపు మాట్లాడడం ఆ అభిమానికి మరపురాని క్షణంగా మారింది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోను మంగ్లీ తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ భావోద్వేగ పోస్ట్ పెట్టింది. 'ఈ రోజు నా మనసు ఎంతో కదిలిపోయింది. ఒక అభిమాని తన ఆటోపై నా పేరును 'మంగ్లీ ఎక్స్‌ప్రెస్'గా రాసుకోవడం చిన్న విషయం అనిపించినా, అది నాకు ఎంతో విలువైనది. ఆయనకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమే నాకు ప్రేరణ' అంటూ రాసుకొచ్చింది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతూ, మంగ్లీ పెద్దమనసుకు నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. నడిరోడ్డుపై అభిమానితో కలిసిపోవడం ఆమె వినమ్రతను చాటిందని కామెంట్లు చేస్తున్నారు.

# ఐటీ కారిడార్‌లో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

- అదుపుతప్పి పోలీస్ల ఔట్‌పోస్టును ఢీకొన్న కారు
- కారులో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు



**హైదరాబాద్, ఏప్రిల్10 (జనంసాక్షి) :** హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మసీద్ బండ నుంచి కొండాపూర్ బొటానికల్ గార్డెన్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఓ కారు అదుపు తప్పి ట్రాఫిక్ అవుట్‌పోస్టును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందు భాగం కూడా తీవ్రంగా దెబ్బతింది. కారు ఇంజిన్ భాగం లోపలికి చొచ్చుకు పోయింది. కారులో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు. మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు భావిస్తున్నారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నారా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. రక్త నమూనాలను సేకరించి పరీక్షలకు పంపే అవకాశం ఉంది. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు. సీసీటీవీ ఫుటేజీని కూడా పరిశీలిస్తున్నారు. ఐటీ కారిడార్ పరిధిలో అర్ధరాత్రి వేళల్లో రోడ్లు ఖాళీగా ఉన్నాయని అతివేగంగా వెళ్లడం ప్రమాదాలకు దారితీస్తోందని పోలీసులు తెలిపారు. గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో పోలీసులు ఎన్ని తనిఖీలు చేస్తున్నా ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. వేగం కంటే ప్రాణం ముఖ్యమని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పోలీసులు సూచించారు.

# టి.చిరంజీవులుకు మహాత్మా జ్యోతిరావు పూలే ఎక్సలెన్స్ అవార్డు

- 'ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగింది'- టి. చిరంజీవులు






**హైదరాబాద్ (జనంసాక్షి) :** సమ సమాజ స్థాపన కోసం కుల ఆధారిత అసమానతలను రూపుమాపేందుకు విశేష కృషి చేసిన మహనీయ సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీ, మాజీ మంత్రి వి. హనుమంతరావు పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలోని అంటరానితనం మరియు కులవ్యవస్థ నిర్మూలనకు పూలే చేసిన కృషి అపారమని, ఆయన చూపిన మార్గంలో నేటి యువతరం ముందుకు సాగాలని సూచించారు.

శాసనమండలి సభ్యులు సిహెచ్ మధుసూదనాచారి మాట్లాడుతూ పేదల మరియు శూద్రుల హక్కుల కోసం పోరాడిన పూలే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన జీవన విధానాన్ని అధ్యయనం చేసి ఆచరించాలని కోరారు.

రిటైర్డ్ డిజిపి, ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ కన్వీనర్ ఐపీఎస్ అధికారి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, చదువు అనే ఆయుధంతో సామాజిక గౌరవాన్ని సాధించడంలో పూలే ప్రేరణగా నిలిచారని, అదే మార్గంలో టి. చిరంజీవులు బీసీ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.

బీసీ పొలిటికల్ ఫ్రెండ్స్ చైర్మన్ బి. బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ, బీసీలు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించగలరని పేర్కొన్నారు.

తెలంగాణ బీసీ మేధావుల ఫోరం రాష్ట్ర చైర్మన్ టి. చిరంజీవులు మాట్లాడుతూ, బీసీ ఐక్యత కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని, పోరాటాల ద్వారా హక్కులను సాధించేందుకు అన్ని వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువస్తానని అన్నారు. తాను రచించిన పుస్తకాలు, ప్రసంగాల ద్వారా వెనుకబడిన వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చి, మహాత్మ జ్యోతిరావు పూలే కలలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా. రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతిభావంతుడైన ఒకరికి ప్రదానం చేసే "మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సలెన్స్ అవార్డు – – 2026" కు ఈ సంవత్సరం బీసీ మేధావుల ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు వి. హనుమం తరావు, సిహెచ్ మధు సూదనాచారి, పూర్ణచం ద్రరావు, బి. బాలరాజ్ గౌడ్ తదితరులు టి. చిరంజీవులను శాలువా, పూలమాల, జ్ఞాపిక మరియు ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు.

మాస్టర్ ఆఫ్ సెరిమనీ ప్రోగ్రాం అడ్వైజర్ డా. రవితేజ మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత విశేషాలను వివరిస్తూ ఆయన సేవలను స్మరించారు. అలాగే బీసీ సంక్షేమం కోసం కృషి చేస్తున్న నాయకులు గుజ్జ సత్యం, ఆర్. రవీందర్, కోరేళ్ళ చంద్రయ్య, మహేష్ కుమార్ ముదిరాజ్ లను కూడా ఈ సందర్భంగా శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమానికి ముందు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనం చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీసీసీ కోఆర్డినేటర్లు డా. సాయికిరణ్, జి. వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, రామ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో బోర్డు తిప్పేసిన నకిలీ సాఫ్ట్‌వేర్ కంపెనీ

- 450 మంది నిరుద్యోగుల వద్ద భారీ వసూళ్లు... చివరకు కుచ్చుటోపీ
- ప్రధాన నిందితుడు సహా ముగ్గురు పోలీసుల అదుపులో.. పరారీలో ఏడుగురు



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : ప్రభుత్వం ఎన్ని ప్రగల్భాలు పలుకుతున్నా.... పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పినా... రాష్ట్రంలో వ్యవస్థీకృత నేరాలు అంతకంతకు పెరిగిపోతూనే ఉన్నాయి, పట్టణం నుండి మారుమూలదాకా విస్తరిస్తూనే ఉన్నాయి. నేరాలను విశ్లేషణాత్మకంగా తరచి చూస్తే... తప్పకుండా ప్రభుత్వ యంత్రాంగాలదే అంతిమ నిర్లక్ష్యంగా స్పష్టమవుతోంది. సంస్కరణలు చేపడుతున్నామని, నేరాల అదుపుకు చర్యలు తీసుకుంటున్నామని పాత్రికేయుల సమావేశంలో జబ్బలు చరుచుకుంటున్న అధికార యంత్రాంగం ఆచరణాత్మక విషయాల పట్ల సమగ్రతను వ్యక్త పరచకపోవడంతో నేరస్తులు ఏ స్థాయి నేరాలు చేసిన షరా మామూలే అన్న ధోరణిలో వ్యవహరిస్తూ తమ ప్రవృత్తికి పదును పెడుతూనే ఉన్నారు. 'రాజు కొడుకు అయిన దండన లేనిదే చదువు అబ్బదు' అన్న నానుడి నాటి రాచరికం నుండి వస్తున్నా... పెడచెవిన పెడుతున్న ప్రభుత్వ పెద్దలు మూల్యం చెల్లిస్తూనే ఉన్నారు... దురదృష్టం ఏమిటంటే అంతిమంగా కేంద్ర బిందువుగా మారి నష్టపోయేది మాత్రం సామాన్యులే!

**మాదాపూర్ లో మరో నకిలీ ఐటి కంపెనీ బాగోతం... పుట్టి మునిగిన నిరుద్యోగులు**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మాదాపూర్ పరిధి ఐటీ కారిడార్ లో క్యామెల్ క్యూ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ పేరుతో జనగామ ప్రాంతానికి చెందిన ఎరుకల మహేష్(32) 2024 లో ఓ నకిలీ సాఫ్ట్వేర్ కంపెనీని ప్రారంభించారు. సాఫ్ట్వేర్ రంగంలో అత్యుత్తమశిక్షణను అందించడం ద్వారా ఆకర్షణీయమైన శాలరీలను అందజేసే కంపెనీలలో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా, ఐటి ఎక్స్పర్ట్స్ గా ఉద్యోగాలు పొందవచ్చని ప్రకటనలను గుర్తించి ఎంతో మంది నిరుద్యోగులను ఆకర్షించారు. ఈ క్రమంలో రాంబాబు అనే వ్యక్తితో కలిసి మాదాపూర్ లోని అఫ్టాన్ భవనంలో క్యామెల్ క్యూ రెండవ బ్రాంచ్ ని, అయ్యప్ప సొసైటీలో మూడవ బ్రాంచ్ ని ప్రారంభించారు. ఈ మూడు శాఖలకు సీఈవోగా కొనసాగుతున్న మహేష్ తనకున్న పరచాల ద్వారా రాంబాబు, షరీఫ్, షేక్ నజీర్ భాష, శ్రీకాంత్ రెడ్డి, మహిత, ఝాన్సీ, ప్రభాకర్, కూరపాటి ఉదయలక్ష్మి, అబ్దుల్ రహీమ్ లను తన కంపెనీలో ఉద్యోగులుగా, ఐటీ ఎక్స్పర్ట్స్ గా పరిచయం చేస్తూ నియమించుకున్నాడు. ఈ క్రమంలో ఒక్కో నిరుద్యోగి వద్ద 80 వేల నుండి లక్షా 80 వేల రూపాయలవరకు వసూల్ చేసి వాటిని కోటక్ మహీంద్రా, హెచ్డిఎఫ్సి తదితర బ్యాంకులలో కంపెనీ పేరు మీద జమ చేయడంతో పాటు మరికొంత నగదును కమిషన్ రూపంలో మహేష్ ఇతర ఉద్యోగులు వాడుకున్నారు. సదరు కామెల్ క్యూ కంపెనీకి నిరుద్యోగుల తాకిడి పెరగడంతో మహేష్ నుండి రహీం వరకు నిరుద్యోగుల వద్ద పరిస్థితిని బట్టి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేసి కంపెనీ అకౌంట్ కు 80 వేల రూపాయలను జమచేసి మిగతా సొమ్మును వారు వ్యక్తిగతంగా వాడుకున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. కొంతకాలం వేతనాలను సవ్యంగా చెల్లించిన మహేష్ తదనంతరం ఉద్యోగులకు వేతనాలు చెల్లించకపోగా మొహం చాటేస్తు తప్పించుకు తిరగడంతో అనుమానం వచ్చిన నిరుద్యోగులు మిగిలిన సిబ్బందిని నిలదీయడంతో వారు కూడా మహేష్ వద్దనే పొరపాటు ఉందని చేతులెత్తేయడంతో గత్యంతరం లేని స్థితిలో మహేష్ వేరే కంపెనీ పేరుతో మరో నకిలీ దుకాణాన్ని ఓపెన్ చేసి 452 మంది నిరుద్యోగుల ఉసురు పోసుకోవడం జరిగింది. అధికారికంగా ఐదు కోట్ల రూపాయల వరకు నిరుద్యోగుల నుండి వసూలు చేసినట్లు కనిపిస్తున్నా వాస్తవంగా ఈ లెక్క మరింత అధికంగానే ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు. అయితే ఫిర్యాదులు అందుకున్న మాదాపూర్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసును దర్యాప్తు కొనసాగించగా ప్రధాన నిందితుడైన ఎరుకల మహేష్, నాల్గవ నిందితుడు షేక్ నజీర్ భాష, తొమ్మిదవ నిందితురాలు కూరపాటి ఉదయలక్ష్మి ని అదుపులోకి తీసుకొని న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టడం జరిగింది. మిగిలిన వ్యక్తులు పరారీలో ఉండగా త్వరలోనే వారిని పట్టుకుని కేసును ఉమా రంగా దర్యాప్తు చేస్తామని కూకట్పల్లి జోన్ డిసిపి రితిరాజ్ మీడియాకు వెల్లడించారు. నిందితుల వద్ద నుండి మారుతి ఈకో కార్, స్కూటీ యమహా, రెడ్ మీ మొబైల్ ఫోన్, వివిధ బ్యాంకుల పాస్ పుస్తకాలు, చెక్ బుక్కులు, కంపెనీ పేరుతో ఉన్న రబ్బర్ స్టాంపులను పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కేసు చేతలలో క్రియాశీల పాత్ర పోషించిన మాదాపూర్ ఏసిపి సిహెచ్ శ్రీధర్, ఇన్స్పెక్టర్ డి. కృష్ణమోహన్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కె. బలరాం, పలువురు ఎస్ఐలు, సిబ్బందిని డిసిపి ప్రత్యేకంగా అభినందించారు.

# రాష్ట్రస్థాయిలో రజత పతకాలు



**ములుగు,ఏప్రిల్10(జనం సాక్షి):** రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ములుగు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులం కళాశాలకు చెందిన విద్యార్థినులు బండ లక్ష్మీప్రసన్న,సులుగురి హర్షిత లు రజత పతకాలు సాధించినట్లు కోచ్ మామిడిపెల్లి రమేష్ తెలిపారు. జనవరి నెల 27 నుండి 29 వరకు సికింద్రాబాద్ సౌత్ లాలాగూడ బాక్సింగ్ హాల్ లో జరిగిన (ఎస్జిఎఫ్ఐ) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో 19సం.రాల విభాగంలో 63కేజీలలో లక్ష్మీప్రసన్న, 91కేజీలలో హర్షితలు అత్యంత ప్రతిభకనబర్చి (సిల్వర్) రజత పతకాలు సాధించినట్లు కోచ్ రమేష్ తెలిపారు.వీరిని కళాశాల ప్రిన్సిపాల్ నర్మదా భాయ్,పిఈటిలు శ్రీలత,సమత, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినులు అభినందించారు.

# 13 ఏళ్ల బాలికపై లైంగిక దాడి

**హైదరాబాద్, ఏప్రిల్10 (జనంసాక్షి) :** నగరంలోని కాచిగూడలో దారుణం చోటు చేసుకుంది. 13 ఏళ్ల బాలికపై 15 ఏళ్ల బాలుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో బాలికకు పరిచయమైన నిందితుడు.. ఆమెతో స్నేహం పెంచుకొని లైంగిక దాడి చేశాడు. ఈ కేసులో బాలుడిని అరెస్టు చేసిన పోలీసులు.. అతడిని జువైనల్ హోమ్‌కు తరలించారు.

# ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

- జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు
- జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం
- ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం



**విశాఖపట్నం, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది. భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది. రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి. భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది. భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటి వారంలో ప్రారంభించాటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
11 ఏప్రిల్ 2026

# స్వావలంబన దిశగా బయోగ్యాస్ విప్లవం

భారతదేశం వంటగ్యాస్ అవసరాల కోసం భారీగా దిగుమతులపై ఆధారపడుతున్న దేశంగా కొనసాగుతోంది. ముఖ్యంగా ఎల్‌పీజీ సరఫరాలో గణనీయమైన భాగం పశ్చిమాసియా దేశాల నుంచే వస్తోంది. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగినప్పుడల్లా, ముఖ్యంగా హర్మూజ్ జలసంధి పరిసరాల్లో యుద్ధ వాతావరణం నెలకొన్నప్పుడు, గ్యాస్ సరఫరా గొలుసు దెబ్బతింటుంది. దాని ప్రభావం నేరుగా భారతీయ కుటుంబాల వంటగదులపై పడుతోంది. ఇలాంటి పరిస్థితులు మన దేశానికి ఇంధన స్వావలంబన ఎంత అత్యవసరమో మరోసారి గుర్తుచేస్తున్నాయి.

ప్రస్తుతం భారతదేశం ఎల్‌పీజీ దిగుమతుల కోసం సంవత్సరానికి లక్ష కోట్ల రూపాయలకు పైగా విదేశీ మారకద్రవ్యాన్ని ఖర్చు చేస్తోంది. దీనికి అదనంగా సబ్సిడీల రూపంలో మరో పదివేల కోట్ల రూపాయలకుపైగా వ్యయం జరుగుతోంది. అంత భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ సరఫరా భద్రతపై పూర్తి హామీ లేకపోవడం ఆందోళనకరం. ఇలాంటి నేపథ్యంలో స్థానికంగా లభ్యమయ్యే సహజ వనరులతో గ్యాస్‌ను తయారు చేసే బయోగ్యాస్ వ్యవస్థలను పునరుద్ధరించడం సమయానుకూలమైన చర్యగా మారింది.

వాస్తవానికి బయోగ్యాస్ వినియోగాన్ని ప్రోత్సహించే ప్రయత్నాలు కొత్తవి కావు. 1980లలోనే కట్టెల పొయ్యిల వల్ల కలిగే పర్యావరణ కాలుష్యం, మహిళల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు పలు పథకాలు ప్రవేశపెట్టాయి. అయితే తరువాత కాలంలో ఎల్‌పీజీ సబ్సిడీలు పెరగడం, సరఫరా సౌకర్యాలు మెరుగుపడడం వల్ల ప్రజలు క్రమంగా బయోగ్యాస్ వైపు నుంచి దూరమయ్యారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒకప్పుడు కనిపించిన బయోగ్యాస్ ప్లాంట్లు తగ్గిపోయాయి.

అయితే ప్రస్తుతం పరిస్థితులు మళ్లీ బయోగ్యాస్ అవసరాన్ని గుర్తు చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా సుమారు 20 కోట్లకు పైగా పశుసంపద ఉంది. ఈ పశువుల పేడను సమర్థంగా వినియోగిస్తే భారీ స్థాయిలో బయోగ్యాస్ ఉత్పత్తి సాధ్యమవుతుంది. అంతేకాకుండా పంట అవశేషాలు, వంటింటి వ్యర్థాలు, ఆహార మిగులు పదార్థాలు వంటి సేంద్రియ వ్యర్థాలను కూడా ఇంధనంగా మార్చుకోవచ్చు. అంటే వ్యర్థాలను సమస్యగా కాకుండా వనరుగా మార్చుకునే అవకాశం



మన ముందుంది.

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తోంది. ఒక సాధారణ కుటుంబ స్థాయి ప్లాంట్ ద్వారా సంవత్సరానికి సుమారు రూ.15 వేల వరకు ఆదా సాధ్యమవుతుందని అంచనా. అయినప్పటికీ దేశవ్యాప్తంగా బయోగ్యాస్ వినియోగం ఇంకా చాలా తక్కువ స్థాయిలోనే ఉంది. 2022 నాటికి కేవలం 0.3 శాతం కుటుంబాలే వంటకు బయోగ్యాస్‌ను ఉపయోగిస్తున్నాయి. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, పంజాబ్‌లతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ ప్లాంట్ల స్థాపన మరింత వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోంది.

ఈ పరిస్థితిని మార్చాలంటే గ్రామీణ స్థానిక సంస్థలు కీలక పాత్ర పోషించాలి. ముఖ్యంగా సర్పంచులు, పంచాయతీ సభ్యులు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. శాసనసభ్యులు తమ నియోజకవర్గాల్లో బయోగ్యాస్ యూనిట్ల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఏకగ్రీవ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించినట్లే బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటులో ముందుండే గ్రామాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు.

బయోగ్యాస్ ప్లాంట్ల మరో ముఖ్య ప్రయోజనం సహజ ఎరువుల ఉత్పత్తి. ఈ ప్లాంట్ల నుంచి వచ్చే స్లరీ పంట భూములకు అద్భుతమైన సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుంది. దీని వల్ల రసాయన ఎరువులపై ఆధారపడటం తగ్గుతుంది. రైతుల ఖర్చులు తగ్గడమే కాకుండా నేల సారవంతత కూడా పెరుగుతుంది. దీర్ఘకాలంలో ఇది వ్యవసాయ రంగానికి పెద్ద ఊతమవుతుంది.

ఇక పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు కూడా ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలి. ఇండక్షన్, ఎలక్ట్రిక్ పొయ్యిల వినియోగం పెంచితే ఎల్‌పీజీపై ఒత్తిడి తగ్గుతుంది. ముఖ్యంగా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించే కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటే ఇంటింటి విద్యుత్ అవసరాలు తక్కువ ఖర్చుతో తీర్చుకోవచ్చు. ఇళ్లపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా వంటకు అవసరమైన విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేసుకోవడం సాధ్యమవుతుంది.

ఇటీవల ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన ఒక ప్రొఫెసర్ కేవలం ఐదువందల రూపాయల వ్యయంతో ఒక వ్యక్తికి సరిపడా అన్నం, కూరలు వండుకునే సౌర కుక్కర్‌ను రూపొందించడం ఆశాజనక పరిణామం. ఇటువంటి తక్కువ ఖర్చు సాంకేతిక పరిజ్ఞానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తే ప్రజల్లో ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగం వేగంగా పెరుగుతుంది.

ప్రతి గ్రామం వంటగ్యాస్ విషయంలో స్వయం సమృద్ధి సాధిస్తే అది సుస్థిరాభివృద్ధికి బలమైన పునాది అవుతుంది. బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణం, నిర్వహణ, మరమ్మతుల ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. అంతేకాకుండా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయి.

అందువల్ల ఎల్‌పీజీపై ఆధారపడే ప్రస్తుత విధానాన్ని క్రమంగా తగ్గిస్తూ బయోగ్యాస్, సోలార్, విద్యుత్ వంట వ్యవస్థలను సమగ్రంగా ప్రోత్సహించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగాలి. ఇంధన స్వావలంబన కేవలం ఆర్థిక అవసరం మాత్రమే కాదు, దేశ భద్రతకు, పర్యావరణ పరిరక్షణకు, గ్రామీణాభివృద్ధికి కూడా అత్యంత కీలకమైన అంశం.



- సిద్ధగౌని సుదర్శన్
సెక్రటరీ, తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్,
97017 03684
హైదరాబాద్

"డోనాల్డ్ ట్రంప్, నెతన్యాహు నియంతల యుద్ధ నేరాలు

# ఇరాన్ వీరోచిత పోరాటం

## ప్రపంచ మీడియా బానిసత్వం



చరిత్రలో తొలిసారి, ప్రపంచ వార్తా సంస్థలు తవ
పత్రికలు, వార్తా ఛానళ్ళ సంపాదకులు తాము కూ
నుషులమే. తమకు కూడా మానవత్వం ఉంది అని
చాలా ఆలస్యంగా గుర్తించి కనీసం ఇప్పుడైనా సత్యం వైపు, ధర్మం వైపు నిలబడతాం అనే వైఖరులు తీసుకోవడం హర్షణీయం. ఈ విషయంలో ఈ మీడియా సంస్థలు ఆఖరి క్షణం వరకు ఈ ప్రపంచానికి నిజాలు చెప్పాలా! వద్దా!? అనే సందిగ్ధంలో ఊగిసలాడి, అనేక సార్లు తమ కళ్ళను, ఆత్మను చంపుకొని సంకోచంలో పడ్డాయి.

మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇది ఒక అపూర్వమైన సంఘటన. ఒక వైపు కాల్పుల విరమణపై వస్తున్న నివేదికలు ఓ నిస్సహాయతను కలిగిస్తే, మరొక వైపు ఇరాన్ పూర్తి విధ్వంసం గురించి డొనాల్డ్ ట్రంప్ చేసిన దూకుడు వ్యాఖ్యలు, అశ్లీలంతో కూడిన పిచ్చి కూతలు ప్రపంచాన్ని కుదిపేశాయి. ఈ సందిగ్ధత ఒక్క మీడియాకు మాత్రమే పరిమితం కాలేదు. ఇది నేటి అంతర్జాతీయ సంబంధాల్లో నైతికత, బాధ్యత, శక్తి రాజకీయాల (పవర్ పాలిటిక్స్) మధ్య సంఘర్షణను తెరపైకి లాగింది.

**ముందుగా, డోనాల్డ్ ట్రంప్ సైనిక వ్యూహం గురించి చూద్దాం:**

గత కొద్ది రోజులుగా అమెరికా అధ్యక్షుడు సోషల్ మీడియాలో చేసిన పోస్టులు, విచ్చలవిడిగా చేసిన వ్యాఖ్యలు స్పష్టమైన అతని ఉద్దేశాన్ని చూపిస్తున్నాయి. "మొత్తం ఇరాన్ నాగరికత చనిపోతుంది" అనే బెదిరింపు నుండి, ఆ తర్వాత రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించడం వరకూ ప్రయాణం చాలా ఆందోళనకరంగా సాగింది. మానవత్వం కలిగిన వారు ఎవరూ చివరి గడియ వరకు నిద్ర పోలేదు. ఇరాన్ లోని 13,000 కు పైగా లక్ష్యాలను ఛేదించిన అమెరికా, హోర్ముజ్ జలసంధిని తెరవాలనే షరతుతో చర్చలకు సుముఖత చూపడం, ఇది ఒత్తిడి వ్యూహమా లేక అసలు శాంతి ప్రయత్నమా అనే సందేహాన్ని మిగిల్చింది. మార్జోరీ టేలర్ గ్రీన్ వంటి తన స్వంత మిత్రపక్షాల నుండే 25 వ, సవరణను ప్రస్తావిస్తూ నిరసనలు రావడం గమనార్హం . ఇది అమెరికా లోని అంతర్గత విభేదాలను మాత్రమే కాక, ఒక ప్రపంచ నాయకుడి మానసిక స్థిరత్వంపై తీవ్రమైన సందేహాలను, ప్రశ్నలను లేవనెత్తింది.

ఈ సంక్షోభంలో అత్యంత దారుణమైన సంఘటనలు గాజాలో కనిపిస్తుంది. అక్కడ అమాయక పౌరులు రెండు వైపుల మధ్య చిక్కుకున్నారు. ఐక్యరాజ్యసమితి చేతకాని తనంతో రూపొందించిన నివేదికల ప్రకారం, 2023 అక్టోబరు 7 నుండి ఇప్పటివరకు గాజాలో 72,000 మందికి పైగా పాలస్తీనీయులు మరణించారు. 1,71,000 మంది గాయపడ్డారు. వీరిలో ఎంతో మంది మహిళలు, పిల్లలు, వృద్ధులు, వైద్య సిబ్బంది ఉన్నారు. మరోవైపు, పశ్చిమ ఒడ్డున స్థిరనివాసులపై దాడులు విపరీతంగా పెరిగాయి. కేవలం ఒక్క మార్చి నెలలోనే 200కు పైగా దాడులు జరిగాయి. అంటే, సుమారు రోజుకు ఆరు దాడుల చొప్పున . నివాస గృహాల కూల్చివేతలు, మౌలిక సదుపాయాల విధ్వంసం, ప్రాణాంతకమైన ఆహారం,తాగు నీటి కొరత స్థానికులను అంతుచిక్కని దురవస్థలోకి నెట్టేశాయి. ఇది యుద్ధం కాదు, ఇది ఒక ఘోరమైన మానవతా విపత్తు.

ఈ పరిస్థితిలో అంతర్జాతీయ సంఘం మౌనం వహించడం సిగ్గుచేటు. తమ నిస్సహాయతతో ఈ యుద్ధం సృష్టించిన బీభత్సాన్ని సినిమా చూస్తున్నట్లు ఉండిపోయింది. యునైటెడ్ స్టేట్స్ తన మారణాయుధ శక్తిని ఎధేచ్ఛగా ప్రయోగిస్తుండగా, పై,పంచంలో మిగిలిన నాగరిక దేశాలు తమ ఆర్థిక ప్రయోజనాల కోసం , లేదా తమ ఛేవ లేని విదేశాంగ విధానం, దౌత్య సమతుల్యత పేరుతో ఆత్మ వంచన చేసుకుంటూ... నిశ్శబ్దాన్ని వహించాయి. ఈ పాపంలో అందరికీ ఎంతో కొంత మేరకు భాగస్వామ్యం ఉంది.

బీబీసీ వంటి ప్రపంచ ప్రఖ్యాత మీడియా సంస్థలు కూడా ఇరాన్, గాజా మధ్య జరిగిన, జరుగుతున్న దారుణాల దృశ్యాలు, వార్తల కవరేజీలో పక్షపాతంతో అసమతుల్యతను ప్రదర్శించి తమ వృత్తి నైతిక ధర్మాన్ని పాతర వేశాయి. తమకు అవసరమైన చోట ఉద్రేకపూరితమైన కవరేజీ, మరొక చోట నిగూఢమైన మౌనాన్ని వహించి– ఈ డబుల్ స్టాండర్డ్ పాశ్చాత్య మీడియా సంస్కృతిని చాటాయి. తమ మీడియా విశ్వసనీయతను తామే దెబ్బతీసు కొన్నాయి. అమెరికా ప్రభుత్వ నిధులతో నడిచే 'రేడియో ఫ్రీ యూరప్' వంటి సంస్థలపై నియంత్రణ సాధించే ప్రయత్నాలు కూడా స్వేచ్ఛా పత్రికా స్వేచ్ఛపై దాడిగా విమర్శించబడుతున్నాయి.

అయితే ఈ చీకటి మధ్యలో, ప్రతిఘటన యొక్క స్పందన కూడా మనం కొంత మేరకు చూస్తున్నాము. ట్రంప్ దూకుడు వ్యాఖ్యలకు విరుద్ధంగా, ప్రపంచ వ్యాప్తంగా సాధారణ ప్రజలు, యువతీ, యువకులు , వృద్ధులు వేలాదిగా, లక్షలాదిమంది వీధుల్లోకి వచ్చారు. ఇరాక్ లోని బాగ్దాద్ నుండి జపాన్ లోని టోక్యో వరకు, అమెరికాలో ప్రతి రాష్ట్రంలో కొవ్వొత్తులతో, ప్లకార్డ్స్ చేతపట్టుకొని నడి వీధుల్లో ఇరాన్ కు మద్దతుగా... అమెరికన్ దురాక్రమణకు వ్యతిరేకంగా ఆందోళనలు, నిరసనల కార్యక్రమాలు అనేకం జరిగాయి . ఇరాక్ లో లక్షలాది మంది ప్రజలు "నో, నో టు ఇజ్రాయెల్, నో, నో టు అమెరికా" అంటూ నినదించారు. అమెరికా లోనే "నో కింగ్స్" ఉద్యమం మరింత వేగాన్ని పుంజుకుంది. దాదాపు 80 లక్షల మంది ఈ నిరసనల్లో పాల్గొన్నారని ఒక అంచనా . మరో ముఖ్యమైన పరిణామం ఏమిటంటే, అరబ్ ప్రపంచంలో కూడా అమెరికా యొక్క ఇమేజ్ తీవ్రంగా దెబ్బతింది. ప్రిన్స్టన్ విశ్వవిద్యాలయం నిర్వహించిన సర్వేల ప్రకారం, చైనా, రష్యాల పట్ల ప్రజల వైఖరి మెరుగుపడింది. ప్రజలు ఇకపై అమెరికాను అంతర్జాతీయ చట్టాలను అనుసరించే నాయకుడిగా చూడటం లేదు . ఇది ఒక కీలకమైన జియో–రాజకీయ మార్పుగా... ఈ పరిణామాలను చూడాలి.

చివరిగా, ప్రస్తుత పరిస్థితి "సాధారణమైన" యుద్ధం కాదు. ఇది ఒక నైతిక సంక్షోభం. ట్రంప్ యొక్క అనిశ్చిత వైఖరి, అంతర్జాతీయ సంఘాలు, సంస్థలు, సామాజిక వ్యవస్థలు, కొందరు మేధావులు తమ నిష్క్రియాత్మకతను చాటుకున్నారు. అమాయకుల మృత్యువు ఒక ప్రమాదకరమైన త్రిభుజాన్ని సృష్టిస్తున్నాయి. కాల్పుల విరమణ నివేదికలు స్వాగతార్హమే అయినా, శాశ్వత శాంతి కోసం నిజమైన నాయకత్వం, స్థిరమైన దౌత్యం, అలాగే పౌరుల మాన, ప్రాణాలను అన్నింటికంటే ఎక్కువగా విలువైనవిగా చూసే ప్రపంచ వ్యవస్థ అవసరం. ఆలస్యంగా అయినా, ప్రపంచ ప్రతిఘటన ఈ అమెరికన్ దుష్ప్రవర్తనకు వ్యతిరేకంగా బయటపడాల్సిన అవసరం ఉంది. మౌనం ఇకపై ఒక ఎంపిక కాదు; అది ఒక తీవ్రవాదానికి ఒక సంకేతం అవుతుంది.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.



# శిక్ష పడాలి! కానీ.... అది 'మరణ శిక్ష' కాకూడదు!

తమిళనాడు 'తండ్రీకొడుకుల లాకప్ డెత్' కేస్ లో తొమ్మిది మంది పోలీసులకి 'మరణ శిక్ష' పడింది. జయరాజ్, బెన్నిక్స్ తండ్రీ కొడుకులు. తమిళనాడు, తూత్తుక్కుడి లోని 'సాత్తాన్‌కుళం' లో 'మెడికల్ షాప్' వాళ్లది. 2020 జూన్ నెలలో ' లాక్ డౌన్లో' వాళ్ళు మెడికల్ షాప్ తీసి పెట్టారు. ఇదే వాళ్ళు చేసిన ఘోర నేరం. ఇద్దర్నీ పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చారు. మామూలుగా అయితే ఇంకోసారి తీయకుండా సాయంత్రం దాకా స్టేషన్లో కూర్చో బెట్ట వొచ్చు. లేదా ఎంతో కొంత ఫైన్ వేయవొచ్చు. కానీ ఇవేవీ పోలీసులు చేయలేదు. వాళ్ళను కొట్టారు. ఎలా కొట్టారు అంటే చచ్చిపోయేవరకూ కొట్టారు. తగలారని చోట తగిలి చచ్చి పోయిన సందర్భం కాదిది. తగలాలనే కొట్టారు. 'మల్టిపుల్ ఇంజురీష్ ' మెడికల్ భాషలో అయితే– 'రెక్టల్ ఏరియా' అంటే మలద్వారం దగ్గర, 'టెస్టికల్ ఏరియా' అంటే వృషణ భాగం దగ్గర, కిడ్నీల దగ్గర ఇంకా అనేక చోట్ల లాఠీలతో కొట్టారు. లోపలా, బైటా ఒకేటి బ్లీడింగ్. 'ట్రామాటిక్ షాక్' అంటే 'అపస్మారక స్థితి' లోకి ఆ తండ్రీ కొడుకులు వెళ్లి పోయారు. హాస్పిటల్లో చనిపోయారు. ఇంతకీ వాళ్ళు చేసిన ద్రోహం మెడికల్ షాప్ (బ్రాందీ షాప్ కూడా కాదు) తెరవడం.

ఇంతకన్నా కరోనా చేతిలో చనిపోవడమే మంచిది. అది మనిషిని ఇంత హింసాత్మకంగా చంపలేదు. ఊపిరితిత్తుల్లో చేరి ఊపిరి తీసేది. దాని కి తెలిసిన హింస అంత వరకే. కానీ పోలీసు హింస అలాంటిది కాదు; ఈ తండ్రీకొడుకుల 'మరణ ఉదాహరణ' చాలు దాని తీవ్రతనూ, దాని అమానుషత్వాన్నీ కొలవడానికి!

సాత్తకులం పోలీసులు ఎప్పటిలాగే అందరి పోలీసుల్లాగే అబద్ధం చెప్పారు.

'వారు అరెస్ట్‌కు ప్రతిఘటించారు (రెసిస్టెడ్ అరెస్ట్)' 'స్వల్పంగా బలవంతం (మైల్డ్ ఫోర్స్) చేయవలసి వచ్చింది. 'చిన్న పాటి గాయాలు మాత్రమే జరిగాయి.' అంటూ 'ప్రాథమిక సమాచార నివేదిక' ను అబద్ధాలతో నింపారు. ప్రతీ 'కస్టోడియల్ డెత్' లోనూ పోలీసులు మొదట ఇలాగే రాస్తారు. వీళ్ళూ అలాగే రాశారు. ప్రజల్లో ఆగ్రహమూ, ఆందోళనా పెరిగాయి. ఇదంతా గ్రహించిన మద్రాస్ హై – కోర్టు దీన్ని 'సుమోటో' గా తీసుకుంది. సాత్తంకులం మెజిస్ట్రేట్ అయిన 'రేఖా రేవతి' ని నియమించి జ్యుడీషియల్ ఎంక్వైరీ ని వేసింది. ఆ తరువాత ఎఫ్.ఐ.ఆర్ మారింది. ఇండియన్ పీనల్ కోడ్ లోని 302 (హత్య), 342 (అక్రమ నిర్బంధం), 201 (సాక్ష్యాల నాశనం) కింద కొత్త సెక్షన్లతో కేస్ ని మళ్లీ కట్టారు. మద్రాస్ హై కోర్టు 'ఈ కేస్ ని నిష్పాక్షికంగా దర్యాప్తు చెయ్యమంటూ' సి. బి. ఐ కి అప్పజెప్పింది. సీ బి ఐ కూడా ఆ పనిని సవ్యంగానే చేసింది. మనకు తెలిసి ఇంత నిష్పాక్షికంగా ఆ సంస్థ ఎప్పుడూ ఇలా పని చేసి వుండక పోవచ్చు.

చనిపోయింది నక్సలైట్లు కాదు; ఇస్లామిక్ తీవ్రవాదులు కాదు; వీరప్పన్ అంతకన్నా కాదు; పోనీ ఎల్. టీ. టీ. తీవ్రవాదులు కూడా కాదు. అలాంటి వాళ్ళు పోలీసుల చేతిలో చని పోయినప్పుడు దాన్ని 'వట్టి పోలీస్ హత్య' గా మాత్రమే చూడలేము. దాన్ని 'రాజ్య హత్య' గానే పరిగణిస్తాము. అలాంటి రాజ్య హత్యలు జరిగినప్పుడు ఏ 'ఇనిస్టిట్యూట్లూ' ఇంతగా స్పందించవు. చూసి చూడనట్లుగానే వుంటాయి.

ఇది పౌరుల పైన జరిగిన 'పోలీస్ హత్య'. ఆ చనిపోయిన వాళ్ళు ఏ దొంగలో, రేపిస్టు లో లేదా వ్యవస్థిత నేరగాళ్లో అయినప్పుడు వాళ్ళు పోలీస్ కస్టడీలో వున్నా, జ్యుడీషియరీ కస్టడీలో వున్నా వాళ్ళ మీద జరిగే పోలీస్ హత్యల కి ప్రజల్లో పెద్దగా నిరసన రాదు. ఒక వేళ వచ్చినా ఏ వ్యవస్థా దోషుల్ని (పోలీసుల్ని) శిక్షించిన సందర్భాలు ఉండవు.

కానీ ఈ తండ్రీ కొడుకుల హత్య కి ప్రజల్లో విపరీతమైన నిరసన వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి ఎడప్పడి పలని స్వామి సస్పెన్షన్, ఎక్స్ గ్రేషియాతో ఆ నిరసనల్ని ఆపలేమని తనకి అర్థమయ్యింది. ప్రజల్లో పెల్లుబికిన ఈ నిరసన వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుందని గ్రహించీ ఈ కేస్ ని సీరియస్ గా తీసుకోవలసి వచ్చింది.ఆ రోజు స్టేషన్లో ఉన్న మిగిలిన సిబ్బంది చేత సాక్ష్యం చెప్పించింది. దాని ఫలితంగా తొమ్మిది మంది పోలీసు లకి 'మరణ శిక్ష' పడింది. కారణాలు ఏవైనా ఈ శిక్ష 'పోలీస్ హింస' కి ఒక జవాబు ను ఇచ్చినట్లే. భయాన్ని కలిగించినట్లే.

ఐతే సమస్య ఇక్కడితో ముగిస్తే బాగుణ్ను. కానీ ముగియలేదు. అది ఇంకో సమస్యను ముందుకు తెచ్చింది. నేరానికి శిక్ష అనేది మానవీయంగా ఉండాలి. మరణ శిక్షలో మానవీయత లేదు. జీవించే హక్కు లేదు. అది ఇంకో హత్య. హత్యకు హత్య ఎన్నటికీ జవాబు కాదు. అది నాగరికత కూడా అనిపించుకోదు. ఆ తండ్రీ కొడుకుల్ని ఆ తొమ్మిది మంది పోలీసులు చంపేశారు; చాలా క్రూరంగా. అంతే క్రూరంగా ఆ తొమ్మిది మందిని ఇప్పుడు మద్రాస్ హై కోర్టు చంప బోతుంది. 'ఆదిమ ప్రతీకార నీతికి ఆఖరి అవశేషం మరణ శిక్ష' అని బాలగోపాల్ గారు అన్నారు. అంతే కాదు; 'అసలా శిక్షే ఒక నేరం' అని కూడా ఆయన అన్నారు. 'చట్టానికి చంపే హక్కు వుండకూడదు. చనిపోయిన వారిలో నిర్దోషులు వుంటే వాళ్ళు ఇంక తిరిగి రారు.' ఇలాంటి వాదాలతో మానవ హక్కుల సంఘాలు మరణ శిక్షల్ని వ్యతిరేకిస్తున్నాయి. తొమ్మిది మందికీ (ఇంకా అలాంటి క్రూర పోలీసులకీ) తాము ఎంతటి దయా హీనులమో తెలియాలి అంటే వాళ్ళ తలల్ని 'తలారీ' కి అప్పజెప్పడం కాదు; వాళ్లను జీవించనిద్దాము! జీవించినంత కాలమూ శిక్షిద్దాము! దాన్ని 'యావజ్జీవిత శిక్ష' గా మారుద్దాం!

నన్నూరి వేణుగోపాల్
మానవ హక్కుల కార్యకర్త , 98494 49012

## మూఢాచారాల సంకెళ్లను తెంచిన విప్లవ సూర్యుడు

# 'మహాత్మా జ్యోతిరావు పూలే'

భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం, అశాస్త్రీయ ఆచారాల నిర్మూలన కోసం తొలి గళం విప్పిన మహా మనీషి మహాత్మా జ్యోతిరావు పూలే నేడు హేతువాదులు, సైన్సు వాదులు మూఢనమ్మకాల నిర్మూలన కోసం ఏ అజ్ఞానపు చీకట్లతో పోరాడుతున్నారో, దానికి 150 ఏళ్ల క్రితమే పునాది వేసిన హేతువాది ఆయన. కేవలం అక్షరజ్ఞానం మాత్రమే కాకుండా, సమాజంలో పేరుకుపోయిన 'ఆచారాల అంధకారాన్ని' పారద్రోలడమే విద్య పరమార్థమని ఆయన నమ్మారు.నేడు ఏప్రియల్ 11 ఆయన జయంతి సందర్భంగా ఆయన సమాజంలో మూఢనమ్మకాలని ప్రజల నుండి దూరం చేయడానికి అలాగే ప్రజలను చైతన్య పరచడానికి వారు చేసిన సేవలు ఒకసారి స్మరించుకుందాం.

**అజ్ఞానమే అసలైన బానిసత్వం**

"విద్య లేనివాడు వివేకాన్ని కోల్పోతాడు.. వివేకం లేనివాడు అభివృద్ధికి దూరమవుతాడు" అన్నది పూలే సూక్తి. సమాజంలో మూఢనమ్మకాలు ఎలా పుడతాయి? మనిషి ఆలోచనా శక్తిని కోల్పోయినప్పుడు, ప్రశ్నను చంపేసినప్పుడు అశాస్త్రీయత రాజ్యం ఏలుతుంది. పూలే కాలంలో దళితులు, మహిళలు చదువుకు దూరంగా ఉండాలనే మూఢాచారాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. అగ్రవర్ణాల అహంకారాన్ని, పురాణాల పేరుతో సాగే దోపిడీని ఎదిరించడానికి ఆయన సత్యశోధక్ సమాజ్'(సత్య అన్వేషకుల సమాజం) స్థాపించారు.దిని ద్వారా ఎంతో మంది ప్రజలను చైతన్యం చేశారు.

పూలే కేవలం మాటలకే పరిమితం కాలేదు. మూఢనమ్మకాల పేరుతో జరిగే ఖర్చుతో కూడిన ఆచారాలను ఆయన నిరసించారు. బ్రాహ్మణ పురోహితులు లేకుండా వివాహాలు జరిపించి, కొత్త సంప్రదాయానికి తెరలేపారు. "దేవుడిని ప్రార్థించడానికి మధ్యవర్తులు ఎందుకు?" అని ప్రశ్నించి, మతపరమైన మూఢత్వానికి హేతుబద్ధమైన సవాల్ విసిరారు. జంతు బలులు, అంటరానితనం వంటివి మతంలో భాగం కాదని, అవి కొందరు స్వార్థపరులు సృష్టించిన భ్రమలని ఆయన నిరూపించారు.

స్త్రీలను వంటింటికే పరిమితం చేయడం, వితంతువుల తలలు నీలాలు చేయించడం వంటి అమానవీయ ఆచారాలను పూలే తుదముట్టించారు. తన భార్య సావిత్రిబాయి పూలేను చదివించి, దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిని చేయడం ద్వారా ఆచారాల కంటే మానవత్వం గొప్పదని చాటారు. అంటరాని వారు తాగునీరు తాగకూడదనే మూఢాచారాన్ని బద్దలు కొడుతూ, తన ఇంటి వాటర్ ట్యాంకును అందరికీ తెరిచి ఉంచిన సాహసి ఆయన.

నేటి ఆధునిక కాలంలో కూడా మతం, కులం, బాబాల పేరుతో జరుగుతున్న మూఢాచారాలను అరికట్టడమే పూలేకు మనం ఇచ్చే అసలైన నివాళి. సైన్స్ అండ్ టెక్నాలజీ పెరుగుతున్నా, మనుషుల మెదళ్లలో ఇంకా మౌఢ్యం తొలగకపోవడం విచారకరం. 'మూఢనమ్మకాల నిర్మూలన సంఘం' బాధ్యునిగా నా పిలుపు ఏంటంటే.. ప్రతి ఇంట్లోనూ పూలే చూపిన 'సత్య శోధన' జరగాలి. గుడ్డిగా నమ్మడం మాని, శాస్త్రీయంగా ఆలోచించడమే దేశ ప్రగతికి మార్గం,ప్రతి ఒక్కరూ మూఢ నమ్మకాలని ప్రశ్నించాలి. సైన్సు వైపు అడుగులు వేస్తూ జీవించాలి.

గుర్రాల నాగరాజు జర్నలిస్ట్
(MA,PGDJ)
మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం
రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రటరీ
యాదాద్రి భువనగిరి జిల్లా

# బుద్ధుడి ఉద్యమానికి కొనసాగింపే పూలే పోరాటం

భారతదేశ చరిత్రలో 19వ శతాబ్దం ఒక కీలకమైన సంధి కాలం. ఒకవైపు బ్రిటిష్ పాలన, మరోవైపు అంతర్గతంగా కుల వివక్ష, అంటరానితనం, స్త్రీలపై అణచివేత రాజ్యమేలుతున్న తరుణంలో.. అంధకారంలో ఉన్న సమాజానికి జ్ఞానదీపమై వెలిగిన వారు మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయన కేవలం ఒక సంస్కర్త మాత్రమే కాదు, అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక.జ్యోతిరావు పూలే 1827, ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని పుణేలో జన్మించారు. తండ్రి గోవిందరావు, తల్లి విమలాబాయి. ఆయన చిన్నతనంలోనే తల్లిని కోల్పోయారు. ప్రాథమిక విద్య ముగిసిన తర్వాత కుల వివక్ష కారణంగా చదువు ఆగిపోయినప్పటికీ, పరిసరాల్లోని కొందరు మేధావుల ప్రోత్సాహంతో స్కాటిష్ మిషన్ పాఠశాలలో చేరి ఆంగ్ల విద్యను అభ్యసించారు. ఈ విద్యే ఆయనకు పాశ్చాత్య లోకంలోని సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలను పరిచయం చేసింది. జ్యోతిరావు పూలే జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టం సావిత్రిబాయితో వివాహం. ఆమెకు అక్షరాలు నేర్పి, దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. వీరిద్దరి బంధం భార్యాభర్తల సంబంధం కంటే కూడా, ఒకే ఆశయం కోసం పోరాడే ఇద్దరు విప్లవకారుల ప్రయాణంగా సాగింది. పూలే దంపతులు ఎంతటి ఆదర్శవంతమైన భావాలు కలిగిన వారు అటే వివాహనతనం

సొంత బిడ్డలని కూడా కనకుండా, సమాజమే తమ బిడ్డలుగా భావించి ఒక బ్రాహ్మణ వితంతువుకు పుట్టిన పసి బాలుడిని దత్తతగా తీసుకొని పెంచి పెద్ద చేశారు.

"విద్య లేనివాడు విజ్ఞానాన్ని కోల్పోతాడు, విజ్ఞానం లేనివాడు నీతిని, నీతి లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు" అని నమ్మిన పూలే, విద్యను అగ్రవర్ణాల గుత్తాధిపత్యం నుండి విడిపించాలని కంకణం కట్టుకున్నారు. అందుకోసమే బాలికల పాఠశాల 1848 లో పుణేలోని భిడేవాడలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు. అంటరాని వారిగా చూడబడుతున్న దళితుల కోసం, వెనుకబడిన తరగతుల పిల్లల కోసం ప్రత్యేక పాఠశాలలను నెలకొల్పారు. దీనివల్ల ఆయన సామాజిక బహిష్కరణకు గురయ్యారు, స్వంత తండ్రి ఇల్లు వదిలి వెళ్లమన్నా వెనకాడలేదు. సత్యశోధక్ సమాజ్ (Truth Seekers Society) 1873 సెప్టెంబర్ 24 న పూలే 'సత్యశోధక్ సమాజ్'ను స్థాపించారు. ఇది ఒక



శక్తివంతమైన సామాజిక ఉద్యమంగా మారింది. పురోహిత వర్గాల దోపిడీ నుండి సామాన్యులను రక్షించడం, హేతుబద్ధమైన ఆలోచనలను పెంపొందించడం. బ్రాహ్మణ పురోహితులు లేకుండా పెళ్లిళ్లు చేయడం, విగ్రహారాధనను వ్యతిరేకించడం వంటి విప్లవాత్మక మార్పులు తెచ్చారు.దళితులను అంటరానివారుగా చూడటాన్ని పూలే తీవ్రంగా నిరసించారు. మానవత్వానికి మచ్చగా భావించే ఈ ఆచారాన్ని రూపుమాపడానికి ఆయన తన ఇంటిలోని నీటి కుంటను (ఙతీఱఅఅఎఱఅస్త్ర ఝవతీ్ఖఱఅ) అంటరాని వర్గాల కోసం తెరిచారు. ఆ రోజుల్లో ఇది ఒక సంచలనాత్మక చర్య. విద్య అంటే జీవన ఉపాధి కోసం కాదు తరతరాలుగా సమాజంలో అణగారిన వర్గాలని సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా ఎవరు దోపిడీ చేస్తున్నారో తెలుసుకొని అందుకు ప్రతి చర్యగా ఆత్మ గౌరవంతో జీవించడం కోసం అణగారిన వర్గాలకి సాంస్కృతిక శత్రువులు ఎవరో మిత్రులు ఎవరు తెలుసుకొని స్వశక్తితో స్వధర్మంతో స్వరాజ్యం లో జీవించాలని గొప్ప విప్లవాత్మక సందేశాన్ని ఇచ్చారు.

పూలే కేవలం విద్యకే పరిమితం కాలేదు, వితంతువు మహిళల దుర్భర స్థితిని చూసి చలించిన ఆయన, వితంతు పునర్వివాహాల కోసం కృషి చేశారు.అప్పట్లో సమాజం వల్ల మోసపోయి, గర్భవతులైన వితంతువులు ఆత్మహత్య చేసుకోకుండా లేదా శిశువులను చంపకుండా ఉండటానికి 'శిశు రక్షణ కేంద్రాన్ని' స్థాపించారు. బ్రిటిష్ ప్రభుత్వం విధిస్తున్న అధిక పన్నుల నుండి రైతులను రక్షించడానికి అనేక పోరాటాలు చేశారు.ఆయన తన రచనల ద్వారా సామాజిక వ్యవస్థలోని లోపాలను ఎండగట్టారు.

గులాంగిరి (1873): కుల వ్యవస్థలోని అన్యాయాలను అమెరికాలోని నల్లజాతీయుల బానిసత్వంతో పోలుస్తూ రాసిన అద్భుత గ్రంథం.రైతు కన్నీరు (రాష్ట్రవ్ఝితీఝఎష్ఝు ాాంబ): వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపై వివరణ. 1888లో ప్రజలు ఆయనను 'మహాత్మా' అని పిలుచుకున్నారు. ఆయన ఆలోచనా దృక్పథం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిని ఎంతగానో ప్రభావితం చేసింది. అందుకే అంబేద్కర్ పూలేను తన గురువు ప్రకటించుకోవడమే కాకుండా, పులే ఆశయాలని భారత రాజ్యాంగంలో పొందుపరిచాడు. అంతిమంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఒక వ్యక్తి కాదు, ఒక యుగకర్త, కారణజన్ముడు. ఆయన నిర్మించిన సమసమాజ పునాదుల మీదనే నేటి ఆధునిక భారతదేశం నిలబడి ఉంది. 2026లో ఆయన జయంతి జరుపుకుంటున్న వేళ, కులరహిత, వివక్ష లేని సమాజం కోసం పని చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన ఘనమైన నివాళి."సత్యం వైపు నిలబడటం కష్టమే కావచ్చు, కానీ అది మాత్రమే సమాజాన్ని విముక్తి చేస్తుంది" అని మహాత్మా జ్యోతిరావు పూలే భావించేవారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ స్వలాభం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే పేరును వాడుకోకుండా, పూలే దంపతులకు సమాజానికి చేసిన సేవలకి గాను భారత రత్న అత్యున్నత పురస్కారం ఇవ్వాల్సిన మానవతా నైతిక బాధ్యత నేటి కేంద్ర ప్రభుత్వం పై ఉన్నది. అంతేకాకుండా మహాత్మా జ్యోతిరావు పూలే ఆశించినటువంటి కుల మత వర్గ రహిత సమ సమాజాన్ని నిర్మించి నేడు ప్రభుత్వాలు పూలే ఆశయ సాధన పట్ల ఉన్న చిత్తశుద్ధిని నిబద్ధతని చాటుకోవాలి. అదే మహాత్మా జ్యోతిరావు పూలే గారికి ఇచ్చే నిజమైన గౌరవానికి నిదర్శంగా భావించాలి.

పుల్లెంల గణేష్
(సోషల్, పొలిటికల్ ఏనాలిస్ట్)
9553041549

# జోగులాంబ గద్వాల జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం

- ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ
- ద్రవ పదార్థాలు అధికంగా తీసుకోవాలి
- వడదెబ్బకు గురైతే తగిన చికిత్స అవసరం
- జాగ్రత్తలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** భారత వాతావరణ శాఖ హైదరాబాద్ వారి సూచనల ప్రకారం రాబోయే మూడు రోజులలో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉన్నందున, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో నేటి నుండి 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ప్రజలు తగినంతగా ద్రవ పదార్థాలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని, దాహం లేకపోయినా తరచుగా నీరు తాగాలని సూచించారు. ఓఆర్ఎస్ ద్రావణం, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు, ఉప్పు-చక్కెర ద్రావణం వంటి ద్రవాలు తీసుకోవడం మంచిదన్నారు. ఇంటి వద్ద ఓఆర్ఎస్ తయారీ కోసం ఒక లీటర్ తాగునీటిలో ఆరు టీ స్పూన్లు చక్కెర, అరకప్పు టీ స్పూన్ ఉప్పు కలిపి బాగా కలపాలని తెలిపారు. ప్రయాణాల సమయంలో తప్పనిసరిగా తమ వెంట తాగునీటిని తీసుకెళ్లాలని చెప్పారు. పుచ్చకాయ, ఖర్బూజ, కమలాలు, ద్రాక్ష, అనాసపండు, దోసకాయలలో నీటి శాతం అధికంగా ఉన్నందున ఇలాంటి సీజనల్ పండ్లు, కూరగాయలు తినాలని సూచించారు.

ఎండలో బయటకు వెళ్లేటప్పుడు సన్నగా ఉండే లైట్ కలర్ కాటన్ దుస్తులు ధరించాలని, తలకు గొడుగు, టోపీ, తువాలు వంటివి వినియోగించి ఎండ తగలకుండా చూసుకోవాలన్నారు. బయటకు వెళ్లేటప్పుడు చెప్పులు ధరించడం అవసరమని పేర్కొన్నారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండి, గాలి సరఫరా ఉన్న చల్లని ప్రదేశాలలో ఉండాలని తెలిపారు. ఉదయం, సాయంత్రం సమయాల్లోనే బయట పనులు చేసుకోవాలని, వంటగదిలో తగినంత గాలి ప్రసరణ ఉండేలా చూసుకోవాలని చెప్పారు. టీవీ, రేడియో, పత్రికల ద్వారా ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లకూడదని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఇంట్లోనే నీడ పట్టున ఉండాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో వంట చేయడం కూడా తగ్గించాలని సూచించారు. మద్యం, టీ, కాఫీ, సోడా వంటి పానీయాలు మరియు అధిక చక్కెర కలిగిన పానీయాలు తీసుకోకూడదన్నారు. అధిక ప్రోటీన్, ఉప్పు, మసాలా, ఆయిల్ ఉన్న ఆహారాలను తగ్గించి, సాధారణ ఆహారాన్ని తీసుకోవాలన్నారు. హీట్ వేవ్ కారణంగా వికారం, వాంతులు, వేడిగా మరియు పొడిగా ఉన్న చర్మం, శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ వరకు పెరగడం, తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, మూర్ఛ, కండరాల బలహీనత, గుండె వేగంగా కొట్టుకోవడం, వేగంగా శ్వాస తీసుకోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చని తెలిపారు. అలాగే గందరగోళం, ఆందోళన, అసహనం, అసమతుల్యత, ఫిట్స్, కోమా వంటి మానసిక మార్పులు కూడా కలగవచ్చని పేర్కొన్నారు. ఈ లక్షణాలలో ఏవైనా కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందాలని సూచించారు. అధిక మాంసకృతులు కలిగిన ఆహారాన్ని తినవద్దన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక పడకలు, ఐవీ ద్రావణాలు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచిందని తెలిపారు. అలాగే ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. పని ప్రదేశంలో యజమానులు తమ కార్మికుల కోసం చల్లని తాగునీరు, ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అదనపు కార్మికులను తీసుకుని ఉన్న కార్మికులపై పని భారాన్ని తగ్గించవచ్చన్నారు. గర్భిణీ కార్మికులు, అనారోగ్యంతో ఉన్న కార్మికులు వేడిలో పనిచేయడం గురించి వైద్యులతో చర్చించాలన్నారు. అస్వస్థతకు గురైన వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. వడదెబ్బకు గురైన వారికి శరీర ఉష్ణోగ్రత పెరగడమే కాక ఆందోళన, కండరాల బలహీనత, వికారం, వాంతులు, హృదయ స్పందన పెరగడం, వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే ఎండలో పనిచేయకూడదన్నారు. వడదెబ్బ తగిలిన వారిని చల్లని ప్రదేశానికి తీసుకెళ్లి, నీటితో శరీరాన్ని తుడవాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తులకు చికిత్స అందించేందుకు 108 కు ఫోన్ చేయవచ్చన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తరపున సంబంధిత శాఖల అధికారులు వైద్య సేవలు అందిస్తారన్నారు. జిల్లావాసులు ఈ సలహాలు, సూచనలను పాటించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఇక్రిసాట్ కాలనీలో కలెక్టర్ ప్రావీణ్య పర్యటన



**రామచంద్రాపురం, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఇక్రిసాట్ ఫెన్సింగ్ ఏరియా కాలనీని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవిణ్య శుక్రవారం సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో భాగంగా ఇళ్ల కూల్చివేత, అపార్ట్‌మెంట్‌ల నిర్మాణ ప్రతిపాదనపై కాలనీ వాసుల అభిప్రాయాలను ఆమె స్వయంగా తెలుసుకున్నారు. కాలనీ ప్రజలు మాట్లాడుతూ గతంలో జీఓ 58, 59ల ద్వారా తమ ఇళ్లకు రెగ్యులరైజేషన్ పట్టాలు పొందినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ఆర్థిక సహాయం తమకు ఉన్న ఇళ్ల అభివృద్ధికే అందించాలని కోరుతూ, ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకత వ్యక్తం చేశారు. రైల్వే లైన్ విస్తరణలో ఇళ్లు కోల్పోయిన 221 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పటికీ కేటాయించలేదని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఇళ్లు కోల్పోయిన కుటుంబాలు సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అప్పట్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని కోరారు. అలాగే ప్రస్తుతం నివసిస్తున్న ఇళ్లను కూల్చివేయకుండా, ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ వారికి నష్టం కలగకుండా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి కాలనీలో ఇంటి పన్ను విధింపుపై సమస్యలను ప్రస్తావించారు. ప్రజల నుంచి వినిపించిన సమస్యలపై కలెక్టర్ ప్రవిణ్య సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**మల్కాజిగిరి, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మౌలాలి డివిజన్‌లో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో 29 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన రోడ్డు నిర్మాణపు పనులకు, లక్ష్మీ నగర్‌లో 9 లక్షల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాలనీల్లో డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలు లేకుండా ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని, నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డివిజన్‌లోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్, నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేపీసీ వెంకన్న, ఏకే మురుగేష్, చిన్న యాదవ్, శ్రీధర్ గౌడ్, అమీనుద్దీన్, ఉస్మాన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, మారుతి ప్రసాద్, మారేడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేష్, జోగు శీను, దినేష్, నవాబు, సాయికిరణ్, హబీబ్, గణేష్, మురళి నాయుడు, హరీష్ రెడ్డి, నర్సింగరావు, ఫరీద్, సురేష్, బాలకృష్ణ, పేపర్ శీను, బంగారు మల్లేష్, అరుణ్, వినీత్ మరియు స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాల నిర్మూలనకు సీసీ కెమెరాలు తప్పనిసరి

- హుస్నాబాద్ ఏసిపి ఎస్. సదానందం
- హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. శ్రీను



**కోహెడ, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** నేరాల నిర్మూలన కు సీసీ కెమెరాల అవసరం తప్పనిసరి అని హుస్నాబాద్ ఏసీపి సదానందం అన్నారు. శుక్రవారం కోహెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండలములోని అన్ని గ్రామాల సర్పంచులు ,ఉప సర్పంచులు, ఇతర నాయకులు వ్యాపారవేత్తలు, ముఖ్యమైన వ్యక్తులతో సురక్ష నేత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో నేరాలను నిర్మూలించవచ్చని, గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో ఎవరైనా నేరాలకు పాల్పడితే వెంటనే చేదించేందుకు వీలుంటుందని ఏసీపీ సదానందం అన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి మాట్లాడుతూ సీసీ కెమెరాలు రాత్రి పగలు అని తేడా లేకుండా నిరంతరం పనిచేస్తాయని, రక్షణ కోసం గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన సులువుగా తెలుసుకోవడానికి కేసులను చేధించడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సర్పంచులు, ఇతర నాయకులు, వ్యాపారవేత్తలు ఆర్థికంగా వున్న వ్యక్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు తోడ్పడాలని అందరూ కలిసికట్టుగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఏసిపి, సి ఐ శ్రీను అన్నారు.

### యువతీ యువకులకు సువర్ణావకాశం

సిద్దిపేట జిల్లా వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సత్సంకల్పంతో, సిద్దిపేట పోలీసు యంత్రాంగం సురక్ష సిద్దిపేట లో భాగంగా సిద్దిపేట పోలీస్ ఉద్యోగ మిత్ర పేరుతో ఒక భారీ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తోందని అన్నారు. ఈ ముందడుగు కార్యక్రమం ద్వారా జిల్లాలోని అర్హులైన యువతీ యువకులకు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు పొందే సువర్ణావకాశాన్ని కల్పిస్తున్నట్లుతెలిపారు. మండలంలోని యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ అవకాశాలను పొందవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఇతర నాయకులు, వ్యాపారవేత్తలు, సూచనలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగముగా కోహెడ కు సంబంధించిన సీసీ కెమెరాల ఏర్పాటుకు కోహెడలోని సర్పంచ్, ఇతర నాయకులు, వ్యాపారవేత్తలు అన్ని సంఘాల వారు కలిసి మొదటగా 2 లక్షల 10 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్, వ్యాపారస్తులు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐటిసి సన్‌ఫీస్ట్ ఫార్మాలైట్ షుగర్ ఫ్రీ కుకీస్ ఆవిష్కరణ

**ఖైరతాబాద్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** బెటర్ ఫర్ యు బిస్కెట్ల శ్రేణి ఐటిసి ఫుడ్స్ నుండి వచ్చే ఐటిసి సన్‌ఫీస్ట్ ఫార్మాలైట్, సరికొత్త షుగర్ ఫ్రీ కుకీస్ శ్రేణి ప్రారంభంతో తన పోర్ట్?ఫోలియోను విస్తరిస్తున్నట్లు ఐటిసి లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ విభాగ హెడ్ సూర జ్ కథూరియా శుక్రవారం నగరంలో విడుదల చేసి న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటిసి ఫుడ్ సైన్సెస్ హెడ్ డాక్టర్ శాంతను దాస్ తోకలసి అయన మాట్లాడుతూ ఈ ప్రారంభం ఐటిసి 'హెల్ప్ ఇండియా ఈట్ బెటర్' ఆశయానికి అనుగుణంగా ఉంటుం దని అన్నారు. రుచి, ఆనందాల విషయంలో ఎలాం టి రాజీ లేకుండా తాము రోజూ తీసుకునే చిరు తిళ్ళలో చక్కెర గురించి పునరాలోచన చేసే విని యోగదారుల కోసంఈ కొత్త శ్రేణి తయారు చేశామన్నారు. ఈ శ్రేణి, చాకో నట్ కుకీస్, హేజెల్ నట్, ఓట్స్ కుకీస్ అనే రెండు రుచికరమైన రకాలను ప్రవేశ పెడుతోందని అన్నారు. ఇది అధిక ప్రోటీన్ వనరు, ఎలాంటి ట్రాన్స్-ఫ్యాట్ ఉండదు, అలాగే హేజిల్ నట్, ఓట్స్ రకము లాక్టోస్ రహితమైందని అన్నారు. షుగర్ ఫ్రీ కుకీస్ శ్రేణి ప్రారంభంతో గొప్ప సంతృప్తికరమైన కుకీ అనుభవాన్ని అందిస్తూనే, గిల్ట్ ఫ్రీ స్నాకింగ్ కొరకు పెరుగుతున్న అవసరాన్ని తీరుస్తున్నామని అన్నారు. సన్?ఫీస్ట్ ఫార్మాలైట్ షుగర్ ఫ్రీ కుకీస్ తో వినియోగదారులు ఇష్టపడే రుచి, ఆకృతిని పరిరక్షిస్తూ షుగర్ ఫ్రీ కుకీస్ ను తయారు చేస్తున్నామని అన్నారు.

## యోగ మన జీవితంలో ఒక భాగం కావాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నరసింహ రావు



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకే కాక శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగ దోహదపడుతున్నందున ప్రతి మనిషి జీవితంలో నిత్యం యోగ చేయడాన్ని ఒక భాగంగా చేసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో శుక్రవారం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో హోమియోపతి మరియు ఆయుష్ దినోత్సవ సంబరాల్లో ఉదయం గద్వాల ఐడిఓసి గార్డెన్ లో యోగ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప కానుక యోగ అని, అనేక దేశాల ప్రజలు యోగను సాధన చేస్తుండడం మనకెంతో గర్వకారణం అన్నారు. యోగ ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కొన్నేళ్లుగా ఏటా అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కలిగిస్తోందన్నారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. యోగ శిక్షకులు తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరూ యోగను సాధన చేసేందుకు తమ వంతుగా కృషి చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం ఆరేళ్ల చిన్నారి రష్మిక చేసిన సూర్య నమస్కారాలు, యోగసనాలు అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజు, డిపిఓ శ్రీకాంత్, సర్వే ఏడి నూకరాజు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, యోగ శిక్షకులు, వైద్యాధికారులు, పలువురు వైద్యులు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాస్వామ్య విరుద్ధ పాలన

- ప్రోటోకాల్ పాటించకుండా పథకాలు
- రంజాన్ తోఫా, డబుల్ బెడ్‌రూంలలో అక్రమాలపై ఫిర్యాదు
- న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ కౌన్సిలర్ల వినతి



**తాండూరు, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా స్వామ్య విరుద్ధ పాలనకు పాల్పడుతుందని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు విమర్శించారు..శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్, ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు పేరుతో ఆ పార్టీ కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. తాండూరు మున్సిపల్‌లో ఏకపక్షంగా వ్యవహరించిన పలు పరిణామాలను వినతిపత్రంలో వివరించారు. రంజాన్ పండగ సమయంలో ప్రభుత్వం పంపిణీ చేసిన తోఫాను బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్లతో కాకుండా కాంగ్రెస్ పార్టీ నుంచి ఓడిపోయిన అభ్యర్థులతో పంపిణీ చేయించారని తెలిపారు. పేదలకు పంపిణీ చేయాల్సిన డబుల్ బెడ్ రూంల విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి ఓడిపోయిన అభ్యర్థుల నుంచి విచారణ చేయించి.. వారు సూచించిన వారికే ఇళ్లను కేటాయించేలా యత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజల నుంచి గెలుపొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల పట్ల ప్రజా పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా స్వామ్య విరుద్ధ పాలనకు పాల్పడుతుందని మండిపడ్డారు. మున్సిపల్‌లో ఏ కార్యక్రమం చేపట్టిన ప్రోటోకాల్ పాటించడం లేదని అధికారుల దృష్టికి తెచ్చారు. రంజాన్ తోఫా విషయంలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా డబుల్ బెడ్ రూం విషయంలో పారదర్శకత పాటించేలా చూడాలని డిమాండ్ చేశారు. మున్సిపల్‌లో జరిగే కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించేలా చూసి బీఆర్ఎస్ కౌన్సిలర్లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీ చేపట్టిన పథకాలలో అక్రమాలపై తగిన ఆధారాలు అందించేందుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఈర్షాద్, జావిద్, సురేష్ నాయక్, యోగానంద్, పార్టీ నాయకులు రుద్రుపాటిల్, సంతోష్ గౌడ్, ఎజాజ్, అనంత్ రెడ్డి, సంతోష్ తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి



**ముషీరాబాద్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** అంగన్వాడి టీచర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానాని ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ముషీరాబాద్ నియోజకవర్గం లోని కవాడిగూడ డివిజన్ బండ మైసమ్మ నగర్ కమ్యూనిటీ హాల్ లో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జయసింహ తో కలిసి అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడీ లో చేర్పించి వారి భవిష్యత్తు బాటలు వేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నపిల్లలకు గుడ్లు బాలామృతం, పౌష్టిక ఆహారం అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వల్ల శ్యామ్ యాదవ్, కార్యదర్శి సాయి కృష్ణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వల్లాల శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్, రాజశేఖర్ గౌడ్, వల్లాల రవి, రమణ, నరేష్, సంతోష్, రాములు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్‌లో 346 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు

- యశోద హాస్పిటల్స్ అరుదైన ఘనత
- బ్లడ్ గ్రూప్ భిన్నమైనా విజయవంతమైన ట్రాన్స్‌ప్లాంట్లు
- వైద్యరంగంలో కొత్త దిశ



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** హైదరాబాద్లోని యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ చికిత్స విభాగం అరుదైన రికార్డును నెలకొల్పింది. ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర చక్రవర్తి ఆధ్వర్యంలోని వైద్య బృందం ఇప్పటి వరకు 346 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి, అనేక మంది రోగులకు పునర్జన్మనిచ్చింది. గురు వారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్య నిపుణులు మాట్లాడుతూ, కిడ్నీ మార్పిడిలో తమ బృందం సాధించిన పురోగతిని వివరించారు. సాధారణంగా కిడ్నీ మార్పిడికి రక్త గ్రూప్ సరిపోవడం అత్యవసరమైన అంశం అయినప్పటికీ, యశోద వైద్య బృందం ఏబీఓ-ఇన్కంపెటబుల్ ట్రాన్స్‌ప్లాంట్ విధానంతో రక్త గ్రూప్ భిన్నంగా ఉన్న రోగులకు కూడా విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించి కొత్త మార్గాన్ని చూపింది. వయస్సు కూడా చికిత్సకు అడ్డంకి కాదని నిరూపిస్తూ, 60 ఏళ్లు పైబడిన వృద్ధుల్లో కూడా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను సాఫీగా పూర్తి చేసి వారి జీవితకాలాన్ని మెరుగుపరిచారు. క్లిష్ట పరిస్థితుల్లో అత్యాధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జశ్వంత్ చల్లా మాట్లాడుతూ, కిడ్నీ వైఫల్యంతో బాధపడే రోగులకు డయాలసిస్ తాత్కాలిక పరిష్కారం మాత్రమేనని, కిడ్నీ మార్పిడి ద్వారా వారి జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని పేర్కొన్నారు. "మా బృందం చేసిన 346 ట్రాన్స్‌ప్లాంట్లు కేవలం సంఖ్య కాదు, అంతే సంఖ్యలో కుటుంబాలకు వెలుగునిచ్చిన విజయాలు. బ్లడ్ గ్రూప్ వేరైనా కిడ్నీ మార్పిడి సాధ్యమే అన్న అవగాహన ప్రజల్లో పెరగాలి" అని అన్నారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ సంబంధిత వ్యాధులకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందిస్తూ దేశంలో ప్రముఖ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రంగా ఎదుగుతోంది.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
11 ఏప్రిల్ 2026

# వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** వరి ధాన్యం కొనుగోలుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం వీసి సమావేశ మందిరంలో జిల్లా సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం క్వింటాలు గ్రేడ్ -- ఏ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించిందని, సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొంత ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు భద్ర పరుచుటకు సరిపడా ఏర్పాట్లు చేయాలని, నిబంధనల ప్రకారం రైతులకు గోనె సంచులు ఇవ్వాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుల్, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రములో ఖచ్చితముగా 2 ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడి క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ఒకవేళ ప్యాడి క్లీనర్ లేనిచో ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతుల వద్ద నుండి వరుస ప్రకారం కొనుగోలు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని తెలిపారు. ప్రతి సన్న రకం ధాన్యం సంచి పై ా అక్షరం, సెంటర్ కోడ్ ఎరుపు రంగుతో ఖచ్చితముగా వ్రాసిన తర్వాతనే ధాన్యం నింపాలని, బస్తాలను ఎరుపు రంగు దారంతో కుట్టాలని, దొడ్డు రకం ధాన్యం బస్తాలను ఆకుపచ్చ రంగు దారంతో కుట్టాలని, ఈ సంచులపై ఎటువంటి అక్షరాలు వ్రాయకూడదని తెలిపారు. ధాన్యం రవాణా చేసేటప్పుడు సన్న రకం, దొడ్డు రకం ధాన్యంను వేరు వేరు లారీలలో తరలించాలని తెలిపారు. తూకం జరిపే సమయములో తేమ శాతం 17 మించకుండ ఉండేలా చూసుకోవాలని, పొల్లు, రాళ్ళు మట్టి పెడ్డలు లేకుండా నాణ్యత ప్రమాణాలకి లోబడి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత పూర్తి భాధ్యత కొనుగోలు నిర్వాహకులదేనని, కొనుగోలు జరిపిన వెంటనే సంబశీదిత రైతుకు కొనుగోలు పత్రం తూకం వివరాలతో ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు కొనుగోలు రిజిస్టర్ లో నమోదు చేసి ట్యాబ్ నందు వివరాలు నమోదు చేయాలని, ట్రక్ చిట్‌లో వ్రాసిన రైతుల ప్రకారమే మిల్లులకు ధాన్యం సరఫరాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ట్యాబ్ లో నమోదు చేసిన తరువాత రైతులకు చెల్లింపులు చేయుట కొరకు రైస్ మిల్ ట్రక్ చిట్ రసీదు కాపీ, రైతు కొనుగోలు పత్రం జిల్లా మేనేజర్, పౌర సరఫరా సంస్థ కార్యాలయంలో అందించాలని తెలిపారు. కొనుగోలు సమయంలో ఇతర కేంద్రాల నుండి తీసుకొన్న/పంపిన గోనె సంచుల వివరాలు జాగ్రతగా నమోదు చేసుకొని, ఆ వివరాలను రికాన్సిలేషన్ సమయములో సమర్పించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల వారీగా ధాన్యం కొనుగోలు సమాచారం, రైస్ మిల్లుకు పంపిన ధాన్యం వివరాలు అందించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో ఐకెపి 82, పిఎసిఎస్ 65, మెప్మా 5, ఎఫ్ పి ఓ ఏడు, ఎఎంసి ఒకటి మొత్తం 160 కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్ 1800425000333/1967 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఆరు చెక్ పోస్టులు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డి.ఎస్.పి. లింగయ్య, డి.ఆర్.డి.ఏ. మొగ్గప్ప, అగ్రికల్చర్ అధికారి జాన్ సుధాకర్, సైదులు, డి.సి.ఓ. ప్రసాద్ రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత కోసం క్రీడలపై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి



**నారాయణపేట, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** గ్రామీణ యువత కోసం ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టి పెట్టారని బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు. క్రీడాకారుల నైపుణ్యం వెలికి తీసి వారి సత్తాను ప్రపంచానికి చాటే ఉద్దేశ్యంతోనే ప్రధాని సంసద్ ఖేల్ ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని అన్నారు. శుక్రవారం దామరిగిద్ద మండల కేంద్రంలో ప్రధాని సంసద్ ఖేల్ ఉత్సవాలను ఆయన ఘనంగా ప్రారంబించారు. అనంతరం జరిగిన సభలో నాగురావు నామాజీ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక దేశ క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు. ప్రధాని ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని అన్నారు. దాంతో గ్రామీణ స్థాయిలో ఆణిముత్యాలు ఎందరో ఉన్నారని వారిని వెలికి తీసి ప్రపంచానికి పరిచయం చేయడం కోసమే దేశవ్యాప్తంగా క్రీడలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యం చాటాలని కోరారు. వచ్చే ఏడాది మరింత ఘనంగా పార్లమెంటు పరిధిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ క్రీడా పోటీల్లో క్రీడాకారులు తమ నైపుణ్యం క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్, బిజెపి నాయకులు గోపాల్రావు, లక్ష్మీనారాయణ, ఎస్సీ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం




**మెదక్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంత జీవన శైలి తథ్యమని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శుక్రవారం ఉదయం మెదక్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా యోగా కార్యక్రమం ,ప్రపంచ హోమియోపతి (ఆయుష్ డే)కు జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డి సి హెచ్ఎస్ డాక్టర్ శివ దయాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి వశిష్ట యోగా కేంద్రం ప్రసిద్ధ యోగా గురువులు ఆకుల రవి, పతంజలి యోగ గురువు మనోరంజనితో కలిసి హాజరై కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగా గురువు ఆకుల రవి అధికారులతో ఆసనాలు చేయించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులు పోలీస్ యంత్రాంగం ఆయుష్ సిబ్బంది, క్రీడాకారులు క్రీడాభిమానులతో కలిసియోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ వయో, లింగ భేదం లేకుండా అందరూ యోగాను సాధన చేయాలన్నారు..పురాతన కాలం నుం చి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, మా నవ శక్తులన్నింటినీ ఏకం చేసి ఏకాగ్రత సాధించడం యోగాకే సాధ్యమన్నారు. యోగ అనేది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సాధనంగా గుర్తించబడిందని, రోజువారీ జీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, శరీరానికి శక్తి మరియు మనసుకు ప్రశాంతత లభిస్తాయని, యోగా మన శరీరానికి, మనసుకు సమతుల్యతను అందించే సాధనమని తెలిపారు. యోగా సాధన ద్వారా జీవనశైలిలో మార్పు వస్తుందని, అనేక వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు మరియు వృద్ధులు యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇతర శాఖల అధికారులు పతంజలి, వశిష్ట యోగా సంస్థ ప్రతినిధులు, క్రీడాకారులు ఇతర ప్రభుత్వ విద్యార్థినిలు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలి

● మత్స్య సహకార సంఘం మండల అధ్యక్షులు తుమ్మల అలోజి




**బిజినేపల్లి, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** మత్స్య శాఖ దూల గురువినియోగంపై సమగ్ర విచారణ జరపాలని మత్స్య సహకార సంఘం మండల అధ్యక్షులు తుమ్మల అలోజి అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కామారెడ్డి బహిరంగ సభలో డిక్లరేషన్ లో భాగంగా ముదిరాజ్లను బీసీ డీ నుంచి బీసీ ఏకు మారుస్తానని ప్రకటించడం జరిగింది అలాగే మధురాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని జాతి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని చెప్పడం జరిగింది మరియు కోకాపేటలో ముదిరాజుల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మిస్తానని చెప్పడం జరిగింది. కోకాపేట్ భూమిపై ఉన్న ట్రస్ట్‌ను రద్దు చేసి ముదిరాజ్ జాతికి అంకితం చేయాలి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నప్పటికీ, ముదిరాజ్ సామాజిక వర్గానికి న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు ముదిరాజ్ జాతి హక్కుల సాధన కోసం, సామాజిక న్యాయం కోసం ముదిరాజ్ చైతన్య వేదిక, ఉస్మానియా విశ్వవిద్యాలయ "హల్లో ముదిరాజ్ -- ఛలో గాంధీ భవన్ ముట్టడి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ఈ కార్యక్రమానికి బిజినాపల్లి మండలంలోని ముదిరాజులేకమై హాలో ముదిరాజ్– చలో గాంధీ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు బయలుదేరిన ముదిరాజులను ముందస్తు అరెస్టు చేసి నిర్బంధించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో అమలు చెయ్యలేని హామీలను ఇచ్చినటువంటి ప్రభుత్వం హక్కులను అడుగుతుంటే ముందస్తుతో అరెస్టు చేస్తూ ముదిరాజుల నిర్బంధించి వారి హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ పెద్దలు గద్దెనికీ ప్రజా పాలన పేరుతో ప్రజలను అన్సివేస్తున్న తీరు బాధాకరం, హక్కులను కాలరాస్తూ ప్రశ్నిస్తున్న గొంతుకలను, నిర్బంధిస్తూ అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని నడపాలనుకుంటున్న తెలంగాణ ప్రభుత్వానికి వచ్చే ఎలక్షన్లలో ప్రజలే బుద్ధి చెప్తారు అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం నాయకులు బాలస్వామి, పిట్టల తిరుపతయ్య, కృష్ణయ్య మరియు మండల సంఘం సభ్యులు గంగరమని శివ, గంట (నరసింహ), కావాలి కుమార్, కుందేళ్ళ రాజు, వెంకటేశు, జంగయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు శక్తివంతమైన ఆహారం అందించాలి

● ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి




**నర్సాపూర్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** ప్రస్తుత పరిస్థితిల్లో పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని అందించడమే పెద్ద ఆస్తి అని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు బారసాల, అన్న ప్రాసనం, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలను చేపట్టారు. అలాగే అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం తరఫున మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆహార విషయంలో జాగ్రత్త వహిస్తూ పోషకాహారాలను తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంపాదించిన ఆదాయంలో 40% అనారోగ్యాలకు ఖర్చు చేస్తున్నామని, ఆరోగ్యంవంతమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాగించాలని, అవి పిల్లలకు రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు. గుడ్లు, బాలామృతం లాంటి పోషకాహారాలను అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్నారని వాటిని సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఆహార లోపంతో పిల్లలు బలహీనులుగా తయారవుతున్నారని, వారికి శక్తివంతమైన ఆహారాన్ని అందించాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ స్రవంతి కరుణాకర్, డీడబ్ల్యుఓ హేమా భార్గవి, డిఆర్ డిఓ శ్రీనివాసరావు, ఏపీవో అంజిరెడ్డి, ఏపీఎం సంగమేశ్వర్, మెడికల్ ఆఫీసర్ రఘువరన్, వార్డ్ మెంబర్లు ఉప సర్పంచ్ కిష్టయ్య, మానెమ్మ, శశికళ, గండెమ్మ, మహిపాల్ , కరుణాకర్, కరీముద్దీన్ , సాలం, తదితరులు పాల్గొన్నారు.

## దినచర్యలో యోగా ఒక భాగంగా అలవర్చుకోవాలి

● కలెక్టర్ ప్రతీక్ జైన్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రోజూవారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా దినచర్య అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' హెల్త్ వీక్ లో భాగంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ క్రిష్టి యన్ ఫ్రెడరిక్ శామ్యూల్ హానిమాన్ 271వ జయం తినిపురస్కరించుకుని ప్రపంచ హోమియోపతి (ఆయుష్ డే) దినోత్సవ యోగ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారానే సంపూర్ణమైన ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రజల దినచర్యలో యోగా ఒక భాగంగా అలవర్చుకో వాలని ఉదయం గంట పాటు యోగ చేయడం ద్వారా శరీరం మెదడు చురుకుగా పనిచేస్తాయని తెలిపారు. పురాతన కాలం నుంచి యోగాసనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. సంపూర్ణమైన ఆరోగ్యం ద్వారా మాత్రమే మనిషి తన ఆశలను ఆశయాలను ఉన్నత లక్ష్యాలను సాధించ వచ్చని పేర్కొన్నారు. సమయం దొరికినప్పుడల్లా తాను యోగా చేస్తానని తెలిపారు. తన సోదరి ద్వారా యోగా నేర్చుకున్నా నని ఆయన చెప్పారు. బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ మాట్లాడుతు యోగా జీవితంలో భాగం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ ప్రముఖులు, వైద్యులు, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆశా కార్యకర్తలు, పతంజలి సభ్యులుఆయుష్ సిబ్బంది, యోగాసనాలు వేసి అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ జయ చంద్రమోహన్, డిఆర్డిఏ మొగులప్ప, యోగా శిక్షకులు సురేష్, మెడికల్ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు

● జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళి కలో భాగంగా నారాయణ పేట జిల్లాలో రోడ్డు భద్రతపై విస్తృత స్థాయిలో అవగా హన కల్పించేందుకు ఏప్రిల్ 13 నుంచి 18 వరకు "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని అన్ని గ్రామ సభల్లో నిర్వహించా లని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీస్ అధికారులకు టెలికా న్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో, "ఒక్క నిర్లక్ష్యం - ఒక కుటుంబం నాశనం"అనే సందేశంతో ప్రజల్లో బాధ్యతాభావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. గ్రామ స్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటు,ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నియ మాల పాటనపై ప్రమాణ స్వీకారం,ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాల గుర్తింపు, నివారణ చర్యలుపిల్లల కోసం ప్రత్యేక రోడ్ సేఫ్టీ డే నిర్వహణ నిర్వహించా లన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహన సోషల్ మీడియా ద్వారా యువతలో ప్రచారం చేయాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్, ఓవర్ స్పీడింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే ప్రాణాలను కాపాడే గోల్డెన్ అవర్ పై పోలీస్, అంబులెన్స్ సిబ్బంది, వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. జిల్లాలోన్ రోడ్డు ప్రమాదంలో జరిగితే వెంటనే సమాచారం ఇవ్వడానికి ప్రత్యేక హాట్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని 8889808182 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. చివరి రోజున ఉల్లంఘనదారులకు కౌన్సె లింగ్ నిర్వహించి, శిక్షల కంటే అవగాహన ద్వారా మార్పు తీసుకురావడమే లక్ష్యంగా చర్యలు చేపడతారు. స్కూల్ పరిసరాల్లో జీబ్రా క్రాసింగ్‌లు, స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేసి చిన్నారుల భద్రతను బలోపేతం చేయాలన్నారు. హెల్మెట్ ఒక అలవాటు కాదు అది ప్రాణ రక్షణ కవచం అని,సీట్‌బెల్ట్ ఒక నియమం కాదు అది కుటుంబానికి ఇచ్చే హామీ అన్నారు. ప్రతి యువకుడు బాధ్యతగా డ్రైవింగ్ చేస్తేనే సమాజం మారుతుందని, ప్రతి గ్రామం సురక్షితంగా మారితేనే జిల్లా సురక్షితం అవుతుందని ఎస్పీ పిలుపునిచ్చారు. స్పీడ్ తగ్గించు–జీవితం కాపాడు జాగ్రత్తగా వాహనం నడపు - సురక్షితంగా చేరుకో, ట్రాఫిక్ నియమాలు పాటించండి... మీరు, మీ కుటుంబం సురక్షితంగా ఇంటికి చేరండి అన్న స్లోగన్లు తెలిపారు. ఈ అరయవ్ అలైన్ కార్యక్రమంలో ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**నారాయణపేట, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** నారాయణపేట పట్టణంలోని యాద్గిర్ రోడ్డు, బైరం కొండ గ్రామ సమీపంలో టాస్క్ ఫోర్స్ నారాయణపేట పోలీసులు సంయుక్తంగా శుక్రవారం తెల్లవారు జామున వాహనాల తనిఖీలు నిర్వహించి 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనం, పట్టుబడిన వాహనం టి ఎస్ 06 యు డి 0828 అశోక్ లే లాండ్ వాహనం స్వాదీనం చేసుకుని అందులో నుండి మొత్తం 50 బియ్యం సంచు లు, సుమారు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బియ్యం, వాహన యజమాని దామరిగిద్ద మండలం నర్సాపూర్ వెంకటేష్,అని తెలిపారు. డి.టి కాలప్ప పంచనామ అనంతరం వెంక టేష్ పై నారాయణపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## శరీరం, మనసు, ఆత్మ సమతుల్యతకు యోగయే మార్గం

- వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) : శరీరం, మనసు, ఆత్మ సమతుల్యతకు యోగమే మార్గమని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. ప్రజాపాలన-ప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య థీమ్ - 5వ రోజు సందర్భంగా శుక్రవారం "ప్రపంచ హోమియోపతి దినోత్సవం, ఆయుష్ దినోత్సవం" వేడుకలు ఖిలా వరంగల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం స్వయంభూ దేవాలయం వద్ద నిర్వహించిన యోగ ప్రదర్శనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్వయంగా యోగ ఆసనాలు చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగ సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి సంబంధిత వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగను భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శామ్యూల్ హనుమాన్ (ఫాదర్ ఆఫ్ ఆయుష్) జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఖిలా వరంగల్‌లోని ముదిరాజ్ భవన్‌లో ఏర్పాటుచేసిన ఆయుష్ హెల్త్ క్యాంప్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆయుష్ వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాంబశివరావు, జిల్లా ఇన్‌చార్జ్ ఎం. రాజు, డీపీఎం రాజు, నేచురోపతి మెడికల్ ఆఫీసర్ డా. అమృత వల్లి, ఆయుష్ వైద్యులు డా. రాజేందర్, డా. రాము, డా. శ్రీలత, అధికారులు, ప్రజాప్రతినిధులు, నర్సులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- చెన్నారావుపేటలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



చెన్నారావుపేట, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : గ్రామాలలోని రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట గ్రామ శివారులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ. 2400 అందిస్తున్నామని రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో కూడా ఉచిత విద్యుత్ తో రైతులకు ఎంతో మేలు జరిగిందని ఇప్పుడు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశకు తీసుకెళు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి నీరజ, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్టర్, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, ఎంపీడీవో ఆయేషా పర్వీన్, మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, గిర్దావర్ మహమ్మద్ రషీద్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, చెన్నారావుపేట సొసైటీ సీఈఓ చిట్టె రవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, బొంత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ హంస విజయరామ రాజు, జున్నుతుల మహేందర్ రెడ్డి, వనపర్తి శోభన్, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశం



కాటారం, ఏప్రిల్ 20 (జనంసాక్షి): మంచినీటి సరఫరాపై మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా తాగునీటి పరిస్థితులను పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా వేసవిలో పెరిగే నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. పైపు లైన్ వాల్స్ తొలగించడం వల్ల క్రింది ఇండ్లుకు నీటి సరఫరా తగ్గిపోతుందని, అలాంటి వాటిని గుర్తించి తక్షణం పునరుద్ధరణ చేయాలని తెలిపారు. అలాగే రహదారుల విస్తరణ, అభివృద్ధి పనుల సమయంలో మంచినీటి పైప్‌లైన్లు దెబ్బతినకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అంతరాయం కలగకుండా సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు నిరంతరంగా సురక్షిత తాగునీరు అందించడంలో అన్ని శాఖలు సమర్థంగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యు ఎస్, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

- ఎఫ్‌పీఓ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గుమ్మడి సోమయ్య



మంగపేట ఏప్రిల్ 10(జనంసాక్షి) : రైతులు పండించిన వరి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం గుర్తించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకోవాలని దళారుల మాయమాటలు నమ్మి రైతులెవరు మోసపోవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు. శుక్రవారం ఆయన అక్కినపల్లి మల్లారం గ్రామంలో మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఎఫ్ పి ఓ మొదటి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతును రాజు చేయాలనే దృఢ సంకల్పంతో రైతన్నకు చేదోడుగా నిలుస్తుందని వారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ రైతులు వరి వేస్తే ఉరేనని రైతులను భయభ్రాంతులకు గురి చేశారని ఆయన అన్నారు. కానీ నేడు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ హయాంలో సన్న వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల చొప్పున అధిక ప్రోత్సాహాన్ని ఇస్తూ రైతులకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నది వారన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేనీ, జిల్లా మేనేజర్ కృష్ణవేణి, తాహసిల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో బానోత్ బద్రు, స్థానిక ఎస్సై టివిఆర్ సూరి, మండల వ్యవసాయ అధికారి చేరాలు, ఏఈఓ బావన, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, ఎఫ్ పి ఓ సెంటర్ ఇంచార్జ్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి, జిల్లా,మండల, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆడ పిల్లలకు జన్మనిస్తుందనే సాకుతో

# భార్య, ఇద్దరు పిల్లల హత్య

- కేసు చేదించిన పోలీసులు.. 10 మంది నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన సిపి సన్ ప్రీత్ సింగ్



వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 10 (జనం సాక్షి) : రాష్ట్ర వ్యాప్తంగా సంచలంగా మారిన భార్య ఇద్దరు బాలికల హత్యకు సంబంధించి కేసులో హత్య గురైన మృతురాలి భర్తతో పాటు ఈ హత్యలకు పరోక్షంగా కారణంగా నిలిచిన మరో మరో తొమ్మిడి మందినిపోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ప్రస్తుతం పరారీలో వున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితుడు వరంగల్ జిల్లా, పున్నెలు గ్రామానికి చెందిన యం.డి అజారుద్దీన్ (29)తో పాటు, నిందితుడి కుటుంబ సభ్యులు పున్నెలు గ్రామానికి చెందిన యం.డి చాంద్‌పాషా (49),యం.డి సలీహా (45), యం.షరోద్దీన్ (25)లతో పాటు బసిక స్రవంతి(32),కడిపికొండ, బాల్నె పార్థు (47) నెక్కొండ, బొమ్మెర మనోహర్(39), గీసుగొండ, లింగాల నరేష్(37), కొండపర్తి, సాట్లరాజు (32),పున్నెలు, వాకుదోట్ భద్రు (60),ఎనుగల్లు చెందిన వారిని పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు డా. బాల్నె పూర్ణిమ, డా. ఎస్.రవళీ ప్రస్తుతం పరారీలో వున్నారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మీడియాకు వివరాలను వెల్లడిస్తూ ఐనవోలు మండలం పున్నెలు గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు అజారుద్దీన్ ఇదే గ్రామానికి చెందిన మృతురాలు ఫరహత్‌ను 2016 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి హుమేరా (09), ఆయేషా (06) జన్మనిచ్చారు. కాని నిందితుడి కుటుంబ సభ్యులకు కుమారుడు పుట్టాలని కోరిక వుండేది. 2021, 2022 సంవత్సరాల్లో మ తురాలు గర్భం దాల్చడంతో తిరిగి అడ పిల్లకు జన్మనిస్తుందనే అపనమ్మకంతో ప్రధాన నిందితుడితో పాటు అతని కుటుంబ సభ్యులు పున్నెలు గ్రామానికి చెందిన మందుల షాపు నిర్వహిస్తున్న సట్ల రాజు,తో పాటు మిగితా నిందితులు ఆర్.యం.పి నరేష్, ల్యాబ్ టెక్నిషియన్ మనోహర్, కాజీపేటలోని సురక్షా హస్పటల్ డాక్టర్ రవళి, నర్సు స్రవంతి, నెక్కొండకు చెందిన ఉపేందర్ హస్పటల్ డాక్టర్ పూర్ణిమల సహకారంతో నిందితుడు మృతిరాలికి లింగా నిర్ధారణ చేయించి పుట్టబోయేది ఆడ పిల్లయని నిర్ధారించుకోని మృతురాలికి ఇష్టం లేకున్నా రెండు దఫాలు నిందితుడు మ తురాలికి అబార్షన్ చేయించారు. ఇదే సమయంలో నిందితుడి దూరపు బంధువైన మైనర్ బాలికపై ప్రేమ పెంచుకున్న నిందితుడు పెళ్ళి చేసుకుంటాను అని మైనర్ బాలికకు నిందితుడు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో నీకు ఇంటకు ముందే పెళ్ళి అయి ఇద్దరు పిల్లలు వున్నారు. నేను నిన్న పెళ్ళి చేసుకోనని మైనర్ బాలిక నిరాకరించడంతో, తనకు భార్య పిల్లలు వుండటం కారణంగానే మైనర్ బాలిక పెళ్ళి అంగీకరించడం లేదని భార్య పిల్లలపై కక్ష్య పెంచుకున్నాడు నిందితుడు. ఇదే సంవత్సరం మార్చ్ నెలలో మృతురాలు ఫరహత్ గర్భం దాల్చడంతో తమకు తిరిగి ఆడపిల్ల జన్మనిస్తుందనే భయంతో నిందితుడుతో పాటు తల్లిదండ్రులు, తమ్ముడు అబార్షన్ చేయించుకోవాల్సిందిగా పలుమార్లు మృతురాలితో గోడవ పడేవాడు. అలాగే తను ప్రస్తుతం ప్రేమిస్తున్న బాలికను పెళ్ళి చేసుకోవాలంటే భార్య,పిల్లలు బ్రతికుండగా సాధ్యం కాదని, వారిని చంపడం ద్వారా ఇది సాధ్యమని నిర్ణయించుకున్నాడు నిందితుడు. ఇందుకోసం నిందితుడు తాను అనుకున్న ప్రణాళిక ప్రకారం ఈ నెల 1వ తారీఖు రాత్రి సుమారు 7.50 గంటలకు ఐసు క్రీం తినిపిస్తానని భార్య పిల్లలను తాను నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పూల్ వద్దకు కారులో తీసుకరావడం జరిగింది. ప్రణాళిక ప్రకారం నిందితుడు ముందుగానే స్విమ్మింగ్ పూల్ వద్ద సిసి కెమెరాలు, కరెంటు నిలిపి వేయడంతో స్విమ్మింగ్ చేరుకున్న మృతులను నిందితుడు బలవంతంగా స్విమ్మింగ్‌లోకి నెట్టివేసి స్విమ్మింగ్ పూల్‌లో పడిపోయిన భార్య పిల్లలను బలవంతంగా వారు చనిపోయేవరకు వారిని నీటిలో ముంచి దారుణంగా హత్య చేసాడు. ఈ ముగ్గురిని హత్య చేసిన అనంతరం నిందితుడు వీరు మరణించినట్లుగా నిర్ధారించుకోని తన భార్య పిల్లలు స్విమ్మింగ్ పూల్‌లో పడి మృతి చేందారని ప్రచారం చెశాడు. మృతిరాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు తమకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడు అజారుద్దీన్ తన భార్య పిల్లలలను దారుణంగా హత్య చేసినట్లుగా నిర్ధారణకు వచ్చారు. పట్టుబడిన నిందితుల్లో స్రవంతి పై మూడు కేసులు, డా. పార్దు మీద నాలుగు కేసులు, ప్రస్తుతం పరారీ లో వున్న డా. పూర్ణిమ పై నాలుగు కేసులు ఉన్నట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ హత్యలకు పాల్పడిన నిందితుడి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో, నిన్న సాయంత్రం పోలీసులకు పట్టుపడటం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కేసును పరిష్కరించడంతో పాటు నిందితుడుని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్ పర్వతగిరి సిఐ రాజగోపాల్, గీసుగొండ ఇన్స్ స్పెక్టర్ విశ్వేశ్వర్, మామూనూర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్, ఐనవోలు ఎస్., పర్వతగిరి, మామూనూర్ ఎస్.ఐ లు శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీకాంత్, కానిస్టేబుళ్లు హేమకుమార్, శ్రీనివాస్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

## ఆరోగ్యం మెరుగు పడేందుకు యోగా అవసరం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): యోగా సాధన ద్వారా శారీరకంగా మానసికంగా ఆరోగ్యం మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఆరోగ్య వారోత్సవం, హోమియోపతి డేని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా హోమియోపతి వైద్య విధాన పితామహుడు డా. క్రిస్టియన్ ఫ్రెడ్రిక్ సామ్యూయెల్ హానెమాన్ 271వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒత్తిడి జయించడానికి యోగా అద్భుతమైన సాధనమని తెలిపారు. ప్రజలు ప్రతిరోజు యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకుని క్రమం తప్పక సాధన చేసుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆయుష్ సేవలను ప్రజలకు మరింత చేరువచేయడాని ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలు వత్తిడి లేని జీవనం సాగించేందుకు యోగా చక్కగా పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయుష్ వైద్య విధానాల ప్రాముఖ్యతను వివరించారు. యోగ సెషన్ అనంతరం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆయుష్ వైద్యులు డా. తనూజా రాణి ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమ్మరయ్య, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, ఆయుష్ జిల్లా వైద్య బృందం, యోగా ఇన్‌స్ట్రక్టర్లు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో రైతు మృతి



కాటారం ఏప్రిల్ 10 (జనంసాక్షి) :జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో పెంట బాబు( 52) వ్యక్తి కరెంట్ షాక్కు గురై మృతి చెందాడు . పెంటబాబు తన నివాసంలో ఉదయాన్నే స్నానం చేసి డ్రాయర్ ను జీవో వైర్ పై ఆరవేసిన వేసిన క్రమంలో కరెంట్ షాక్కు తగిలింది. తను పెళ్లికి వెళ్లడానికి సిద్ధమై వెళ్లాలనుకున్నాడు . కానీ మృత్యు వెంబడించింది ఆ సమయంలో ఇంటి యందు కుటుంబ సభ్యులు లేకపోవడం వలన అతని చూడలేకపోయారు. నిరుపేద కుటుంబానికి చెందిన పెంటబాబు ఆర్థికంగా చితికిపోయి ఉన్నాడు ప్రభుత్వం స్పందించి రైతు కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా ఇచ్చి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆత్మకూరు ఎస్ఐ సస్పెన్షన్

ఆత్మకూరు, ఏప్రిల్ 10 (జనం సాక్షి): ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సతీష్ ను సతీష్ సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అవినీతి ఆరోపణలతో పాటు పలు కేసుల్లో అలసత్వం వహించినట్లుగా అధికారుల విచారణలో నిర్ధారణ కావడంతో ఎస్ఐ ని సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

- కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10(జనంసాక్షి): యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా జయించవచ్చని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శుక్రవారం యోగ ఫర్ వన్ ఎర్త్,వన్ హెల్త్ నినాదంతో కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలకు యోగా ఒక సమగ్ర పరిష్కారమని అన్నారు. యోగా కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానమని, దీన్ని ప్రతిరోజూ ఆచరించడం ద్వారా శరీరానికి దృఢత్వం, మనసుకు ప్రశాంతత లభిస్తాయని అన్నారు. యోగా ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందడమే కాకుండా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడం వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తానికి సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. జిల్లాలో యోగా పట్ల అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేయడం అత్యంత అవసరమని తెలిపారు. యోగా సాధన వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, మానసిక స్థిరత్వం పెరుగుతాయని అన్ని అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఉదయం పాఠాలు ప్రారంభానికి ముందు యోగా నిర్వహణను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్ రావు, డీఆర్‌డీఓ దత్తారావు, వైద్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్, మల్లిడి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

- ఉపాధి హామీ కూలీలతో మాట్లాడిన అదనపు కలెక్టర్
- విధులు సక్రమంగా నిర్వహించాలని ఉద్యోగులకు సూచన



భీమిని, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : భీమిని మండలంలోని భీమిని బిట్రుపల్లి మల్లీ గ్రామపంచాయతీలను శుక్రవారం మంచిర్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రయ్య సందర్శించారు మండలంలోని రాంపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు ఈ నెలాఖరుకల్లా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు అదే విధంగా గ్రామంలో జరుగుతున్న ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులు జరుగుచున్న ప్రదేశంను సందర్శించి కూలీలతో మాట్లాడి,వారి సాధక వాదకాలను అడిగి తెలుసుకొన్నారు కూలీలు అందరూ ప్రతిరోజు తప్పనిసరిగా పనికి రావాలని, ప్రతి కుటుంబం 100 రోజులు పని పూర్తి చేసుకోవాలని సూచించారు అదేవిధంగా కూలీలందరితోటి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వారికి గ్యాస్ సబ్సిడీ, కరెంట్ సబ్సిడీ, రేషన్ కార్డులు, పెన్షన్లు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకొన్నారు అదేవిధంగా నిర్మాణ చేస్తున్న రోడ్డులో అవసరమైన చోట రెండు కల్వర్టుల నిర్మాణం చేయాలని సంబంధిత ఎంపీడీవో మరియు సిబ్బందికి సూచించారు .తదుపరి మల్లిడి గ్రామపంచాయతీ సందర్శించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడం తో పాటు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల యొక్క ఎత్తు బరువులను పరిశీలించారు. అదేవిధంగా చిన్నారులకు మంచి ఆహారాన్ని అందివ్వాలని కేంద్రం పరిధిలోని బాలింతలు గర్భిణీలకు పౌష్టికాహారమును అంగన్వాడీ కేంద్రంలోని ప్రిపేర్ చేసి ఇక్కడే వారికి భోజనం, పాలు ఇవ్వాలని విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించడం జరిగింది. తదనంతరం భీమిని గ్రామపంచాయతీ సందర్శించి గ్రామంలోని అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. తర్వాత భీమిని తాసిల్దార్ ఆఫీస్ సందర్శించి రాంపూర్ మరియు ఇతర గ్రామాలకు సంబంధించి కొంతమంది భూ సమస్యలపై చేసిన ఫిర్యాదులపై స్పందించి రికార్డులు పరిశీలించి అట్టి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ ను ఆదేశించారు తర్వాత భీమిని ఎంపీడీవో కార్యాలయం సందర్శించి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను తెలుసుకోవడం తో పాటు సిబ్బంది విధులకు సక్రమం గా హాజరు కావాలని విడులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో బి గంగామోహన్ ,ఎం పి ఓ మహేష్, ఏఈ హౌసింగ్ చంద్రశేఖర్,ఏపీఓ సత్యప్రసాద్, ఈసీ రాజేంద్రప్రసాద్, మల్లిడి గ్రామ సర్పంచ్ కర్ణ మమత, శ్రీనివాస్ బిట్టురుపల్లి గ్రామ సర్పంచ్ పి. దశరథ్, , టెక్నికల్ అసిస్టెంట్ భార్గవ్, మరియు ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
11 ఏప్రిల్ 2026

# ఆయుర్వేద, యునాని, హోమియోపతిపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** ప్రజలు సహజ వైద్య విధానాల వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను సూచించారు.పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శు క్రవారం అయన ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రి లో నిర్వహించిన హోమియోపతి డే సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద, యునాని,హోమియోపతి విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.హోమియోపతి పితామహుడు డాక్టర్ సామ్యూల్ హానీమన్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. హోమియోపతి నర్సింగ్ విద్యార్థులు




ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బయట తినుబండారాలను తగ్గించి, శుభ్రమైన మరియు పోషకాహారం,తాజా పండ్లు తీసుకోవాలని సూచించారు.నర్సింగ్ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఇతరులకు సేవ చేయగలుగుతారని , వైద్య వృత్తిలో ఉన్నవారు ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని తెలిపారు.అలాగే గతంలో క్యాన్సర్, ప్లేగు వంటి వ్యాధులకు సరైన చికిత్సలు లేక ప్రజలు ప్రాణాలు కోల్పోయేవారని, ప్రస్తుతం వైద్య రంగంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు.అయితే సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.. విద్యార్థులు నిత్యం వ్యాయామం, యోగా, జిమ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి, వైద్య శిబిరం ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, యునాని వైద్య అధికారి డాక్టర్ ముబీన్ పర్వీన్, ప్రోగ్రాం ఇన్చార్జ్ సుహాసిని,డిప్యూటీ సూపరింటెండెంట్ గణేష్ ,తదితరులు, హాజరయ్యారు.ఖ

# పెద్దూర్‌లో ఉన్న కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్న జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని(కేజీబీవీ) జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం విద్యార్థులకు అల్పాహారం ఇచ్చే సమయం కావడంతో జిల్లా కలెక్టర్ ముందుగా మెనూ చార్ట్ పరిశీలించారు. నేరుగా డైనింగ్ రూమ్ వద్దకు చేరుకొని.. ప్లేట్ తీసుకుని విద్యార్థులతో కలిసి టిఫిన్ చేశారు.మెనూ ప్రకారం భోజనం, ఇతర ఆహార పదార్థాలు ఇస్తున్నారా అని ఆరా తీశారు.వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. చదవడం,రాయడం, ప్రణాళిక సిద్ధం చేసుకోవడం తదితర అంశాలపై విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.విద్యార్థులు మంచిగా చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపు

- సఫిల్‌గూడ - నేరెడ్‌మెట్ మార్గంలో జీహెచ్‌ఎంసీ చర్యలు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులపై పాదచారులకు ఇబ్బందిగా మారిన ఆక్రమణలపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝుళిపించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం సఫిల్‌గూడ చౌరస్తా నుండి నేరెడ్‌మెట్ చౌరస్తా వరకు ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలను భారీ పోలీసు బందోబస్తు మధ్య తొలగించారు.టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది జెసిబిలతో రంగంలోకి దిగి కూల్చివేతలు చేపట్టారు. రోడ్లపైకి చొచ్చుకువచ్చిన తోపుడుబండ్లు, దుకాణాల ముందు పాదచారుల నడకకు అడ్డంకిగా నిర్మించుకున్న తాత్కాలిక షెడ్లను పూర్తిగా తొలగించారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేపట్టారు.ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేయడం వల్ల పాదచారులు రోడ్డుపైకి రావాల్సి వస్తోందని, దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మరోసారి ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# ఐటిసిలో శ్రమ దోపిడీకి కారణం ప్రస్తుత అధికార యూనియన్

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐ టి సి లో శ్రమ దోపిడీకి ప్రధాన కారణం ప్రస్తుత అధికార యూనియన్ అని మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐటిసి క్యాజువల్ వర్కర్స్ మద్దతుగా చందు నాయక్ దీక్షా శిబిరానికి చేరుకుని వారికి మద్దతు పలుకుతూ ప్రసంగించారు. క్యాజువల్ వర్కర్స్ కు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, నేరుగా యాజమాన్యం క్యాజువల్ వర్కర్స్ కు ఒప్పందం చేయాలని అదే సందర్భంలో సెమీ స్కిల్డ్ క్యాజువల్స్ కు ఎలిజిబిలిటీని బట్టి ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. సారపాకలో 100 పడకలతోనే ఆసుపత్రిని నిర్మాణం చేసి ఈ గ్రామానికి ఆదర్శంగా నిలవాలని యాజమాన్యాన్ని ధరావత్ చందు నాయక్ కోరారు. క్యాజువల్స్ కు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన భరోసానిచ్చారు. న్యాయపరమైన సమస్యలు తీర్చడంలో ఎందుకు యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన యాజమాన్యాన్ని ప్రశ్నించారు. న్యాయమైన



సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ఐటిసి పై ఉందని రిలే దీక్షలు చేపట్టి రెండు వారాలకు పైగా గడుస్తున్నప్పటికీ యాజమాన్యం కార్మికులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు స్థానికొమ్ము శంకర్ రెడ్డి, సోమిరెడ్డి సాహెబ్ అలీ, మర్రి వెంకటరెడ్డి రాంరెడ్డి, బాలాజీ, పోటు నరసింహారావు తో పాటు పెద్ద ఎత్తున ధరావత్ చందు నాయక్ అనుచరులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 10 (జనంసాక్షి) : భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని విసి కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు కావాల్సిన భూసేకరణ నిమిత్తం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఇరిగేషన్, రైల్వే, ఇండస్ట్రియల్ పార్క్ మొదలగు అభివృద్ధి పనులకు కావలసిన భూమి నిమిత్తం భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, ఆర్డీవోలు వేణుమాధవ్, శ్రీనివాసులు, సూర్యనారాయణ,ఈఈ, డిఈలు, అధికారులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే పాయం పర్యటన

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పర్యటించనున్నట్లు ఎంపీడీవో జమలారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశాలు, 9.30 గంటలకు రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలలో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం, 10 గంటలకు తహశీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో పాల్గొంటారని తెలిపారు.

# చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- సన్నబియ్యం పంపిణీ పరిశీలన



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ లో ఉన్న చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి ఆన్లైన్ లో లబ్దిదారుల వివరాల నమోదు,సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు.ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలని ఇప్పటికే అన్ని చౌక ధరల దుకాణాలకు అందించింది. ఈ సందర్భంగా పలువురు రేషన్ కార్డుల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు.ఇప్పటిదాకా ఎందరు లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకువెళ్ళారు? పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రేషన్ డీలర్ ను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.ఇట్టి పరిశీలనలో సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శేరిలింగంపల్లి జోన్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయండి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపలి జోన్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడం ద్వారా అధికారులు శేరిలింగంపల్లికి గుడ్ మార్నింగ్ భావనను తీసుకురావాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జోన్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల అభివృద్ధి పనులను ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విభాగం కింద 99 రోజుల వ్యవధిలోనే పూర్తి చేసేలా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు. ఇందులో భాగంగా 50 శాతానికిపైగా పూర్తయిన పనులను 99 రోజుల ప్రణాళికలోగా పూర్తి చేయాలని, రోడ్లపై గుంతలను గుర్తించి ప్రతి 15 రోజులకోసారి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 15 లోగా పూడికతీత పనులు పూర్తి కావాలని, అమీన్‌పూర్ పార్కు పనుల ఆవశ్యకతను గుర్తించి విడతల వారీగా తనిఖీ చేయడం ద్వారా దాని సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఏప్రిల్ నెలాఖరులోగా క్రీడల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, కేటాయించిన గడువు లోపల ఎలాంటి పెండింగ్ పనులు ఉండకూడదని జెడ్సి హేమంత్ బోర్ఖడే సూచించారు. కొత్త స్టేడియాల కోసం ఖాళీ స్థలాలను గుర్తించి సోమవారంలోగా వివరాలు ఇవ్వాలనికూడా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పటాన్‌చెరు పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, ఖాజాగూడలోని ఎంజెఆర్ బిల్డింగ్ సెల్లార్ స్ట్రక్చరల్ అనాలిసిస్ కోసం జేఎన్టీయూ అధికారుల సహకారం కోరుతూ లేఖ రాయాల్సిందిగా అధికారులకు సూచించారు. ఫుట్‌పాత్‌లు, మీడియన్ పెయింటింగ్ పనులకు సంబంధించి సర్కిల్ వారీగా ప్రతిపాదనలను సోమవారంలోగా సిద్ధం చేయాలని, ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన 18 నీటి నిల్వ పాయింట్ల వద్ద శాశ్వత పరిష్కారాలు కనుగొనాల్సిందిగా జెడ్సి అధికారులను ఆదేశించారు. ఆదేశాలు జారీచేశారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వారానికోసారి సమీక్ష సమావేశంలో రిపోర్టర్లను అందజేయాలని అన్ని విభాగాల అధికారులను గట్టిగా కోరారు. అభివృద్ధి పనుల్లో జాప్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని హేమంత్ బోర్ఖడే తెలియజేశారు. కాగా ఈ కార్యక్రమంలో ఆయా సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, ఎస్.ఇ, పట్టణ ప్రణాళిక విభాగం, ఏఎంసీలు, ఇతర విభాగాల అధికారులు సైతం పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య
- కోటి 58 లక్షల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**రాయికోడు, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** పేదల సంక్షేమదేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన రైకోడ్ లోని రైతు వేదికలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, తాసిల్దార్ ఆశాజ్యోతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు పలువురు నాయకులతో కలిసి 157 మంది లబ్ధిదారులకు ఒక కోటి 58 లక్షల షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి, నిరుపేదల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో రాయికోడ్ మండలంలో కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నయన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరేష్,సర్పంచ్ రాధాతుకారం. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, నాయకులు సంగమేశ్వర్ పాటిల్, వివిధ శాఖల అధికారులు, పలు గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**యాచారం, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** యాచారం గ్రామపంచాయతీ పరిధిలోని నితిన్ వస్త్రాలయం నుంచి నంది వనపర్తి రోడ్డు వరకు 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన యాచారం సర్పంచ్ మస్కు అనిత శరణం



సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దశల వారిగా గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ కుమ్మరి గూడెం మంగ కృష్ణ, వార్డు సభ్యులు సాజిద్, పాషా బాయి, శ్రీనాథ్, వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు శిక్ష

**గోదావరిఖని, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఏడుగురిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా ఆరుగురికి రూ. 12వేలు జరిమానా విధించారు. ఒక వ్యక్తి రెండవసారి పట్టుబడగా మూడు రోజులు జైలు శిక్ష విధించారు. ఇతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారని సీఐ తెలిపారు.మద్యం తాగి వాహనం నడప రాదని, నడిపితే చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనానికి సంబంధించిన పత్రములు, టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,రాంగ్ రూట్లో వెళ్లరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాన్ని అతివేగంగా నడపరాదని సిఐ సూచించారు.

# తాగునీటి కోసం కామారెడ్డి-సిద్దిపేట ప్రధాన రహదారిపై ధర్నా



**గంభీరావుపేట, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దోసల గూడెం కాలనీవాసులు 7, 8 వార్డులలో త్రాగునీటి కొరకు కాలి బిందెలతో కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ.. వెయ్యి మంది జనాభా ఉన్న కాలనీలో నీటి సమస్య నెలకొన్నా సర్పంచ్, వార్డు మెంబర్లు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ ఈ ప్రాంతానికి అన్యాయమే జరిగిందని, ప్రస్తుత పాలకులు కూడా మాలల పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. నీరు ఉన్న చోట బోర్లు వేస్తూ, అవసరమున్న చోట నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. సమర్థవంతంగా పనిచేసే సిబ్బందిని తొలగించి, ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని విమర్శించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, దోసలగూడెంను దత్తత తీసుకుని తమ నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధికార ప్రతినిధి మద్దెల రాజనర్సు, నాయకులు పిట్ల రఘు, ప్రవీణ్ కుమార్, చక్రధర్, వంశీ, కిషన్,జీడి అనంతరాములు, శివాజీ మరియు మహిళలు పాల్గొన్నారు.

# భార్య, ఇద్దరు పిల్లల మృతికి కారణమైన నిందితుడి అరెస్ట్

- 14 ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడి రిమాండ్

**ముస్తాబాద్ ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులు (27), తండ్రి బాల నరసయ్య, 2007 సంవత్సరంలో భాగ్యలక్ష్మిని వివాహం చేసుకున్నాడు.వీరికి ఇద్దరు కుమార్తెలు శ్రీనిధి (5 సంవత్సరాలు), నైపున్య (2 సంవత్సరాలు) ఉన్నారు. 2012 సంవత్సరంలో భాగ్యలక్ష్మి మూడవసారి గర్భవతిగా ఉన్న సమయంలో, మళ్లీ అమ్మాయి పుడుతుందని అనుమానంతో భర్త ఆంజనేయులు, అలాగే అత్తమామలు ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించాగా, అట్టి వేధింపులను భరించలేక భాగ్యలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది.ఈఘటనపై 2012లో ఆంజనేయులుపై కేసు నమోదు చేయబడింది.అప్పటి



నుండి ఆంజనేయులు పరారీలో ఉండగా దీంతో న్యాయస్థానం అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేయగాలి జిల్లా టాస్కోర్స్, ముస్తాబాద్ పోలీసులు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో అదుపులోకి తీసుకొని నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులకు ఎల్లవ్వ కృతజ్ఞతలుభాగ్యలక్ష్మి తల్లి ఎల్లవ్వ తన కూతురు మరియు మనవరాళ్లను హత్య చేసిన అంజనేయులు ను పట్టుకోవడంలో 13 సంవత్సరాల నుండి న్యాయం కోసం తిరుగుతున్నానని జిల్లా ఎస్పీకి ఈ నెల 6 వతేదీన పిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్పీ గారు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేవలం మూడు రోజుల్లోనే నిందితుడు అంజనేయులను అరెస్ట్ చేయడం పట్ల బాధిత కుటుంబానికి న్యాయం జరిగే దిశగా వేగంగా ముందడుగు పడింది.ఈసందర్భంగా ఎల్లవ్వ జిల్లా పోలీసుల తక్షణ స్పందనకు,నిందితుడిని త్వరగా పట్టుకోవడానికి కృషి చేసిన ప్రత్యేక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్, ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్, టాస్కోర్స్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.




# మళ్లీ తెరపైకి టాటా సన్స్ వ్యవహారం

## గంట దాటాకే చెల్లింపులు..

### ఆర్‌బీఐ 5 ప్రతిపాదనలు!

**న్యూఢిల్లీ:**దేశంలో డిజిటల్ లావాదేవీలు గణనీయంగా పెరిగాయి. అదే సమయంలో డిజిటల్ మోసాలూ అదే స్థాయిలో పెరిగాయి. వీటిని అరికట్టేందుకు ఆర్‌బీఐ కొన్ని కొత్త ప్రతిపాదనలతో ముందుకొచ్చింది. గంట దాటాకే చెల్లింపులు, కిల్ స్విచ్ వంటి కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఈ మేరకు తాజాగా ఓ చర్చా పత్రాన్ని విడుదల చేసింది. దీనిపై అభిప్రాయాలు సేకరించాక అమల్లోకి తీసుకురానుంది. ఆ వివరాలు ఇవీ..గంట తర్వాతే లావాదేవీ: కొత్తగా ఎవరికైనా రూ.10 వేలకు మించి చెల్లింపులు చేయాల్సి వస్తే ఆ సొమ్ము అవతలి వారికి చేరడానికి గంట సమయం పడుతుంది. ఈలోపు కస్టమర్‌కు ఏదైనా అనుమానం వస్తే ఆ లావాదేవీని రద్దు చేసుకోవచ్చు.

**కిల్ స్విచ్:** తన ఖాతాలో ఏదైనా అనుమానాస్పద, అనధికారిక లావాదేవీ జరిగిందని ఖాతాదారుడు భావిస్తే వెంటనే అన్ని రకాల డిజిటల్ చెల్లింపులను ఒక్క క్లిక్‌తో నిలిపివేసేలా కొత్తగా 'కిల్ స్విచ్'ను ఆప్షన్‌ను ఆర్‌బీఐ ప్రతిపాదించింది. దీంతో యూపీఐ, ఆన్‌లైన్ బ్యాంకింగ్, కార్డు లావాదేవీలన్నీ నిలిచిపోతాయి.

**వృద్ధుల కోసం:** 70 ఏళ్లు పైబడిన వారు లేదా దివ్యాంగులు రూ.50వేలు పైబడిన లావాదేవీలు చేసేటప్పుడు వారు ముందుగా నామినేట్ చేసిన వ్యక్తి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. వారు ఆమోదిస్తేనే అవతలి వారికి ఫండ్స్ క్రెడిట్ అవుతాయి. మ్యూల్ ఖాతాలకు చెక్: సైబర్ నేరగాళ్లు తమ ఆచూకీ పోలీసులకు చిక్కకుండా మ్యూల్ ఖాతాలను (వేరే వాళ్ల ఖాతాలు) వినియోగిస్తుంటారు. వాటికి చెక్ పెట్టి మోసపూరిత ఖాతాలను గుర్తించేందుకు, సరైన ధ్రువీకరణ లేని ఖాతాల్లో వార్షిక క్రెడిట్ పరిమితిని రూ.25 లక్షలకు పరిమితం చేయాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది.

**కొత్త ఖాతాలకు పరిమిత ఫీచర్లు:** కొత్తగా తెరిచిన బ్యాంకు ఖాతాలకు యూపీఐ, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి ఫీచర్లను డిఫాల్ట్‌గా నిలిపివేయాలని ఆర్‌బీఐ సూచించింది. తొలి దశలో కొన్ని ఫీచర్లు మాత్రమే అందించాలని పేర్కొంది. తద్వారా మోసపూరిత కార్యకలాపాలు తగ్గుముఖం పడతాయని ఆర్‌బీఐ అభిప్రాయపడింది.

## ఆల్‌టైమ్ గరిష్ఠానికి సిప్ పెట్టుబడులు

**ముంబై:**మ్యూచువల్ ఫండ్ పథకాల్లోకి మార్చి నెలలో సిప్ పెట్టుబడులు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఫిబ్రవరి నెలలో సిప్ రూపంలో రూ.29,845 కోట్లు రాగా.. మార్చిలో సిప్ ఇన్‌ఫ్లోలు 8 శాతం వృద్ధితో రూ.32,087 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది మార్చిలో నమోదైన రూ.25,925 కోట్లతో పోలిస్తే ఈ తరహా పెట్టుబడుల్లో 24 శాతం వృద్ధి నమోదైంది. ఈ మేరకు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా మార్చి నెల గణాంకాలను శుక్రవారం వెలువరించింది.భౌగోళిక ఉద్రిక్తతలు కొనసాగుతున్నా ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌లోకి నిధులు ప్రవాహం కొనసాగింది. అంతకుముందు నెలతో పోలిస్తే 56 శాతం వృద్ధితో రూ.40,450 కోట్లు పెట్టుబడులు వచ్చినట్లు యాంఫీ వెల్లడించింది. మార్కెట్ ఒడుదొడుకులు, అంతర్జాతీయంగా అనిశ్చితులు కొనసాగినప్పటికీ ఈక్విటీ పథకాల పట్ల నమ్మకాన్ని ఇది తెలియజేస్తోందని యాంఫీ పేర్కొంది. ముఖ్యంగా ఫ్లెక్సీ క్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ పథకాల్లోకి ఎక్కువ నిధులు వెళ్లాయి.

### లిస్టింగ్‌కు జైకొట్టిన ఎస్‌పీ గ్రూప్

టాటా సన్స్ లిస్టింగ్ వ్యవహారం మళ్లీ తెరమీదకు వచ్చింది. దీన్ని లిస్టింగ్ చేయాలా? వద్దా? అనే అంశంపై టాటా గ్రూప్‌లో ఉన్న అభిప్రాయభేదాలు మరోసారి బయటపడ్డాయి. ఇప్పటికే టాటా ట్రస్ట్స్ ట్రస్టీ అయిన వేణు శ్రీనివాసన్ లిస్టింగ్‌కు బహిరంగంగా మద్దతు పలకగా.. మొదటి నుంచీ ఈ విషయంలో అనుకూలంగా ఉన్న షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ లిస్టింగ్‌కు జైకొట్టింది. దీంతో ప్రస్తుతం ఈ బంతి ఆర్‌బీఐ కోర్టులో పడింది.టాటా సన్స్‌ను సకాలంలో లిస్టింగ్ చేయడం అనేది కేవలం నియంత్రణ సంస్థల నిబంధన మాత్రమే కాదని, అది ఒక అవసరమని షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ ఛైర్మన్ షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ పేర్కొన్నారు. ఇది కార్పొరేట్ పాలనను బలోపేతం చేసి, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతుందన్నారు. ఇవే టాటా గ్రూప్‌కు మూలస్తంభాలు అని పేర్కొన్నారు. లిస్టింగ్ ద్వారా రిటైల్ పెట్టుబడిదారులకు మేలు జరుగుతుందన్నారు. టాటా ట్రస్ట్‌లకు స్థిరమైన డివిడెండ్ ఆదాయం లభిస్తుందని, తద్వారా వారు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టవచ్చని మిస్త్రీ అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి స్పష్టమైన దిశానిర్దేశం కోసం తాము ఎదురుచూస్తున్నామని ఆయన చెప్పారు.

ఏమిటీ వివాదం?

టాటా సన్స్‌ను అప్పర్ లేయర్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా ఆర్‌బీఐ గుర్తించింది. దీని ప్రకారం టాటా సన్స్‌ను లిస్ట్ చేయాల్సి ఉంటుంది. టాటా సన్స్‌లో మెజారిటీ వాటా కలిగిన (66 శాతం) టాటా ట్రస్ట్స్‌కు లిస్టింగ్ చేయడం ఏమాత్రం ఇష్టం లేదు. టాటా ట్రస్ట్స్ లిస్టింగ్ వల్ల సంస్థపై ట్రస్ట్ నియంత్రణ తగ్గి, బయటి వ్యక్తుల జోక్యం పెరుగుతుందనేది ట్రస్ట్ ఛైర్మన్ నోయల్ టాటా, మరికొందరు ట్రస్టీల ఆందోళన. అయితే, షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ మాత్రం మొదటి నుంచీ లిస్టింగ్‌కు అనుకూలంగా ఉంది. తీవ్ర ఆర్థిక ఒత్తిళ్లలో ఉన్న ఈ గ్రూప్.. టాటా సన్స్‌లో తనకున్న 18.37% వాటాలను తనఖా పెట్టింది. వాటిని విడిపించుకోవడానికి టాటా సన్స్ లిస్టింగ్ కోసం ఒత్తిడి తెస్తోంది. అయితే, అప్పర్ లేయర్ ఎన్‌బీఎఫ్‌సీకి సంబంధించి ఆర్‌బీఐ త్వరలో సవరించిన సర్క్యులర్‌ను జారీ చేయనుంది. కంపెనీ విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకుని మినహాయింపు ఇస్తుందా? లేదా లిస్టింగ్ చేయాల్సిందేనని చెబుతుందా? అనేది వేచి చూడాలి.




## టీసీఎస్ లాభం రూ.13,718 కోట్లు

- 30 త్రైమాసికాల్లోనే అధికంగా ఆదాయ వృద్ధి
- ఉద్యోగుల సంఖ్య 2356 పెరిగింది
- తుది డివిడెండ్ రూ.31

దిల్లీ: వరుసగా మూడో త్రైమాసికంలో వృద్ధి నమోదు చేశాం. అన్ని ప్రధాన మార్కెట్లు, రంగాల్లో మంచి ప్రగతి కనిపించింది. స్థూల ఆర్థిక అనిశ్చితులున్నా.. టెక్నాలజీ పెట్టుబడులపై వినియోగదారు విశ్వాసం నిలకడగా కొనసాగుతోంది. ఇదే మాకు భవిష్యత్‌లోనూ అవకాశాలను తెస్తుంది.దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అంచనాలకు అనుగుణంగానే మార్చి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. 2025-26 జనవరి-మార్చిలో రూ.13,718 కోట్ల నికర లాభాన్ని సంస్థ నమోదు చేసింది. 2024-25 ఇదే కాల లాభం రూ.12,224 కోట్ల కంటే ఇది 12.22% అధికం. డిసెంబరు త్రైమాసిక లాభం రూ.10,657 కోట్లే కావడం గమనార్హం. సమీక్షా త్రైమాసికంలో ఆపరేటింగ్ మార్జిన్ 25.3%. ఏడాది కిందట జనవరి-మార్చిలో ఇది 24.2 శాతమే. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి కంపెనీ నికర లాభం రూ.49,210 కోట్లకు చేరుకుంది. 2024-25 లాభం రూ.48,553 కోట్ల కంటే ఇది 1.35% అధికం. 2025-26 మార్చి త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా రూ.70,698 కోట్ల ఏకీకృత ఆదాయాన్ని సంస్థ నమోదు చేసింది. 2024-25 ఇదే సమయంలోని రూ.64,479 కోట్ల కంటే ఇది 9.64% అధికం. రూపాయలపరంగా ఆదాయ వృద్ధి 30 త్రైమాసికాల్లోనే ఇది అధికమని సమాచారం. 2025-26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఆదాయం రూ.2.67 లక్షల కోట్లకు చేరింది. 2024-25లో ఆదాయం రూ.2.55 లక్షల కోట్లుగా నమోదైంది.

త్రైమాసికం వారీగా చూస్తే కంపెనీ లాభం 28.7%, ఆదాయం 5.4% వృద్ధి చెందాయి.మార్చి త్రైమాసికంలో 3 మెగా డీల్స్‌తో కలిపి, మొత్తం మీద 12 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 1.16 లక్షల కోట్ల) కాంట్రాక్టులపై టీసీఎస్ సంతకాలు చేసింది. ఇందులో ఉత్తర అమెరికా నుంచే 5.4 బి. డాలర్ల ఒప్పందాలున్నాయి. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా వ్యాపారం నుంచి 2.8 బి. డాలర్ల ఒప్పందాలు కుదిరాయి. యునైటెడ్ కింగ్‌డమ్ దిగ్గజ రిటెయిలర్ మార్క్స్ అండ్ స్పెన్సర్‌తో ఏఐ (కృత్రిమమేధ) ఆధారిత రూపాంతరీకరణ కాంట్రాక్టు కొన్నేళ్లకు కుదిరినట్లు టీసీఎస్ వెల్లడించింది. మార్చి త్రైమాసికంలో కంపెనీ నికరంగా 2,356 మందికి ఉద్యోగాలివ్వడంతో, మొత్తం ఉద్యోగుల సంఖ్య 5,84,519కి చేరింది. అంతకుముందు వరుసగా రెండు త్రైమాసికాల పాటు నికర ఉద్యోగుల సంఖ్య తగ్గినా, తాజాగా పెరిగింది. 2025-26 మొత్తం మీద చూస్తే ఉద్యోగుల సంఖ్య 23,460 తగ్గింది. ఏఐ మార్పుల కారణంగా 12,000 మందిని తొలగించే ప్రక్రియ ఇందుకు కారణమైంది. 2024-25 చివరకు మొత్తం ఉద్యోగుల సంఖ్య 6,07,979గా ఉంది.ఏఐ-రెడీ నైపుణ్యాలను ఉద్యోగులకు నేర్పించడమే 2025-26లో తమ కీలక ప్రాధాన్యంగా ఉందని, 2026-27లోనూ దీనిని కొనసాగిస్తామని ముఖ్య మానవ వనరుల అధికారి సుదీప్ కున్నుమల్ పేర్కొన్నారు. ఏఐ, మెషీన్ లెర్నింగ్‌లో అత్యున్నత నైపుణ్యాలున్న తమ ఉద్యోగుల సంఖ్య 2.7 లక్షలని కంపెనీ తెలిపింది. సిబ్బంది స్వచ్ఛంద వలసల రేటు మార్చి చివరకు 13.7 శాతంగా నమోదైందని సుదీప్ పేర్కొన్నారు. ఈనెల 1 నుంచి సంస్థలో వేతన పెంపును అమలు చేయనున్న నేపథ్యంలో, వలసలు తగ్గుతాయని ఆయన అంచనా వేశారు. ఈ వేతన పెంపు అన్ని గ్రేడ్లకూ వర్తించనుంది. 2024-25లో వేతన పెంపును కంపెనీ 5 నెలలు ఆలస్యంగా సెప్టెంబరు నుంచి అమలు చేసింది.

## బ్యాంకింగ్ బ్యాకప్..

### భారీ లాభాల్లో ముగిసిన సూచీలు

**ముంబై:**దేశీయ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిశాయి బ్యాంకింగ్ రంగం నుంచి లభించిన మద్దతు, అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో మన సూచీలు రాణించాయి. దాంతో సెన్సెక్స్ 918 పాయింట్లు లాభపడి 77,550 వద్ద ముగిసింది. నిఫ్టీ 275 పాయింట్లు ఎగబాకి, 24,050 వద్ద స్థిరపడింది. క్రితం సెషన్‌లో 76,631 వద్ద ముగిసిన సెన్సెక్స్.. నేటి ట్రేడింగ్‌లో 77,121 వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 77,622 వరకు ఎగబాకింది. నిఫ్టీ సూచీలో ఏషియన్ పెయింట్స్, ఐషర్ మోటార్స్, ఐసీఐసీఐ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఆటో షేర్లు రాణించాయి. కోల్ ఇండియా, సన్ ఫార్మా, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. డాలర్ పోలిస్తే రూపాయి మారకం విలువ 92.73గా ఉంది. బ్యాకింగ్ షేర్లలో భారీ కొనుగోళ్లే నేటి లాభాలకు ప్రధాన కారణం. ఇక, దక్షిణ కొరియా కొస్పి, జపాన్ నిక్కీ సహా పలు ఆసియా మార్కెట్లు లాభాల్లో కదలాడాయి. నేడు ఒక దశలో రూపాయి కోలుకోవడం కూడా కలిసొచ్చింది.



### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.37 | ₹ 4.32 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 1,38,850 (22 క్యారెట్లు) | ₹1,51,480 (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 2,60,000

# సూయిజ్‌పై టోల్ ఎందుకు?

## హార్మూజ్‌పై ఇరాన్‌కు నో చెప్తున్నారెందుకు?



టెహ్రాన్:పశ్చిమాసియా ఘర్షణలతో హార్మూజ్ జలసంధి పేరు ప్రపంచ వ్యాప్తంగా మారుమోగుతోంది. ఇటీవల సీజ్‌ఫైర్‌లో కూడా ఇరాన్ డిమాండ్లలో హార్మూజ్‌పై నియంత్రణ అంశం కూడా ప్రధానంగా ఉంది. ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన ఈ జలసంధి నుంచి రాకపోకలు సాగించే ఒక్కో చమురు ట్యాంకర్‌పై ఇరాన్ గరిష్ఠంగా దాదాపు రూ.18 కోట్లు టోల్ రూపంలో వసూలు చేయాలని భావించినట్లు కూడా గతంలో వార్తలు వచ్చాయి. అయితే, ఇది అంతర్జాతీయ జలమార్గమని, ఇంతకుముందెన్నడూ లేనివిధంగా ఇప్పుడు రుసుము వసూలు చేసే హక్కు లేదని పలుదేశాలు పేర్కొంటున్నాయి. అంతర్జాతీయ వాణిజ్యానికి జీవనాడి అయిన సూయిజ్ కెనాల్ నుంచి వెళ్లే నౌకలకు ఈజిప్ట్ ఫీజు వసూలు చేస్తోంది. మరి, ఇది చట్టబద్ధమైనప్పుడు ఇరాన్ వాదనను ఎందుకు అంగీకరించడం లేదు? అంతర్జాతీయ చట్టాలు ఏం చెప్తున్నాయి? అమెరికా - ఇజ్రాయెల్ భీకర దాడులు మొదలు పెట్టగానే ఇరాన్ వెంటనే హార్మూజ్ వద్ద పట్టుబిగించింది. అమెరికా, దాని మిత్రదేశాల నౌకలను అడ్డుకునేందుకు ఇరాన్ దానిలో సీ మైన్స్ పరిచిన సంగతి తెలిసిందే. తన మిత్రులకు చెందిన నౌకలను మాత్రమే పరిమిత సంఖ్యలో అనుమతించింది. ఒకవేళ ఈ యుద్ధం ఒక కొలిక్కి వచ్చినా.. హార్మూజ్‌పై పట్టును మాత్రం కోరుకుంటోంది. క్రిప్టో కరెన్సీలో టోల్ వసూలు చేయాలనుకుంటున్నట్లుగా కూడా వార్తలు వచ్చాయి.అంతర్జాతీయ సముద్ర చట్టాన్ని పర్యవేక్షించే యునైటెడ్ నేషన్స్ ఒప్పందాల ప్రకారం.. తమ సరిహద్దుగా ఉన్న జలసంధి మీదుగా నౌకలు వెళ్లడానికి ఆయా దేశాలు ఫీజు వసూలు చేయడానికి అనుమతి లేదు. అయితే పైలటింగ్, టగ్గింగ్, పోర్ట్ సర్వీస్ అందిస్తే.. పరిమిత స్థాయిలో ఫీజు వసూలు చేసుకోవచ్చు. ఈ ఫీజు పేరిట ఏ దేశాన్నీ లక్ష్యంగా చేసుకోకూడదు. జలసంధి సహజంగా ఏర్పడుతుంది. అలా కాకుండా తవ్వడం ద్వారా ఏర్పడిన కాలువలను జలసంధికి భిన్నంగా పరిగణిస్తారు. అలాగే అంతర్జాతీయ వాణిజ్యంలో కీలకమైనవే సూయిజ్, పనామా కాలువలు.

**ఇజ్రాయెల్- పాక్ మధ్య మాటల యుద్ధం**

వాటిపై ఈజిప్ట్, పనామా దేశాలు కొంత రుసుము వసూలు చేయడానికి అనుమతి ఉంది. సూయిజ్‌కు ఈజిప్ట్ కొంత భూమి ఇచ్చింది. ఇది మధ్యధరా, ఎర్రసముద్రాన్ని కలుపుతోంది. ఇక సింగపూర్ జలసంధి మీదుగా ప్రయాణానికి సింగపూర్ ఎలాంటి ఛార్జి వసూలు చేయదు. అదే సమయంలో టర్కిష్ జలసంధులు.. బొస్ఫరస్, సీ ఆఫ్ మార్మరా, డార్డనెల్స్. వాటిలో నౌకల ప్రయాణిస్తోన్న సమయంలో అందించిన సేవలకు గానూ తుర్కియే కొంత రుసుము వసూలు చేయొచ్చు. అయితే, ట్రాన్సిట్ ఫీజు వసూలు చేయడానికి అనుమతి లేదు.ఇదిలా ఉంటే.. ఉత్తరాన ఇరాన్, దక్షిణాన ఒమన్ వరకు వ్యాపించి ఉన్న కీలక జలసంధే ఈ హార్మూజ్. ఇక్కడి నుంచి వెళ్లే నౌకలపై టోల్ వసూలుచేయడం ద్వారా సమీకరించిన డబ్బును తమ దేశ పునర్నిర్మాణానికి ఉపయోగిస్తామని ఇరాన్ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇన్నాళ్లూ ప్రపంచ దేశాలకు హార్మూజ్ ఒక అంతర్జాతీయ జలమార్గంగా ఉంది. దాంతో ఎలాంటి ఫీజులు చెల్లించ లేదు. ఈ జలసంధి మీదుగా ఇంధన ఎగుమతులపై ఆధారపడిన దేశాలు ఈ టోల్ డిమాండ్లపై ఆందోళన చెందుతున్నాయి. ఈ జలమార్గాన్ని ఏ దేశమూ తన అధీనంలో ఉంచుకోలేదంటూ వ్యాఖ్యానిస్తున్నాయి. మరి ఈ డిమాండ్లు నెరవేరుతాయో, లేదో చూడాలి..!

## ఇజ్రాయెల్‌ని తిట్టి.. పోస్ట్ డిలీట్

### మంత్రి నిర్ణయం వెనక మునీర్ ఒత్తిడి!

ఇస్లామాబాద్:లెబనాన్‌లో ఇజ్రాయెల్ నరమేధం సృష్టిస్తోందంటూ పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన పోస్టు వివాదాస్పదమైంది. అమెరికా-ఇరాన్ శాంతి చర్చల్లో తటస్థ పాత్ర పోషిస్తున్నట్లు పేర్కొన్న దేశం నుంచి ఇలాంటి ప్రకటనలు రావడం ఏంటని ఇజ్రాయెల్ ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశాన్ని క్యాన్సర్‌తో పోల్చిన ఖవాజా తర్వాత ఆ పోస్టు డిలీట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ జోక్యంతోనే ఖవాజా వెనక్కి తగ్గినట్లు భారత నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి.పాక్ మంత్రులు బాధ్యతారాహిత్య ప్రవర్తన వల్ల ఆ దేశ మధ్యవర్తిత్వ పాత్రకు ప్రాధాన్యం తగ్గి.. సీజ్‌ఫైర్ ప్రక్రియకు అంతరాయం కలగవచ్చనే ఉద్దేశంతోనే మంత్రిపై మునీర్ ఒత్తిడి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. పాక్ తటస్థ పాత్రను ఇలాంటి చర్యలు దెబ్బతీస్తాయని మునీర్ భావించి ఉంటాడని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ శాంతి చర్చల ప్రక్రియ విఫలమైతే గల్ఫ్‌లో మళ్లీ ఘర్షణలు చెలరేగితే ఇంధన ధరలు భగ్గుమంటాయి. ఇప్పటికే ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పాక్ పరిస్థితిని ఈ పరిణామాలు మరింత దిగజార్చుతాయనే ఆందోళన కూడా మునీర్ జోక్యానికి కారణం కావొచ్చనే వాదనలు కూడా వినబడుతున్నాయి. పశ్చిమాసియాలో అస్థిరతలు తన సరిహద్దుల వరకు విస్తరించి, ఉగ్రవాద కార్యకలాపాలు పెరగవచ్చనే భయం కూడా పాక్‌కు లేకపోలేదు.ఇవన్నీ ఒక ఎత్తైతే.. మునీర్ సారథ్యంలోని సైన్యం పాక్ విదేశాగ విధానంపై తిరుగులేని నియంత్రణను కలిగి ఉందని, పౌర ప్రభుత్వ అధికారం పరిమితమేనని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అమెరికా-ఇరాన్ చర్చలు సహా పలు కీలక దౌత్యపరమైన అంశాల్లో పౌర నాయకత్వాన్ని పక్కన పెడుతున్నారనే దానికి తాజా ఘటన అద్దంపడుతోందని తెలిపాయి.

## నేడు ఇస్లామాబాద్ వేదిక అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు

ఇరాన్ ఖండించింది. వారిద్దరూ తమ రాజధాని టెహ్రాన్‌లోనే ఉన్నారని చెప్పింది. ఒకవేళ చర్చలంటూ జరిగితే.. హార్మూజ్‌పై నియంత్రణ, తమ దేశంపై ఉన్న ఆంక్షల నుంచి ఉపశమనం, తన మిత్రపక్షాలపై దాడులు చేయకూడదంటూ 10 పాయింట్ల డిమాండ్ల పైనే ఇరాన్ పట్టుబట్టే అవకాశం ఉంది. ఇక, లెబనాన్‌లోని ఇరాన్ మిత్రపక్షం హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగడం లేదు. సీజ్÷ర్ ప్రకటన తర్వాతే అక్కడ మారణహోమం సృష్టించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న అపనమ్మకం, ఇజ్రాయెల్ దూకుడు కారణంగా ఈ చర్చల్లో పురోగతిని ఆశించలేమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మాతో ఆడుకోవాలని చూస్తే..! - ఇరాన్‌కు అమెరికా హెచ్చరిక

అమెరికా-ఇరాన్ మధ్య పాకిస్థాన్ వేదికగా జరగనున్న శాంతి చర్చలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తు న్నాయి. ఈ చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇస్లామాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "మేం చర్చల కోసం ఎదురుచూస్తున్నాం. అవి సానుకూలంగా ఉంటాయని ఆశిస్తున్నాం. ఇరాన్ నేతలు చిత్తశుద్ధితో చర్చలకు సిద్ధంగా ఉంటే.. మేం కచ్చితంగా సహకారం అందిస్తాం. ఒకవేళ వారు మాతో ఆడుకోవాలని చూస్తే.. మా బృందం కూడా అదే రీతిలో వ్యవహరిస్తుందని తెలుసుకుంటారు" అని జేడీ వాన్స్ హెచ్చరించారు.పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభాన్ని ముగించేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో కీలక పరిణామం చోటుచేసుకోనుంది. ఇస్లామాబాద్ వేదికగా మరికొన్ని గంటల్లో శాంతి చర్చలు జరిపేందుకు ఇరు దేశాలు సిద్ధమయ్యాయి. ఇరాన్ బృందం ఇప్పటికే ఇస్లామాబాద్ చేరుకోగా.. అమెరికా ప్రతినిధి బృందం మరికొన్ని గంటల్లో పాకిస్థాన్‌కు రానుంది. ఇరు దేశాల ప్రతినిధి బృందాలు ప్రత్యక్షంగా చర్చలు జరుపుతాయా? లేదా పరోక్షంగానా? అనే అంశంపై సమాచారం లేదు అయితే, ఈ చర్చల కోసం డొనాల్డ్ ట్రంప్ తమకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారని, ఏ విధంగా కొనసాగుతాయో చూడాల్సి ఉందని జేడీ వాన్స్ పేర్కొన్నారు.

## ట్రంప్ చెప్పినా.. తగ్గేదేలే..

**బీరూట్(జనంసాక్షి):**లెబనాన్‌పై దాడులను ఆపాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విజ్ఞప్తి చేసినప్పటికీ ఇజ్రాయెల్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. రెండు పట్టణాలపై ఇజ్రాయెల్ దళాలు వైమానిక దాడులు జరిపాయని, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని లెబనాన్ ఆరోపించింది. అందుకే హెజ్‌బొల్లా ప్రతీకార దాడులు జరిపినట్లు పేర్కొంది. అయితే, లెబనాన్‌లో దాడులు ఆపకపోతే అమెరికాతో జరిపే శాంతి చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ హెచ్చరించిన తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం.ఇజ్రాయెల్‌లోని మిస్గావ్ ఆమ్ ప్రాంతంలో రాకెట్ దాడులు చేశామని, తమ ప్రజలను రక్షించుకోవడంలో భాగంగానే ఈ ప్రతీకార చర్యలకు దిగినట్లు హెజ్‌బొల్లా ఓ ప్రకటనలో పేర్కొంది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని పదే పదే ఉల్లంఘిస్తోన్న ఇజ్రాయెల్.. లెబనాన్ గ్రామాలపై దాడులు చేస్తుండటం వల్లే తాము ఈ విధంగా ప్రతిస్పందించాల్సి వస్తోందని తెలిపింది. మరోవైపు, రెండు వారాల పాటు కాల్పుల విరమణకు సంబంధించి అమెరికాతో జరిగే చర్చల్లో లెబనాన్ అంశం కూడా ఉందని ఇరాన్ చెబుతోంది. అయినప్పటికీ, ఇజ్రాయెల్ భారీ స్థాయిలో దాడులు జరుపుతోంది. ఇటీవల కేవలం పది నిమిషాల్లోనే 100 లక్ష్యాలపై దాడులు చేసినట్లు సమాచారం.

మాజీ విదేశాంగ మంత్రి మృతి

ఇరాన్‌లో ఇటీవల జరిగిన వైమానిక దాడుల్లో గాయపడిన ఆ దేశ మాజీ విదేశాంగశాఖ మంత్రి కమాల్ ఖరాజీ మృతి చెందినట్లు టెహ్రాన్ మీడియా పేర్కొంది. ఇరాన్ సంస్కరణవాది, అధ్యక్షుడు మొహమ్మద్ ఖతామీ హయాంలో ఖరాజీ విదేశాంగ మంత్రిగా.. సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీకి విదేశీ వ్యవహారాల సలహాదారుడిగా పనిచేశారు. అణుబాంబు తయారు చేసే సాంకేతిక సామర్థ్యం ఇరాన్‌కు ఉందంటూ 2022లో సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే, దీన్ని రూపొందించడంపై ఇరాన్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని అప్పట్లో ఆయన పేర్కొన్నారు.

## ఇరాన్ యుద్ధంలో షాహిద్ డ్రోన్లను కూల్చాం: జెలెన్‌స్కీ

టెల్‌అవీవ్:అమెరికా స్థావరాలే లక్ష్యంగా గల్ఫ్ దేశాల్లో ఇరాన్ చేసిన ప్రతీకార దాడులను తమ దళాలు సమర్థంగా తిప్పికొట్టాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఆ దేశాలపై ఇరాన్ ఉపయోగించిన షాహెద్ డ్రోన్లను తమ దళాలు కూల్చాయన్నారు. అటువంటి డ్రోన్లనే రష్యా తమపై వాడుతోందని వెల్లడించారు. వాటిని ఎదుర్కోవడానికి తమ సైన్యం ఉపయోగిస్తున్న దేశీయ ఇంటర్ సెప్టర్ డ్రోన్లను పశ్చిమాసియా దేశాలు కోరడంతో తమ దళాలను అక్కడికి పంపినట్లు తెలిపారు. గల్ఫ్ దేశాల్లోకి దూసుకొస్తున్న శత్రు డ్రోన్లను కూల్చేయడమే కాకుండా.. ఆయా దేశాల రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడానికి కూడా తమ బలగాలు సహాయపడ్డాయని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. దాదాపు 228 మంది ఉక్రెయిన్ నిపుణులను గల్ఫ్ దేశాల్లో మోహరించామన్నారు. ఇందుకు బదులుగా తమకు చమురు, డీజిల్, ఇతర ఆయుధాలు ఎగుమతి చేసేందుకు గల్ఫ్ దేశాలు అంగీకరించాయన్నారు. ఆయా దేశాలతో చేసుకున్న ఈ ఒప్పందాలు ఉక్రెయిన్ ఇంధన స్థిరత్వాన్ని బలోపేతం చేస్తాయన్నారు. షాహెద్-136 డ్రోన్)లను రష్యా.. ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుందని వాటిని ఎలా ప్రయోగించాలో ఇరాన్ రష్యాకు నేర్పించిందని జెలెన్‌స్కీ అన్నారు. అంతేకాకుండా వాటిని ఉత్పత్తి చేసే సాంకేతికతను కూడా ఆ దేశానికి ఇచ్చిందన్నారు. ఆ తర్వాత మాస్కో వాటిని తమ విడి భాగాలతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. డ్రోన్లను ఎదుర్కోవడమే కాకుండా.. వాటి తయారీలోనూ తమ దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.

## వైట్‌హౌస్‌లో ఇన్‌సైడర్ ట్రేడింగ్?



వాషింగ్టన్:ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటినుంచి స్టాక్ మార్కెట్‌లో అసాధారణ స్థాయిలో కొన్ని లావాదేవీలు జరుగుతుండటం ఆందోళనలు కలిగిస్తోంది. యుద్ధానికి సంబంధించిన ప్రధాన విధానపరమైన నిర్ణయాలు బహిరంగంగా ప్రకటించడానికి కొన్ని గంటలు, నిమిషాల ముందు అనుమానాస్పద ట్రేడింగ్‌లు జరుగుతుండడం గమనార్హం. వీటిలో కొంతమంది ట్రేడర్లు మిలియన్ల కొద్దీ లాభాలు ఆర్జించారు. దీంతో స్టాక్ మార్కెట్‌లో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరుగుతున్నట్లు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే వీరిలో ఎక్కువమంది అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్‌హౌస్ సిబ్బంది, వారి సన్నిహితులే ఉన్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఇరాన్ యుద్ధం విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకునే నిర్ణయాల గురించి అంతర్గత సమాచారం తెలిసినవారు దాన్ని పలువురు మదుపర్లకు లీక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తమ లాభం కోసం వైట్‌హౌస్ సిబ్బంది రహస్య సమాచారాన్ని లీక్ చేస్తున్నారని వచ్చిన ఆరోపణలను యుద్ధం మొదట్లో అమెరికా అధ్యక్ష కార్యాలయం కొట్టివేసింది. అయితే సున్నితమైన సమాచారంతో ముడిపడి ఉన్న ఫ్యూచర్స్ మార్కెట్లలో మదుపు చేయవద్దని తాజాగా వైట్ హౌస్ తమ సిబ్బందిని హెచ్చరించినట్లు తెలుస్తోంది. దీంతో ఈ అనుమానాలకు మరింత బలం చేకూరినట్లైంది. రహస్య విధాన నిర్ణయాలపై ప్రకటన వెలువడకముందే వాటికి సంబంధించిన సంస్థల్లో పెట్టుబడులు నమోదవుతుండడంపై దర్యాప్తు చేపట్టాలని పలువురు మార్కెట్ పరిశీలకులు, అమెరికా చట్టసభ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

**ఇన్ సైడర్ ట్రేడింగ్‌పై అనుమానాలకు తావిస్తున్న ఘటనలు..**

జనవరి: వెనెజువెలాలో అమెరికా సైనిక చర్యకు ముందు ఆయిల్ కంపెనీలకు సంబంధించిన స్టాక్స్‌పై అధిక పెట్టుబడులు నమోదయ్యాయి.

మార్చి మొదటి వారం: ఇరాన్‌పై అమెరికా దాడి జరగడానికి కొన్ని గంటల ముందు కొందరు వ్యక్తులు తమ గుర్తింపు బయటపెట్టకుండా ఇరాన్‌పై యుద్ధం దాడి జరుగొచ్చన్న అంచనాలు వేసి పాలీ మార్కెట్ (బెట్టింగ్ లాంటిది) కాంట్రాక్టులపై భారీగా పెట్టుబడులు పెట్టి, లాభాలు ఆర్జించారు.

మార్చి చివర-ఏప్రిల్ ప్రారంభం: ఇరాన్‌పై దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడానికి కొన్ని నిమిషాల ముందు క్రూడ్ ఆయిల్ ఫ్యూచర్స్ షేర్లు భారీగా చేతులు మారాయి. ఆ ప్రకటన తర్వాత చమురు ధరలు పడిపోయాయి. చరిత్రలోనే అతిపెద్ద ఇన్‌సైడర్ ట్రేడింగ్ కేసులలో ఇదొకటి అయ్యే అవకాశం ఉందని పలువురు అమెరికా చట్టసభ సభ్యులు అభిప్రాయం వ్యక్తంచేశారు. కాల్పుల విరమణ ప్రకటనకు ముందు కూడా పెద్దఎత్తున లావాదేవీలు నమోదు అయ్యాయి.

# ప్రజా ఆరోగ్య రక్షణే.. ప్రభుత్వ ధ్యేయం

- తెలకపల్లిలో అత్యవసర సేవల కోసం ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- 24/7 గంటల వైద్య సేవలకు కృషి



**తెలకపల్లి, ఏప్రిల్ 10 (జనం సాక్షి):** ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రానికి చేరుకున్నవారు మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర వైద్య సేవల నిమిత్తం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ట్రామా సెంటర్ ఏర్పాటుచేసి24/7 వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు, రోగులకు, నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నామని, మారుమూల ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రజా పాలన ప్రభుత్వం ఎన్నో రకాల సదుపాయాలను, సంక్షేమ ఫలాలను అందిస్తుందని వాటిని ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, కమిషనర్ సంగీత సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి నాయక్, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎం యాదయ్య, స్థానిక సర్పంచ్ కొమ్ము కొమ్ము చంద్రశేఖర్, ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






**జిహెచ్ఎంసికి కౌంట్‌డౌన్ మే 6 డెడ్‌లైన్**
- జిహెచ్ఎంసి కమిషనర్‌కు లోకాయుక్త స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.
- మే 6లోపు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.
- ఆలస్యం చేస్తే కఠిన చర్యలు, సస్పెన్షన్ వరకు వెళ్లే అవకాశం ఉంది.

## బంజారాహిల్స్‌లో
# 'నిలోఫర్ ఛత్' భారీ స్కాం!
### అధికారుల కలెక్షన్ దందా బట్టబయలు

- హైకోర్టు ఆదేశాలకే సవాలు.. లోకాయుక్త ఫైర్
- ఇన్చార్జి ఏసీపీ, సెక్షన్ అధికారులపై తీవ్ర ఆరోపణలు




**ఖైరతాబాద్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :**
గరంలోని ప్రైమ్ లొకేషన్ అయిన బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లో "నిలోఫర్ ఛత్" పేరిట నడుస్తున్న అక్రమ నిర్మాణం ఇప్పుడు భారీ అవినీతి స్కాంగా మారింది. హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ, జిహెచ్ఎంసి అనుమతులు లేకుండానే 6వ అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ హై ప్రొఫైల్ రెస్టారెంట్ వెనుక కోట్ల రూపాయల డీల్ జరిగిందన్న ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ వ్యవహారంపై తెలంగాణ లోకాయుక్త సీరియస్‌గా స్పందించడంతో, ఇప్పటివరకు మౌనంగా ఉన్న జూబ్లీహిల్స్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికార యంత్రాంగంపై ఇప్పుడు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**కలెక్షన్ చైన్- ఒక్కో అధికారికి ఒక్కో రోల్?**
సమాచారం ప్రకారం... ఈ అక్రమ నిర్మాణానికి అనుమతులు లేకపోయినా, సంబంధిత అధికారుల అండతోనే పనులు సాగినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఈ పరిధిలో పనిచేసిన సెక్షన్ అధికారి సుధాకర్, ఏసీపీ ఇంజా శ్రీనివాస్ (ప్రస్తుతం దుండిగల్ సర్కిల్) నుంచి ప్రారంభమైన ఈ దందా, ప్రస్తుతం ఇంచార్జ్ ఏసీపీ సురేష్, సెక్షన్ అధికారి సాయి కిరణ్ వరకు కొనసాగినట్టు సమాచారం.
అక్రమ నిర్మాణదారుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి, చర్యలు తీసుకోకుండా వదిలేసినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల మౌనం, మార్పులు జరిగినా దందా కొనసాగడం, ఇవన్నీ కలిసి ఒక సిస్టమేటిక్ కలెక్షన్ నెట్‌వర్క్ ఉన్నట్టు సూచిస్తున్నాయి.

**హైకోర్టు ఆదేశాలు లెక్కచేయని టౌన్ ప్లానింగ్**
హైదరాబాద్ హైకోర్టు స్పష్టమైన నిషేధం ఉన్నప్పటికీ, జిహెచ్ఎంసి అనుమతి లేకుండా నిర్మాణం ఏర్పాటుతోపాటు 6వ అంతస్తులో కమర్షియల్ రెస్టారెంట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. హై ప్రొఫైల్ సీటింగ్, భారీ వ్యాపారం ఇవన్నీ చట్టాన్ని బహిరంగంగా సవాలు చేసినట్లుగా మారాయి. "అధికారుల అండ లేకుండా ఇది సాధ్యమా?" అన్న ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఉపలోకాయుక్త జగ్ జీవన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 నెలలుగా ఫిర్యాదు పెండింగ్‌లో ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అక్రమ నిర్మాణాలా పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. "చట్టాన్ని ఉల్లంఘించిన వారెవరైనా వదిలిపెట్టం" అని స్పష్టం చేశారు.

**పెద్ద స్కాంవైపు మలుపు**
ప్రధాన రహదారిలోనే అక్రమ నిర్మాణం, పలు అధికారుల మార్పుల తర్వాత కూడా కొనసాగిన దందా, ఫిర్యాదులు ఉన్నా చర్యలు లేకపోవడం.. ఇవన్నీ కలిసి ఇది కేవలం ఒక కేసు కాదు.. పెద్ద అవినీతి నెట్‌వర్క్ ఉన్నట్టు సంకేతాలు ఇస్తున్నాయి. బంజారాహిల్స్‌లో రోడ్డు నెంబర్ 12లోని 'నిలోఫర్ ఛత్' వ్యవహారం ఇప్పుడు సాధారణ అక్రమ నిర్మాణం కాదు, అధికారులు కలసి నడిపిన కోట్లు కట్టల అవినీతి స్కాంగా మారింది. లోకాయుక్త చర్యలతో నిజాలు ఎంతవరకు బయటపడతాయో... బాధ్యులపై నిజంగా చర్యలు తీసుకుంటారో చూడాలి.




- ఐదుగురు నిందితులపై కేసులు.. ప్రధాన నిందితుడు హెడ్ కానిస్టేబుల్
- నకిలీ ఖాతాలు సృష్టించి జీతాలు జమ చేసి దుర్వినియోగం

## పోలీస్ కమిషనరేట్‌లో
# జీతాల కుంభకోణం
### మరణించిన కానిస్టేబుళ్ల పేర్లతో రూ.1.40 కోట్లు గోల్‌మాల్

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన భారీ జీతాల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. పోలీస్ శాఖలో గతంలో మరణించిన ఉద్యోగుల వివరాలను అడ్డుపెట్టుకుని, నకిలీ అకౌంట్ల ద్వారా సుమారు రూ. 1.40 కోట్లు (రూ. 1,40,18,308) ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది. ఈ అక్రమాలకు సంబంధించి ఏసీపీ (టాస్క్ ఫోర్స్) వాసాల సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ 1-టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.
కుంభకోణం ఇలా జరిగింది.. కరీంనగర్ సిటీ పోలీస్ కమిషనరేట్ సీపీ కార్యాలయంలోని పే సెక్షన్‌లో గతంలో పనిచేసిన నీలం రామ్మోహన్ (హెడ్ కానిస్టేబుల్) తన విధుల్లో భాగంగా గతంలో మరణించిన ముగ్గురు పోలీస్ కానిస్టేబుళ్ల (సి. హెచ్. రవీందర్, కె. గంగస్వామి, కె. రవి) ఎంప్లాయీ ఐడీలను సేకరించాడు. వీరి పేర్లకు బదులుగా లావుడియా రవి, గంగరాజు చుక్కా, శంకర్ నామతాబాబ్ అనే ముగ్గురు ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో కరీంనగర్‌లోని భగత్ నగర్, బొమ్మకల్ హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్ బ్రాంచీలలో నకిలీ ఖాతాలను సృష్టించాడు. ఈ ఖాతాలకు తన సొంత ఈమెయిల్ ఐడీలు, ఫోన్ నంబర్లను లింక్ చేసి జూన్ 2022 నుంచి మార్చి 2026 వరకు ప్రతి నెలా జీతాలు జమ అయ్యేలా పన్నాగం పన్నాడు.
నకిలీ ఖాతాల్లో జమ అయిన డబ్బును రామ్మోహన్ ఏటీఎంల ద్వారా డ్రా చేయడమే కాకుండా, తన వ్యక్తిగత ఖాతాలకు ఐఎంపీఎస్ ద్వారా మళ్లించుకున్నాడు. ఈ నకిలీ జీతాల ఖాతాలపై లోన్లు పొంది, ప్రభుత్వ సొమ్ము నుండే ఈఎంఐలు చెల్లించబడేలా సెట్టింగ్ చేసుకున్నాడు.
ఈ కుట్రలో నీలం రామ్మోహన్ (52)తో పాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వై.వి. ముని రామయ్య (61), కరీంనగర్‌కు చెందిన ప్రైవేట్ వ్యక్తులు లావుడియా రవి (42), చుక్కా గంగరాజు (33), శంకర్ నామతాబాబ్ (46) సహకరించినట్లు విచారణలో ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఈ ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.
ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ వ్యవస్థను మోసం చేసే ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని, ఈ కేసులో ఇంకా లోతైన దర్యాప్తు కొనసాగుతోందని పోలీస్ శాఖ స్పష్టం చేసింది. నిందితుల నుంచి బంగారు ఆభరణాలు (344.1 గ్రాములు), నగదు (రూ. 68,000), మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.
కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, జీతాల చెల్లింపుల్లో అనుమానాస్పద లావాదేవీలను గమనించి సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించానని తెలిపారు. ప్రభుత్వ ధనాన్ని అక్రమంగా దారి మళ్లించిన నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో లోతైన దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

### చిన్నారులకు సమతుల్య ఆహారం అందించాలి

**రాయికల్ :** చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు రోగ నిరోధక శక్తికి,మానసిక వికాసానికి సమతుల్యమైన ఆహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనుహ్య అన్నారు. శుక్రవారం రాయికల్ మండలం ఇటిక్యాల సెక్టార్ లోని ఇటిక్యాల గ్రామంలో గల మూడవ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల పెరుగుదలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ.. నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల పెరుగుదల వివరాలు తీసుకొని సమతుల్య ఆహారం, ఆహార లోపం దాని ప్రభావాల గురించి వివరించారు. కాగా చిన్నారులకు సమతుల ఆహారం ఇవ్వడం వల్ల మానసిక శారీరక ఎదుగుదలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని, చిన్నతనంలోనే ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారం అందించాలన్నారు.



## సమస్యలపై నర్సింగ్ విద్యార్థుల ఆందోళన

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 10 (జనంసాక్షి):** వంద ఇరవై మందికి ఒకే టాయిలెట్.. శుభ్రం చేయకుండా కంపు కొడుతుంది. పాడైన భోజనం పెట్టి పస్తులు ఉంచుతున్నారు.. గదుల్లో పాములు వస్తున్నా పట్టించుకోవడం లేదు.. అని ఆగ్రహించిన నర్సింగ్ విద్యార్థినిలు రోడ్డెక్కి ఆందోళన చేసిన ఘటన మెదక్ పట్టణంలో శుక్రవారం జరిగింది. మెదక్ నర్సింగ్ కళాశాలలో విద్యార్థుల కష్టాలు వర్ణనాతీతం. 120 మందికి ఒకే టాయిలెట్ అందులో వెళ్లామన్న శుభ్రం చేయకపోవడం వల్ల కంపు కొడుతుంది. అయినా ఓర్చుకొని ఉన్నా రుచి పచి లేని పాడైన భోజనం పెట్టి పస్తులు ఉంచుతున్నారు. ప్రతీ విద్యార్థి నర్సింగ్ కోర్సులో చేరేందుకు జాయినింగ్ రుసుము రూ. 20 వేలతో పాటు మెస్ చార్జీ కింద నెలకి రూ. 6 వేలు విద్యార్థుల వద్ద నుంచి వసూలు చేస్తున్నట్టు తెలిపారు. కానీ ప్రతి నెల డబ్బులు తీసుకున్న నాణ్యమైన భోజనం పెట్టడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఒకే టాయిలెట్లో అందరూ వెళితే ఎలా ఉంటుందని ప్రశ్నించారు. కనీసం టాయిలెట్లు కూడా శుభ్రం చేయించడం లేదని, అపరిశుభ్రత ఫోటోలు చూపించారు. హాస్టల్లో అర్ధరాత్రి పాములు వస్తుంటాయని చెప్పినా ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. పాడైన ఆహారం పెట్టి పస్తులు ఉంచుతున్నారని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ గదుల్లోకి అర్ధరాత్రి వేళ పాములు వస్తున్నా ప్రిన్సిపాల్ పట్టించుకోవడం లేదని, విద్యార్థినుల భద్రతను గాలికొదిలేశారని వారు ఆరోపించారు. సమస్య తీవ్రతను గుర్తించిన కలెక్టర్ వెంటనే స్పందించి, ఆందోళన చేస్తున్న విద్యార్థినులను ప్రత్యేక బస్సులో కలెక్టరేట్కు తరలించారు. వారితో స్వయంగా మాట్లాడి సమ స్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## వీడీసీ పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** దళితులను అవమానించిన రత్నగిరిపల్లి విడిసి పైన ఎస్సీ, ఎస్టీ ,అట్రాసిటీ నమోదు చేయాలని ఏఎస్పి చైతన్య రెడ్డికి శుక్రవారం ఫిర్యాదు చేసిన రత్నగిరి పల్లి గ్రామ దళితులు. అంబేద్కర్ సంఘం నాయకులు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని రత్నగిరిపల్లి గ్రామంలో మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా ప్రతి సంవత్సరం గ్రామ సర్పంచ్ దంపతులు శ్రీరామనవమి కళ్యాణంలో కూర్చుంటారు. ఈ సంవత్సరం గ్రామ సర్పంచ్ పూజలో కూర్చోవాలి కానీ వారికి అనుకూలించలేకపోవడంతో వారికి బదులు గ్రామ వార్డు సభ్యులు మల్లరపు రమేష్ దంపతులు కూర్చుంటామని చెప్పడంతో పూజ ఖర్చు కూడా భరించాలని గ్రామ వీడిసి కమిటీ చెప్పడంతో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవంలో కూర్చుంటానని చెప్పడం జరిగిందని, దళిత వార్డు సభ్యుడని గ్రామానికి చెందిన వీడిసి కలుపుకొని మాట్లాడి దళితులను శ్రీరామనవమి పూజలో కూర్చోవద్దని వారికి తెలియకుండానే శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం పూర్తి చేశారనీ. అంతేకాకుండా దళితులు మేము చెప్పినట్టు వినాలి, చెప్పినట్టు వినకపోతే 10 పదివేల జరిమానా విధిస్తామని,మీకు వరి కోత మిషన్ కూడా పంపమని,భూమి దున్నే దానికి టాక్టర్లు కూడా పంపమని, దళితులను ఎలాంటి పనులకు కూడా గ్రామంలో చెప్పొద్దని వీడిసి తీర్మానం చేసిందని, రత్నగిరి పల్లి విడిసి పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రత్నగిరి పల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మల్లరపు రమేష్, సంకపల్లి శ్రీకాంత్, అంబేద్కర్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గైని రాజు ఉపాధ్యక్షులు సురేష్ డిమాండ్ చేశారు, లేకపోతే అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ధర్నాలు చేపడతామని డిమాండ్ చేశారు.

## అంబర్‌పేట్‌లో బాలికపై లైంగిక దాడి

**అంబర్‌పేట్, ఏప్రిల్ 10 (జనం సాక్షి):** నగరంలోని అంబర్‌పేట్ పరిధిలోని గోల్నాక ప్రాంతంలో ఓ బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసుల వివరాల ప్రకారం, గోల్నాక తులసీరామ్‌నగర్‌కు చెందిన 13 ఏళ్ల బాలికకు సామాజిక మాధ్యమంలోని చిన్న వీడియోల ద్వారా కాచిగూడ-గోల్నాక ప్రాంతానికి చెందిన మరో బాలుడు పరిచయమ య్యాడు. ఈ పరిచయం స్నేహంగా మారి, అనంతరం ఆ బాలుడు బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిసింది. ఈ విషయం బాలిక ద్వారా తెలుసుకున్న తల్లిదండ్రులు వెంటనే కాచిగూడ పోలీసు స్థావరంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేసి కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడైన బాలుడిని అదుపులోకి తీసుకుని బాలల న్యాయస్థానంలో హాజరు పరిచి, బాల సవరణ గృహానికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## జూరాల డ్యాం పర్యవేక్షణ శూన్యం,
# స్వార్థం అమాంతం!

- రోజురోజుకు పెరుగుతున్న ఆయకట్టు
- వ్యవసాయ కూలీల వలసలు ఆగేటట్టు లేదు
- శిరసుకు నీడ ఇవ్వని.. గొంతు తడిపేందుకు గుక్కెడు నీళ్లు ఇవ్వని డ్యాం
- గత 20 ఏళ్ళు పైగా ఆ డ్యామ్‌పై సీత చూపే ప్రభుత్వాలకు




**జోగులాంబ గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :**
పైన చెబుతున్న విషయాలు ఎక్కడో కాదండి తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణకు తాగు సాగునీరుని ఇచ్చే ప్రాజెక్టని గుర్తుకు వచ్చేది ఇందిరా జూరాల డ్యామ్.ఆ డ్యాం పై ప్రభుత్వాలకు ఏ పాటి ప్రేమ ఉందో, దాన్ని సందర్శించె సందర్శకులపై ఏ పార్టీ దయవుండు ఒకసారి చూద్దాం.

ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రెండు నదుల మధ్య తుంగభద్ర, కృష్ణా నదిపై నిర్మించిన ఇందిరా జూరాల డ్యాం తాగు సాగు నీరు కోసం తెలంగాణ ప్రజల గొంతు తడిపేదిగా నిర్మించబడ్డది. జూరాల డ్యామ్ నిర్మించారు గాని ఆ డ్యామ్ పై ఏళ్ళు అయినా కూడా మౌలిక వసతుల రూపకల్పన చేయకపోవడం అది కేవలం ప్రాంతీయతత్వం గానే కనిపిస్తుంది, తప్ప మరో ఉద్దేశం కాదన్నది మనమిక్కడ స్పష్టంగా చెప్పుకోవచ్చు అంటున్నారు విశ్లేషకులు.

భారతదేశంలో తెలంగాణ ప్రాంతానికి ఒక ప్రత్యేకమైన స్థానం అదేంటి అంటే ఉమ్మడి తెలుగు రాష్ట్రాలను పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం లో భాగంగా ఓ 60 ఏళ్ల కలసి ఉందామనే ఒప్పందం చేసుకుంటే అది చివరాకరకు సుదీర్ఘమైన ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఆ క్రమంలోనే చాలా ఏళ్ల ప్రత్యేక తెలంగాణ కోసం వందల మంది యువకులు ప్రాణ త్యాగాలు చేశారు అందులో ప్రధాన అంశం నీళ్ల నిధులు నియమాకాల్ల కోసం పోరాటం చేసి అసువులు బారారు ఆ నేపథ్యంలో సిద్ధించినటువంటిదే తెలంగాణ.

తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ ఏ డ్యామ్ కి ఏం జరిగినా ఉన్నత అధికారులు పాలకులు లగేత్తుకొని పోతూనే ఉన్నారు, కానీ ప్రియదర్శిని ప్రాజెక్టుకు మాత్రం క్రస్ట్ గేట్లు దెబ్బతిన్నాయి,కుర్రో మొర్రో అంటున్న పాలకులకు చీమకుట్టినంత కూడా లేదు.

9 టీఎంసీల నీళ్లు నిలువ ఉన్న జూరాల ప్రాజెక్టు వరదలను, ఎండాకాలం సెలవుల సమయంలో తల్లి, పిల్ల, కృష్ణమ్మ తల్లి పరవళ్లను చూడడానికి వెళితే నెత్తిన నిలువ నీడ లేక, తాగడానికి గుక్కడు నీళ్లు లేక,తాగు,సాగునీరు కోసం నిర్మించిన ప్రాజెక్టు దగ్గర తాగడానికి గుక్కెడు నీళ్ళు లేవు, ఐదు నిమిషాలు కూర్చుని కుటుంబ సభ్యులు సేద తీరడానికి నాలుగు బెంచీలు కూడా లేవు, అంటే ఎవరి నిర్లక్ష్యం, ఎందుకని నిర్లక్ష్యం, ఎవరిపై నిర్లక్ష్యం, నిర్లజ్జగా ప్రభుత్వాలు ఉన్నాయని అంటున్నారు ప్రజలు.

జూరాల ప్రాజెక్టు నుంచి గేట్ల ద్వారా లక్షలాది క్యూసెక్కుల నీళ్లు శ్రీశైలం, నాగార్జునసాగర్,కృష్ణ బ్యారేజ్ లకు రోజుల తరబడి ప్రవహిస్తుంటే ప్రాంతీయతత్వ మీడియా మాధ్యమాలు ఎక్కడ కూడా జూరాల ప్రాజెక్టు గొప్పతనాన్ని గొప్పగా చెప్పకపోవడం వారి వారి విజ్ఞత ఏందో అర్థమవుతుందని కృష్ణా పరివాహక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఓ పక్క బాబ్లీ ప్రాజెక్టు ఎత్తు పెంచితే తెలంగాణ ప్రాంతం ఎండిపోతుంది, పోతిరెడ్డి ప్రాజెక్టుఎత్తు పెంచితే తెలంగాణ మునిగిపోతుందని మేధావి వర్గం మొత్తుకుంటుంటే అందుకు శాశ్వత పరిష్కార దిశగా అడుగులు వేయకపోవడం పాలకుల అసమర్థత కనిపిస్తుందని నీటిపారుదల మీద అవగాహన వర్గం ఆందోళన చెందుతుంది.

జూరాల ప్రాజెక్టు నిర్మాణ ఉద్దేశం తాగునీరు కోసం ఏర్పాటు చేయబడింది. దాని అలికేషన్ 9 టీఎంసీలుపైగా కాగా నీరు నిల్వ ఉంచుతున్నది 7 టీఎంసీలు సిల్టు రెండున్నర టీఎంసీ ఇక మిగిలింది కేవలం నాలుగు టిఎంసిల నీరు మాత్రమే అంటే ఈ నాలుగు టీఎంసీల నీళ్లు జూరాల బ్యాక్ వాటర్ కు అనుసంధానంగా నిర్మించిన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాన్నికి ఎన్ని టీఎంసీలు కేటాయించాలి మహబూబ్నగర్ రంగారెడ్డి తాగునీరు ఎన్ని టీఎంసీలు కేటాయించాలి ఇలా చెప్పుకుంటూ పోతే జూరాల ప్రాజెక్టు నిర్మాణం ఆందోళనకరంగా ఉంటుంది.

జూరాల ప్రాజెక్టు ఒకపక్క సిల్ట్ తో పేరుకు పోతుంటే, మరోపక్క గేట్ల రోపులు బలహీన పడిపోతుంటే, మౌలిక వసతుల ఏర్పాటు చేయలేక చాగీల పడిపోతుంటే, నిర్వహణ శూన్యం, స్వార్థం అమాంతం అని అంటున్నారు ప్రజలు. ఇప్పటికైనా జూరాల డాం పై మరియు దగ్గర ఒక అందమైన నీటిపారుదల రంగానికి చెందిన పార్కును ఏర్పాటు చేయాలని అదే సరసన ఒక అందమైన బృందావనాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టులను కీర్తించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## హయత్‌నగర్‌లో దోమలపై యుద్ధం

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించిన ఫాగింగ్ యంత్రాలు
- ప్రజల స్వంత నిధులతో దోమల నివారణకు చర్యలు
- చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకు, లార్వా నియంత్రణకు డ్రోన్లు, గంబూజియా చేపలు



**హయత్‌నగర్, ఏప్రిల్ 10 (జనంసాక్షి):** ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయంలో నూతన ఫాగింగ్ యంత్రాలను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా నియోజకవర్గ ప్రజలు దోమల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి "దోమల పై యుద్ధం" అనే కార్యక్రమంలో భాగంగా తన పిలుపు మేరకు అభిమానులు తమ స్వంత నిధులతో ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసి నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాల్లో సాయంత్రం పూట ఫాగింగ్ చేయడం జరుగుతోందని తెలిపారు. భారస ప్రభుత్వంలో కేటీఆర్ సూచనల మేరకు ప్రజా సమస్యల మీద ఎంతో చిత్తశుద్ధితో, ముందుచూపుతో ఆలోచించి నియోజకవర్గ పరిధిలోని చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకు పేరుకొనిపోకుండా, కాలనీవాసుల సౌలభ్యం కోసం దోమల నివారణకు డ్రోన్ల సహాయంతో ప్రయోగాత్మకంగా పరీక్షలు నిర్వహించి సఫలీకృతం కావడం జరిగిందని తెలిపారు. చెరువుల్లో దోమల వల్ల ఉత్పన్నమయ్యే లార్వాను అరికట్టడానికి వందలాది గంబూజియా జాతికి చెందిన చేపపిల్లలను చెరువులోకి వదిలి లార్వాను మింగేయడం జరిగిందని వివరించారు. డ్రోన్ పరిజ్ఞానం ఉపయోగించి చెరువు మధ్యలోకి వెళ్లడం సాధ్యం కాని చోట్ల కూడా దోమల నివారణకు మందులు చల్లడం జరిగిందని గుర్తు చేశారు. నోరు తెరిస్తే నోట్లోకి దోమలు పోతున్నాయి, గద్దల్లా పీకు తింటున్న దోమలపై యుద్ధాన్ని ప్రకటించవలసిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. ఇప్పటికి కూడా ఆయిల్ బాల్స్, గంబూజియా చేపల ప్రస్తావన ఎక్కడ లేకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని హెచ్చరించారు. కొన్ని రోజులుగా సుధీర్ రెడ్డి దోమలపై యుద్ధం కార్యక్రమం చేయడం వల్ల ప్రభుత్వంలో చలనం వచ్చి డివిజన్‌కు ఒక్కో ఫాగింగ్ యంత్రం కేటాయించారని, ఇదంతా సుధీర్ రెడ్డి చేసిన పోరాట పటిమ వల్లే సాధ్యమైందని ప్రజలందరూ సంతోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, పలువురు డిప్యూటీ కమీషనర్లు, ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం

### ప్రతిమ ఫౌండేషన్ మెగా హెల్త్ క్యాంప్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** ప్రజల ఆరోగ్య పరిరక్షణ పట్ల తమ అంకితభావాన్ని మరోసారి చాటుతూ ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్నూరు కాపు సత్రం వేములవాడలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో నిర్వహించబడగా స్థానిక ప్రజల నుండి భారీ స్పందన లభించింది. ఈ సందర్భంగా డా. చెన్నమనేని వికాస్ మరియు డా.దీప మాట్లాడుతూ సమాజ సేవే తమ ధ్యేయమని,ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. అన్ని వైద్య విభాగాల నిపుణుల సహకారంతో నిర్వహించిన ఈ క్యాంప్‌లో సుమారు 563 మంది ఓపి నమోదు కావడం ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు.అత్యవసరమున్న 52 మంది రోగులకు ప్రతిమ హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగిందని,వైద్య రంగంలో ఉన్న లోటుపాట్లను భర్తీ చేస్తూ, గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలను తీసుకువెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామన్నారు.

ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం ఒక కీలక భాగమన్నారు.ఈ మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం కావడంలో సహకరించిన వైద్యులు, స్వచ్ఛంద సేవకులు మరియు స్థానిక ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తోట రాజు, ముత్యం మైలారం శ్రీనివాస్, బోనాల సాగరిక-శివ,బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య,డాక్టర్లు, ప్రతిమ సిబ్బంది, టెక్నీషియన్లు , ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కిరాయి మూకలతో బీజేపీ చేస్తున్న దాడులు సరైనవి కావు

### నిజామాబాద్ నగర కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ




**నిజామాబాద్ సిటీ (జనం సాక్షి) :** బీజేపీ చేస్తున్న అక్రమ వసూళ్లను బయటపెట్టినందుకు ఈరోజు కిరాయి మూకలను ఉపయోగించి బహిరంగంగా దాడులకు పాల్పడుతున్నారు.ప్రజల ముందుకు నిజాలను తీసుకువస్తే, వాటికి సమాధానం చెప్పలేక భయపడి ఇలాంటి దౌర్జన్యాలకు దిగుతున్నారు. జిల్లాల రమేష్ పై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి తీవ్ర అవమానం మాత్రమే కాకుండా, ప్రజల హక్కులపై నేరుగా దాడి చేయడం కూడా. ఇలాంటి దాడులు చూస్తూ ఊరుకోము. ఈరోజు రమేష్ పై దాడి చేయడం కచ్చితంగా కుట్రలో భాగమే. పోలీసు వారిని కోరడం ఏమనగా ఈ దాడిలో సరైన నిజాలు బయటపెట్టి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నాము. ఎందుకంటే ఎనిమిదవ డివిజన్ బిజెపి కార్పొరేటర్ పై రెండు రోజుల క్రితం కేసు నమోదైన విషయం మరుగున పడకముందే అదే డివిజన్ నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేసిన రమేష్ పై దాడి జరగడం కక్ష సాధింపు చర్యగా కనిపిస్తున్న తరుణంలో ఖచ్చితంగా లోతుగా పరిశీలన చేసి ఇలాంటి తప్పుడు కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలి. విమర్శలను స్వీకరించి సమాధానం ఇవ్వాల్సింది పోయి, దాడులు చేయించడం చాలా బాధాకరం. ఈ విధమైన బెదిరింపులు, దౌర్జన్యాలు ఎంత చేసినా నిజం దాచలేరు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు, సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారు. ఇలాంటి అప్రజాస్వామి క చర్యలను ఖండిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

# భార్య సర్పంచ్.. పెత్తనం భర్తదా?

### మంబాపూర్ సర్పంచ్ భర్తపై వార్డు సభ్యుల ఆగ్రహం

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యుల హెచ్చరిక
- విలేకరుల సమావేశంలో వెల్లడించిన వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, గ్రామ ప్రజలు



**పెద్దేముల్ ఏప్రిల్ 10(జనంసాక్షి) :** మహిళా రిజర్వేషన్ ద్వారా ఎన్నికైన సర్పంచ్‌కు బదులుగా ఆమె భర్త అధికారిక కార్యక్రమాల్లో పెత్తనం చెలాయించడంపై పెద్దేముల్ మండ లం మంబాపూర్ గ్రామ పంచాయతీలో తీవ్ర దుమారం రేగుతోంది. ప్రజల ఓట్లతో గెలిచిన సర్పంచ్ భార్గవి కాగా, అన్నింటా తానే సర్పం చ్ అన్నట్లుగా ఆమె భర్త శ్రీనివాస్ వ్యవహరిస్తుండటంపై వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు మండిపడుతున్నారు.

**అధికారిక కుర్చీలో సర్పంచ్ భర్త:**

గ్రామ పంచాయతీలో నిర్వహించిన ఉపాధి హామీ పథకం మీటింగ్‌లో నిబంధనలకు విరుద్ధంగా సర్పంచ్ కుర్చీలో ఆమె భర్త శ్రీనివాస్ కూర్చుని అధికారులతో సమీక్ష నిర్వహించడంపై గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికైన ప్రతినిధిని పక్కన పెట్టి, సర్పంచ్ భర్త అధికారిక సమావేశాల్లో పాల్గొనడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలోని చిరువ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసే అధికారం ఆయనకు ఎక్కడిదని వార్డు సభ్యులు నిలదీశారు.అలాగే గ్రామ పంచాయతీకి వస్తున్న నిధుల గురించి అడిగితే సమాధానం చెప్పడం లేదని, వార్డు సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమను అవమానపరుస్తున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మేము ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన తమను లెక్కచేయకుండా సర్పంచ్ భర్త పెత్తనం సాగించడం సరికాదని హితవు పలికారు. ఇప్పటికైనా ఈ ఆగడాలు ఆపకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు మీడియా ముందు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మంబాపూర్ వార్డు సభ్యులు రత్నం, నర్సింలు, అనంత, చంద్రప్ప, మాజీ సర్పంచ్‌లు శ్రవణ్, ప్రకాశం, నారాయణ, గ్రామస్తులు మైఫుజ్, హర్షవర్ధన్ రెడ్డి, యద్దప్ప, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'మెడికవర్'లో అరుదైన శస్త్రచికిత్స

- 'కరీంనగర్ వ్యక్తికి న్యూరో ఎండోస్కోపీతో కొత్త జీవితం అందించిన మెడికవర్ హాస్పిటల్స్ హైదరాబాద్ వైద్యులు
- 'మెదడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ రమేష్ శిఘాకొల్లి
- '10 సార్లు సర్జరీలు విఫలమైనా పట్టు వదలని మెడికవర్ డాక్టర్ల బృందం




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :**

ఏళ్ల తరబడి మెదడు సమస్యతో బాధపడుతూ, పదే పదే శస్త్రచికిత్సలు చేయించుకున్నా ఉపశమనం పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కరీంనగర్‌కు చెందిన ఒక వ్యక్తికి అత్యాధునిక న్యూరో ఎండోస్కోపిక్ చికిత్స ద్వారా కొత్త జీవితం లభించింది. గురువారం రోజు కరీంనగర్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ రమేష్ సిఘా కొల్లి మాట్లాడుతూ... దాదాపు 10 సార్లు శస్త్రచికిత్సలు విఫలమైన, పట్టు వదలని మెడికవర్ వైద్య బృందం మెదడులోని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని తెలిపారు. ఈ పేషెంట్ కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన విజయ్ కుమార్ అనే వ్యక్తి కొంతకాలంగా తీవ్రమైన తలనొప్పి, అతిగా నిద్రపోవడం, రోజువారీ పనులు చేసుకోలేకపోవడం, అలసట, అసహనం వంటి సమస్యలతో బాధపడుతు, పలు ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించగా, ఆయనకు హైడ్రోసెఫాలస్ అనే మెదడు సంబంధిత సమస్య ఉన్నట్లు నిర్ధారించారు. మెదడులో సెరిబ్రో స్పైనల్ ఫ్లూయిడ్ అధికంగా పేరుకుపోయి, మెదడు పై ఒత్తిడి పెరగడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుందని, ఈ సమస్యను నియంత్రించడానికి గతంలో రోగికి అనేకసార్లు షంట్ సర్జరీలు నిర్వహించారు. దీంతో రోగి, కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, చివరి ప్రయత్నంగా వారు (నన్ను)ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ రమేష్ శిఘాకొల్లిని సంప్రదించారని తెలిపారు. రోగి పూర్తి వైద్య చరిత్ర, పాత శస్త్రచికిత్సల వివరాలు, స్కానింగ్ రిపోర్టులను పరిశీలించిన అనంతరం డాక్టర్ రమేష్ బృందం అత్యాధునిక న్యూరో ఎండోస్కోపీ విధానాన్ని ఉపయోగించి శస్త్రచికిత్స చేసి రోగికి ఉపశమనం కలిగించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ శిఘాకొల్లి మాట్లాడుతూ... "హైడ్రోసెఫాలస్ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకపోవడం వల్ల రోగులు ఆలస్యంగా వస్తుంటారని, చాలామంది షంట్ సర్జరీలపైనే ఆధారపడుతుంటారు. కానీ ఇప్పుడు న్యూరో ఎండోస్కోపీ వంటి ఆధునిక పద్ధతుల ద్వారా బయటి పరికరాలు లేకుండానే శాశ్వత పరిష్కారం అందించవచ్చు. పదే పదే సర్జరీలు చేయించుకుని ఆశ కోల్పోయిన ఈ రోగి తిరిగి ఆరోగ్యంగా మారడం మాకు ఎంతో ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు, డాక్టర్ల బృందం తెలిపారు.

# నేటి నుండి కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్

**గెలిచిన జట్టుకు రూ 2 లక్షల నగదు : మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (జనంసాక్షి) :**

క్రీడల ద్వారా యువతలో నైపుణ్యాన్ని వెలికితీయాలనే సంకల్పంతో వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం ఇస్లాం నగర్‌లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి తెలిపారు.మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు ఈ క్రీడా పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మ్యాకల రవి మాట్లాడుతూ క్రీడాకారుల సౌకర్యార్థం క్రికెట్ గ్రౌండ్‌ను చదును చేసి అన్ని హంగులతో సిద్ధం చేసినట్లు తెలిపారు. కేవలం రాజకీయాలే కాకుండా, క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి గ్రామం,ఎంపిటీసీ పరిధి నుంచి ఒక టీమ్‌ను ఎంపిక చేసి ఈ పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. మండల స్థాయిలో విజేతగా నిలిచిన జట్టుకు రూ 50 వేల నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ 25 వేల నగదు బహుమతి అందజేయనున్నారు. మండల స్థాయిలో గెలిచిన జట్లు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటాయని,అక్కడ విజేతగా నిలిచిన టీమ్‌కు రూ 2 లక్షలు, రన్నరప్ టీమ్‌కు రూ 1 లక్ష బహుమతులను కేటీఆర్, లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా అందజేస్తామన్నారు. ఈ పోటీల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ వంటి ఇతర ప్రత్యేక బహుమతులు కూడా ఉంటాయన్నారు.నేటి నుండి ప్రారంభం కానున్న ఈ పోటీల్లో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు.అయన వెంట మాజీ వైస్ ఎంపీపీ ఆర్ సి రావు, సర్పంచ్లు ఊరడి రాజిరెడ్డి, రెడ్డవేణి పరశురాములు, గొట్ల కుమార్, నాయకులు రంగు రాములు,వాసాల శ్రీనివాస్, కొండపల్లి వేంకట రమణారావు, బండారి శ్రీనివాస్, సందీప్, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.




## వివాహితపై అత్యాచారం చేసిన నిందితుడు అరెస్ట్ : ఎస్ఐ నిరంజన్ రెడ్డి

**కరీంనగర్ క్రైమ్ ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** తీగలగుట్టపల్లి ప్రాంతంలో నివాసం ఉంటున్న ఓ వివాహితపై అత్యాచారం చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. భర్తతో విభేదాల కారణంగా బాధితురాలు కరీంనగర్‌లోని కేసీఆర్ బిల్డింగ్ సమీపంలో అద్దె ఇంట్లో నివసిస్తూ ఒక ప్రైవేటు విద్యాసంస్థలో ఉద్యోగం చేస్తోంది. ఈ సమయంలో గత పరిచయం ఉన్న అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన అక్షయ్ కుమార్ (34) ఆమెను తరచూ వేధింపులకు గురిచేశాడు. తనతో కలిసి జీవించమని ఒత్తిడి చేసిన నిందితుడు, ఆమె నిరాకరించడంతో బెదిరింపులకు దిగాడు. ఫోటోలు బయటపెడతానని, చంపేస్తానని బెదిరిస్తూ పలుమార్లు అత్యాచారం చేసినట్లు సమాచారం. భయంతో బాధితురాలు కుటుంబ సభ్యులకు విషయం తెలియజేసి, పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని గాలింపు చేపట్టి, తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని, అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. బాధితురాలికి ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు.

# వచ్చిందే టైం...చేసిందే డ్యూటీ.?

## తహసీల్దార్ తప్ప అందరూ అంతే?



- బయోమెట్రిక్ లేక భయం లేని అధికారులు, సిబ్బంది
- ఉదయం 11 గంటలు దాటినా విధులకు హాజరు కాని సిబ్బంది
- కార్యాలయాల్లో ఖాళీ కుర్చీల దర్శనం?
- విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యాహహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామాల ప్రజలు.?

**ధారూర్, ఏప్రిల్ 10 (జనంసాక్షి):**

మండలంలో అధికార యంత్రాంగం పనితీరు రోజు రోజుకు దారి తప్పుతోందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయోమెట్రిక్ హాజరు అమలు కాకపోవడంతో కొంతమంది అధికారులు, సిబ్బంది సమయపాలనను పూర్తిగా పక్కన పెట్టారని ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "వచ్చిందే లెక్క, పోయేది లెక్కలేనట్లు" అన్నట్టుగా పరిస్థితి ఉందని ప్రజలు అంటున్నారు. ఉదయం 10 గంటలకు కార్యాలయాలకు రావలసిన అధికారులు, సిబ్బంది 11 గంటలు దాటినా రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు అధికారులు, సిబ్బంది ఆలా వచ్చి ఇలా వెళ్తున్నారని, కలెక్టర్ కార్యాలయంలో మీటింగులు ఉన్నాయని కారణం చూపిస్తూ పనులు వాయిదా వేయడం, ఫైళ్లను పెండింగ్‌లో వేయడం సాధారణంగా మారిందని ప్రచారం జరుగుతోంది.

ప్రజలు వివిధ సమస్యలతో కార్యాలయాలకు వెళ్లినా సరైన స్పందన లేకపోవడం, అడిగితే సర్దుబాటు మాటలు చెప్పి తప్పించుకోవడం అలవాటుగా మారుతోందని మండల కార్యాలయాల్లో ఖాళీ కుర్చీల దర్శనం సాధారణ దృశ్యంగా మారింది. దీనివల్ల ప్రజలకు అందాల్సిన సేవలు ఆలస్యమవుతూ సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెవెన్యూ, మండల పరిషత్ తదితర కార్యాలయాల్లో పనులు ఆలస్యం అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్టిఫికెట్లు, పింఛన్లు, రేషన్ కార్డులు వంటి సేవలు పొందడంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగవలసి వస్తోందని ఆరోపిస్తున్నారు.

జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని మండల కార్యాలయాల్లో బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సమయపాలన పాటించని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మా గ్రామానికి చెందిన గ్రామ పాలనా అధికారి ఇప్పటి వరకు మా గ్రామానికి ఒక్క రోజు కూడా రాలేదని ఓ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ప్రెస్ నోట్ ఇవ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అంటే ఆ గ్రామ పాలనా అధికారి పనితీరు ఏ విధంగా ఉందో అర్థం అవుతుంది. మరో గ్రామ పాలనా అధికారి సైతం గ్రామాలకు వెళ్లకుండా కేవలం కార్యాలయానికి మాత్రమే పరిమితం అయినట్లు సమాచారం. ఇప్పటి వరకు వారికి కేటాయించిన గ్రామాలలోకి వెళ్లకుండా కేవలం కార్యాలయానికి మాత్రమే పరిమితం అయినట్లు ప్రజలే కాదు, ప్రజా ప్రతినిధులు కూడా నోరు మెదపడం ప్రారంభించారంటే పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ప్రజల సమస్యలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని దిద్దుబాటు చేపట్టాలా? వేచి చూడవలసిందే.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**గంగాధర ఏప్రిల్ 10 (జనం సాక్షి) :**

మండలంలోని నారాయణపూర్ గ్రామంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ సర్పంచ్ దీకొండ బాబలక్ష్మి మధు గ్రామంలోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు,పోతర్ల పద్మ,సుంకె పుష్ప,మ్యాకల శోభ,క్యాదాసి లలితలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు చిలుముల రాజయ్య , రామడుగు మాధవి,మర్రి ఓదెలు,గుర్రం రమేష్ , జడ లావణ్య,పత్రి శంకరమ్మ, మరియు అధికారులు ఊూా శైలజ , పంచాయతీ కార్యదర్శి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా రోజూ సాధన చేయాలి

### యోగాసనాలు, ధ్యానంతో ఎన్నో ఉపయోగాలు : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్




**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** రోజూ యోగా సాధన చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆయుష్ విభాగం ఇతర శాఖల సంయుక్త భాగస్వామ్యంతో యోగాపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం యోగా గురువు యోగాసనాలు వేయించి, ధ్యానం చేయించారు ధ్యానం, యోగాసనాలతో కలిగే లాభాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12 వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రోగ నిర్ధారణ పరీక్షలు, వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపడుతున్నామని వెల్లడించారు. మన దేశంలో పతంజలి యోగాను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.

ప్రతి ఒక్కరూ రోజూ అరగంట నుంచి గంట సమయం పాటు వ్యాయామం, యోగా సాధన చేయాలని పిలుపునిచ్చారు. దీంతో శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. దీంతో రోజు వారి పనితీరు, వృత్తి నిర్వహణకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్ కేంద్రాల్లో వీటిపై అవగాహన, శిక్షణ అందిస్తారని వెల్లడించారు. వైద్యులు చికిత్స, మందులతో పాటుగా యోగాసనాలు, ధ్యానం, ప్రాణాయామంతో ఎన్నో ఉపయోగాలు అని ఉన్నాయని చెబుతున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఆయుష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ముఖ్య అతిథులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, డీవైఎస్ఓ రాందాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణే ప్రథమ లక్ష్యం

- రోల్ మోడల్‌గా కరీంనగర్ నిలుస్తుంది.
- అరైవ్ అలైవ్ కార్యక్రమం విజయవంతానికి ప్రత్యేక కృషి : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :**

కరీంనగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణే ప్రథమ లక్ష్యంగా వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రత్యేక కృషి చేస్తున్నామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో కరీంనగర్ జిల్లా రోల్ మోడల్ గా నిలుస్తుందని తెలిపారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఆర్ అండ్ బి, ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖతో పాటు పలు శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల పై పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ర్యాష్ డ్రైవింగ్.. మద్యం తాగి వాహనాలు నడపడం ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం మానవ తప్పిదాల వల్లే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సిపి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ... 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 13వ తేదీ నుంచి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని చేపడుతున్నదని పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడమే లక్ష్యంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తామని ట్రాఫిక్ రూల్స్ పై గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి చైతన్యవంతులను చేస్తామని తెలిపారు. పక్క ప్రణాళికతో మండలాలు, గ్రామాల వారికి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రజలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అత్యధికంగా మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ట్రాఫిక్ రూల్స్ వాహనదారులు పాటించాలని కోరారు. విధిగా హెల్మెట్, సీటు బెల్టు తోపాటు ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ... వాహనదారులు ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొదటిరోజు (13వతేది సోమవారం) ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు 14వ తేదీన బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాల వద్ద వాహనదారులు, విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా సామూహిక ప్రమాణ స్వీకార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. 15వ తేదీన ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, అక్కడ తక్షణమే హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్స్ రోడ్ మార్కింగ్స్‌ను పునరుద్ధరించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు.

16వ తేదీన పాఠశాలల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు, చిన్నతనం నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణ అలవడేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి, హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతను వివరించాలన్నారు. 17వ తేదీన ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్) లో బాధితులకు అందించాల్సిన ప్రాథమిక చికిత్స, సహాయంపై ప్రజలకు వివరించాలని తెలిపారు. అదేవిధంగా 17వ తేదీన కరీంనగర్ పోలీస్ పోలీసు పేరేడ్ గ్రౌండ్లో పెద్ద ఎత్తున కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 18వ తేదీన వారంలో ఒక రోజు ట్రాఫిక్ ఉల్లంఘనపై జరిమానాలు విధించకుండా, కేవలం కౌన్సెలింగ్ ద్వారా వాహనదారుల్లో మార్పు తీసుకురావడం జరుగుతుందని సిపి తెలిపారు. రహదారి భద్రత అనేది కేవలం పోలీస్ బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడి ప్రధాన బాధ్యత అని సిపి పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ వెంకటరమణ, డిఎంహెచ్వో వెంకటరమణ, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి, ఆర్టీసీ, ఆర్ అండ్ బి, విద్యాశాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ జర్నలిస్టులకూ అక్రిడేషన్లు

**వెంటనే దరఖాస్తు చేసుకోండి : కమిషనర్ సిహెచ్ ప్రియాంక**

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి హెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి, స్థానికంగా, జిల్లాలలో ప్రసారాలు అందించే చానళ్ళు రాష్ట్ర,జిల్లా స్థాయిలో కార్డు లు పొందటానికి, జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన వారు ఆయా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల 17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులో ఛానల్ పేరు మరియు స్టూడియో అడ్రస్ తో పాటు, ఎమ్ ఐ బి సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎం ఎస్ ఓ లతో చేసుకున్న ఛానల్ ప్లేస్మెంట్ అగ్రిమెంట్ల కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. అర్హత గల ఛానళ్లకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అక్రిడేషన్స్ జారీ చేయబడతాయని వివరించారు.

# అధ్వాన్నంగా ప్రభుత్వ పాఠశాలలు

- రోజుకో బిడ్డ చనిపోతున్నా చలనం లేదు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్ఎస్పి విమర్శలు




**హైదరాబాద్, ఏప్రిల్10 (జనంసాక్షి) :** అసమర్థ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతి వారం ఒక బిడ్డ చనిపోతుందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజల ఉసురు తీసుకుంటుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి వారం ఒక ఆటో డ్రైవర్, ఆరుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ప్రతి వారం 17 పాఠశాలలు మూత పడుతున్నాయి. కానీ ప్రతిరోజూ కాంగ్రెస్ పాలకులు రూ.25 కోట్లు వాళ్ల జేబుల్లో వేసుకుంటున్నారని విమర్శించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 373 ఎకరాల భూమిని నాదర్గుల్లో కబ్జా చేశారు. స్థానిక రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. అందుకే ప్రజలందరు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అవినీతి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బీఆర్ఎస్ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

## ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం ఎంతో కష్టపడ్డా

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**హైదరాబాద్, ఏప్రిల్10 (జనంసాక్షి) :** ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం తాను ఎంతో కష్టపడ్డానని, భూమి ఇవ్వాలని రైతుల కాళ్లు మొక్కుతా అని విజ్ఞప్తి చేసినట్లు మాజీ మంత్రి సింగరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డిలో భాగమైన ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం నేనొక్కడినే 73 సార్లు వెళ్లి రైతులను కలిశానని గుర్తు చేశారు. ప్రతిసారి వెళ్లి రైతులతో ఓపికతో కూర్చొని రైతులకు నచ్చజెప్పాను. ఒక్కో సందర్భంలో రాత్రి 10 అయ్యేది అన్నారు. వలస పోయిన పాలమూరుకు నీళ్లు వస్తే బాగు పడుద్దని, రైతులకు విజ్ఞప్తి చేసి కాళ్లు మొక్కుతానని విజ్ఞప్తి చేసి భూసేకరణ చేయించానని పేర్కొన్నారు. అంత ఓపికగా కూర్చుంటే రైతులు భూములు ఇచ్చారు. అది వదిలేసి నేను భూములు తీసుకుంటా రైతులు ఏంత? వాళ్లు కూర్చొని ఏం చేస్తారు అని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అంటే కుదరదు. ఆయన తాత వచ్చినా రైతుల భూములు లాక్కొని ప్రాజెక్ట్ కట్టలేరన్నారు. లగచర్లలో భూములు తీసుకుంటే రేవంత్ రెడ్డికే లాగులు తడిచేటట్లు చేశారు అక్కడి రైతులు. అలాగే రైతుల తరఫున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు.

## ముంబై ఎయిర్పోర్టులో 29 కిలోల బంగారం సీజ్

**కెన్యా నుంచి వస్తున్న మహిళల నుంచి స్వాధీనం**




**ముంబై, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** ముంబై ఎయిర్పోర్ట్లో 29 కిలోల బంగారాన్ని డీఆర్ఐ అధికారులు సీజ్ చేశారు. దీని విలువ సుమారు రూ.38 కోట్లు ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు. కెన్యాలోని నైరోబీ నుంచి ఈ బంగారాన్ని అక్రమంగా తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. ముంబై విమానాశ్రయం లో భారీ ఎత్తున బంగారాన్ని అక్రమంగా తీసుకొస్తున్నారని డీఆర్ఐ అధికారులకు సమాచారం అందింది. దీంతో వెంటనే వారు అప్రమత్తమయ్యారు. ఆపరేషన్ ధహాబు పేరుతో విమానాశ్రయంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కెన్యాలోని నైరోబీ నుంచి వచ్చిన ప్రయాణికులను తనిఖీ చేయగా.. బంగారం బయటపడింది. కెన్యాకు చెందిన మహిళలు దుస్తులు, బ్యాగుల్లో సుమారు 29 కిలోల బంగారాన్ని దాచినట్లు గుర్తించారు. బంగారాన్ని సీజ్ చేసిన అధికారులు.. మొత్తం 26 మంది కెన్యా దేశస్థులను అరెస్ట్ చేశారు. విమానాశ్రయంలోని గ్రీన్ ఛానల్ దాటిన తర్వాత.. అధికారులను చూసి పారిపోతుండగా.. అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. పట్టుకున్న బంగారం విలువ సుమారు రూ.38 కోట్లు ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు.

# ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీపై ఫోకస్

**రౌడీ షీటర్లకు డ్రగ్ టెస్టులతో విస్తుపోయే నిజాలు**

- 75 శాతం మంది రౌడీషీటర్లు గంజాయి బానిసలుగా గుర్తింపు



**హైదరాబాద్, ఏప్రిల్10 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణెళి ధ్యేయంగా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీ' ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ఇప్పుడు నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. భాగ్యనగరంలో పెరుగుతున్న నేరాలకు మత్తు పదార్థాలే కారణమని గుర్తించిన పోలీసులు, రౌడీషీటర్ల పని పట్టేందుకు సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రౌడీషీటర్లను పిలిపించి వారికి డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. సీపీ సజ్జనార్ ఆదేశాలతో రౌడీషీటర్లకు డ్రగ్ టెస్టులు నిర్వహించారు. నగరంలో ప్రస్తుతం 1,300 మందికి పైగా రౌడీషీటర్లు ఉన్నారు. వారిలో 250 మందికిపైగా డ్రగ్ టెస్టులు నిర్వహించారు. 190 మందికి గంజాయి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ రౌడీషీటర్లకు గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది? దీని వెనుక ఉన్న ప్రధాన ముఠాలు ఎవరు? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే రీహ్యాబిటేషన్ కేంద్రాలకు తరలిస్తూనే, నగరంలో ఈ మత్తు నెట్వర్క్ను పూర్తిగా ఛేదించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. నగర ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రౌడీషీటర్లందరినీ నిశితంగా గమనిస్తున్న పోలీసులు, వారి ప్రవర్తనలో మార్పులు రావడానికి ప్రధాన కారణం మత్తు పదార్థాలని తేల్చారు. కమిషనరేట్ పరిధిలో సుమారు 1300 మంది రౌడీషీటర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొదటి విడతలో సుమారు 250 మందికి డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేసిన 250 మందిలో ఏకంగా 190 మందికి పాజిటివ్ వచ్చినట్లు సమాచారం. అంటే సుమారు 75శాతం మంది రౌడీషీటర్లు మత్తుకు బానిసైనట్లు స్పష్టమవుతోంది. పాజిటివ్ వచ్చిన వారిలో ఎక్కువ మంది గంజాయికి అలవాటు పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నేరస్థులను కేవలం జైలుకు పంపడం ద్వారా మార్పురాదని సీపీ సజ్జనార్ భావించారు. ఈ సమస్యను మూలాల నుంచి తొలగించాలని నిర్ణయించారు. డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన రౌడీషీటర్లను పోలీసులు వెంటనే రీహాబిలిటేషన్ కేంద్రాలకు తరలిస్తున్నారు. వారిని మత్తు నుంచి బయట పడేసి, సాధారణ పౌరులుగా మార్చడమే దీని ముఖ్య ఉద్దేశం. వెస్ట్ జోన్ పరిధిలో 20 మందికి పాజిటివ్ రావడంతో బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో వారిని ఉంచి విచారిస్తున్నారు. రౌడీషీటర్లకు గంజాయి, ఇతర డ్రగ్స్ ఎక్కడి నుంచి అందుతున్నాయి?, వీటి వెనుక ఉన్న ప్రధాన నిందితులు ఎవరు? అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. మత్తు పదార్థాల ప్రభావంతో రౌడీషీటర్లు విచక్షణ కోల్పోయి దాడులు, హత్యలు, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మత్తులో ఉన్నప్పుడు నేరం చేసేందుకు ఏమాత్రం వెనుకాడకపోవడంతో భాగ్యనగరంలో అశాంతి నెలకొంటోంది. ఈ క్రమంలో డ్రగ్ టెస్టులు నిర్వహించడం ద్వారా వారిని కట్టడి చేయడమే కాకుండా, మత్తు నెట్వర్క్ను ఛేదించవచ్చని పోలీసులు భావిస్తున్నారు. హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ఈ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతుందని పోలీసులు స్పష్టం చేశారు. కేవలం రౌడీషీటర్లే కాకుండా, డ్రగ్స్ సరఫరా చేసే పెడ్లర్లపై కఠినమైన పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు సిద్ధమవు తున్నారు. నగరంలో శాంతికి విఘాతం కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతను పక్కదారి పట్టిస్తున్న మత్తు మహమ్మారిని అంతం చేసేందుకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు. ఈ భారీ ఆపరేషన్ ద్వారా హైదరాబాద్ పోలీస్ యంత్రాంగం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

- అంగన్వాడీలకు సెల్ఫోన్లపై దుష్ప్రచారమా?
- మండిపడ్డ మంత్రి సీతక్క



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీపై పిచ్చివాగుడు వాగితే ఖబర్దార్ అని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందదన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్దాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఊరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## గల్ఫ్ నుంచి తెలుగు వారి కోసం ఫ్లైట్

- ముందుకు వచ్చిన జజీర ఎయిర్ లైన్స్

**విజయవాడ, ఏప్రిల్10 (జనంసాక్షి) :** పశ్చిమాసియాలో యుద్ధంతో గల్ఫ్లో చిక్కుకుపోయిన తెలుగువారు స్వదేశానికి రావడానికి కొత్త విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. యుద్ధానికి రెండు వారాల పాటు విరామం లభించడంతో సౌదీ అరేబియాలోని దమ్మమ్ నుంచి, విజయవాడ మధ్య రిలీఫ్ ఫ్లైట్స్ నడపడానికి జజీరా ఎయిల్లైన్స్ సిద్ధమైంది. ఈనెల 13 నుంచి 29 వరకు ఆ ప్రత్యేక సర్వీసులు నడపనుంది. ఈ మేరకు విజయవాడ విమానాశ్రయ అధికారులకు సమాచారం ఇవ్వటంతో పాటు స్లాట్ను బుక్ చేసుకుంది. సోమ, బుధ, శుక్రవారాల్లో ఆ విమానాలు నడుస్తాయి. ఎయిర్పోర్టు అధికారులకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం విజయవాడ, దమ్మమ్ల మధ్యనే విమానాలు నడుస్తాయి. దమ్మమ్కు చేరాక అక్కడి నుంచి కువైట్కు కూడా ఈ సర్వీసులు వెళ్లనున్నట్టు తెలుస్తోంది.

# హైదరాబాద్-విజయవాడ మధ్య విమాన సర్వీసు

**ఫ్లై 91 విమాన సర్వీసును ప్రారంభించిన రామ్మోహన్ నాయుడు**




**శ్రీకాకుళం/విజయవాడ, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** హైదరాబాద్ - విజయవాడ మధ్య ప్రయాణించే వారికి శుభవార్త. ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై 91 తన నూతన సర్వీసులను తెలుగు రాష్ట్రాల మధ్య అధికారికంగా ప్రారంభించింది. రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడంతో పాటు, సామాన్యులకు విమాన ప్రయాణాన్ని చేరువ చేసే లక్ష్యంతో ఫ్లై 91 సంస్థ తన కార్యకలాపాలను విస్తరించింది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ నూతన సర్వీసును శ్రీకాకుళం నుంచి వర్చువల్గా పచ్చజెండా ఊపి ఈ సర్వీసును శుక్రవారం ప్రారంభించారు. తక్కువ ధరలో వేగవంతమైన ప్రయాణాన్ని అందించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం. విమాన సర్వీసును ప్రారంభించిన అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా టైర్-2, టైర్-3 నగరాలను అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడం ద్వారా సామాన్యులు కూడా విమానం ఎక్కాలన్న ప్రధానమంత్రి కల నిజమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ - హైదరాబాద్ మధ్య రద్దీ దృష్ట్యా ఈ సర్వీస్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.రోడ్డు మార్గంలో సుమారు 5 నుంచి 6 గంటల సమయం పట్టే ప్రయాణం, విమానం ద్వారా కేవలం 50 నిమిషాల నుంచి గంటలో పూర్తవుతుంది. హైదరాబాద్లో ఐటీ రంగం, విజయవాడలో వ్యాపార రంగాలు బలంగా ఉన్న నేపథ్యంలో, ఈ విమాన సర్వీస్ వ్యాపారవేత్తలకు వరంలా మారనుంది. ఫ్లై 91 సంస్థ తన టికెట్ ధరలను ఇతర విమాన సంస్థలతో పోలిస్తే అందుబాటులో ఉంచేలా ప్రణాళికలు చేస్తోంది. ఈ సంస్థ గోవా కేంద్రంగా పనిచేస్తున్న ఒక ప్రాంతీయ విమానయాన సంస్థ. ఇది ప్రధానంగా తక్కువ దూరం ఉండే నగరాల మధ్య సర్వీసులను నడుపుతోంది. తెలుగు రాష్ట్రాల్లో తమ నెట్వర్క్ను పెంచుకోవడం ద్వారా ప్రయాణి కులకు మరిన్నిసౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కొత్త సర్వీసు అందుబాటులోకి రావడం వల్ల అటు విజయవాడ ప్రాంత ప్రజలకు, ఇటు హైదరాబాద్ ప్రజలకు రవాణా పరంగా మరిన్ని వెసులుబాట్లు కలగనున్నాయి. ఈ విమాన సర్వీసు అందుబాటులోకి రావడం వల్ల రోడ్డు ప్రయాణంపై ఒత్తిడి తగ్గనుందని భావిస్తున్నారు.

# ఆటోలో యువకుడి మృతదేహం

**ఉరేసుకున్నట్లుగా రాడ్కు శవం**

- తమ కొడుకును హత్య చేశారని కుటుంబీకుల ఆరోపణ



**సూర్యాపేట, ఏప్రిల్10 (జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. రత్నావత్ మణి భార్గవ్ అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం సమయంలో అటుగా వెళ్తున్న ప్రయాణికులు ఆటోలో ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సూర్యాపేట జిల్లా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలం ఎంజీనగర్ తండా శివారులో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఆటోలో ఓ యువకుడు విగతజీవిగా కనిపించడం కలకలం రేపింది. మృతుడిని రత్నావత్ మణి భార్గవ్గా గుర్తించారు. మృతుడు ఆటోలో ఉన్న ఇనుప రాడ్డుకు వేళాడుతూ కనిపించాడు. ఈ ఘటనపై ప్రస్తుతం సోషల్ మీడియా, స్థానికుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇది ఆత్మహత్యా లేక ఎవరైనా చంపి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారా? అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మణి భార్గవ్కు ఎవరితోనైనా గొడవలు ఉన్నాయా? లేదా కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించడానికి క్లూస్ టీమ్ను పోలీసులు రంగంలోకి దించినట్లు సమాచారం. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వస్తేనే మరణానికి గల అసలు కారణాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. మణి భార్గవ్ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు, అతను చివరిగా ఎవరితో మాట్లాడారు?, ఎవరితోనైనా ఛాటింగ్ చేశారా? అనే కాల్ డేటా రికార్డులను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. మణి భార్గవ్ మరణ వార్త విన్న అతని తండా, కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తమ కొడుకుది ఆత్మహత్య కాదని, దీని వెనుక ఏదో కుట్ర ఉందని వారు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# వివాదంలో మోనాలిసా పెళ్లి

**పెళ్లినాటికి ఆమె మైనర్ అని గుర్తింపు**

- భర్తపై ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు



**లక్నో, ఏప్రిల్10 (జనంసాక్షి) :** కుంభమేళాలో ఒక్క ఫోటోతో రాత్రికి రాత్రే సోషల్ మీడియా స్టార్గా మారిన గిరిజన యువతి మోనాలిసా ఇప్పుడు తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఆమె ప్రేమ వివాహం చట్టపరమైన సమస్యల్లో పడడంతో చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన మోనాలిసా, అనంతరం ఫర్మన్ ఖాన్ అనే వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకుంది. అయితే ఈ పెళ్లి చట్టబద్ధతపై అనుమానాలు వ్యక్తమవడంతో విచారణ ప్రారంభమైంది.జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టగా, అసలు విషయం మోనాలిసా మైనర్ అని తేలింది. మహేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రి రికార్డుల ప్రకారం మోనాలిసా 2009 డిసెంబర్ 30న జన్మించినట్లు తేలింది. అంటే 2026 మార్చిలో వివాహం జరిగే సమయానికి ఆమె వయస్సు కేవలం 16 సంవత్సరాలు మాత్రమే. వివాహానికి కనీస వయస్సు లేకపోవడంతో, ఆమె భర్తపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో మరో సంచలన అంశం కూడా బయటపడింది. పెళ్లి జరిపించేందుకు మోనాలిసా పుట్టిన తేదీని మారుస్తూ నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించినట్లు దర్యాప్తులో తేలింది. 2008లో పుట్టినట్లు చూపిస్తూ తప్పుడు సర్టిఫికెట్ల ఆధారంగా కేరళలోని ఆలయంలో వివాహం నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో కొన్ని సంస్థల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ ప్రేమ వివాహం కాదని, ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేసిన చర్యగా అధికారులు పరిశీలిస్తున్నారు. కేరళ నుంచి మధ్యప్రదేశ్ వరకు విస్తరించిన ఈ కేసును విచారణ బృందం కేవలం 72 గంటల్లోనే కీలకంగా ఛేదించింది. మహేశ్వర్ మున్సిపల్ అధికారులు ఇచ్చిన పాత జనన ధృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మోనాలిసా తల్లిదండ్రులు సమర్పించిన కుల ధృవీకరణ పత్రాల ద్వారా ఆమె షెడ్యూల్డ్ తెగకు చెందిన మైనర్ బాలిక అని కూడా నిర్ధారితమైంది. మైనర్ బాలికని వివాహం చేసుకున్నందుకు ఫర్మన్ ఖాన్ ప్రస్తుతం తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడంతో అతనిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370